# సంకల్పం, సమయం మరియు మాట యొక్క పొదుపు స్కీమ్ ద్వారా సఫలతా మహోత్సవాన్ని జరుపుకోండి, నిరాశా ఆత్మలలో ఆశాదీపాన్ని వెలిగించండి ....... 18-1-2006

ఈరోజు స్నేహం యొక్క రోజు. నలువైపుల ఉన్న పిల్లలందరు స్నేహసాగరంలో లీనమై ఉన్నారు. ఈ స్నేహం సహజయోగిగా తయారు చేసేది. స్నేహం సర్వ అన్య ఆకర్షణల నుండి అతీతంగా చేసేది. స్నేహం, పిల్లలైన మీ అందరికీ జన్మతోనే లభించిన వరదానం. స్నేహానికి పరివర్తన చేసే శక్తి ఉంది. ఈరోజు నలువైపుల రెండు రకాలైన పిల్లలను చూసారు. అందరు ప్రియమైన పిల్లలే ఒకరు ప్రియమైనవారు, రెండవవారు లవలీన పిల్లలు. లవలీన పిల్లలు ప్రతి సంకల్పం, ప్రతి శ్వాస, ప్రతి మాట, ప్రతి కర్మలో స్వతహాగానే బాబా సమానంగా సహజంగా ఉంటారు. ఎందువలన? పిల్లలకు బాబా సమర్థభవ! అనే వరదానాన్ని ఇచ్చారు. ఈరోజు స్మృతిరోజు నుండి సమర్థరోజు ఎందువలన? బాబా ఈరోజు స్వయం వెన్నెముక అయి లవలీన పిల్లలను విశ్వవేదికపై ప్రత్యక్షం చేసారు. వ్యక్తంలో పిల్లలను ప్రత్యక్షం చేసారు మరియు స్వయం అవ్యక్త రూపంలో సాతీ అయ్యారు.

ఈరోజు స్మృతిరోజు సమర్థరోజు. పిల్లలను బాలకుల నుండి మాలికులుగా తయారుచేసి, మాష్టర్ సర్వశక్తివంతులై సర్వశక్తివంతుడైన బాబాని ప్రత్యక్షం చేసే కార్యాన్ని ఇచ్చిన రోజు. యథాయోగము తథాశక్తితో పిల్లలు బాబాని ప్రత్యక్షం చేయటంలో అనగా విశ్వకళ్యాణం చేసి విశ్వపరివర్తన చేసే కార్యంలో నిమగ్నం అవ్వటం చూసి బాబా సంతోషిస్తున్నారు. బాబా ద్వారా లభించిన సర్వశక్తుల యొక్క వారసత్వాన్ని స్వయం పట్ల మరియు విశ్వాత్మల పట్ల కార్యంలో ఉపయోగిస్తున్నారు. బాప్‌దాదా కూడా ఇటువంటి మాష్టర్ సర్వశక్తివంతులకి, బాబా సమానంగా ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే ఆల్‌రౌండ్ సేవాధారి, నిస్వార్థ సేవాధారి, బేహద్ సేవాధారి పిల్లలకు కోటానుకోట్ల శుభాకాంక్షలు మనస్సుతో ఇస్తున్నారు, శుభాకాంక్షలు మరియు శుభాకాంక్షలు. భారతవాసీ పిల్లలు తక్కువ కాదు, విదేశీ పిల్లలు తక్కువ కాదు. బాప్‌దాదా ఇటువంటి పిల్లల యొక్క మహిమ మనస్సులో లోలోపలే పాడుకుంటూ ఉంటారు. ఓహో పిల్లలు ఓహో! మీరందరు కూడా ఓహో పిల్లలే కదా! చేతులు ఊపుతున్నారు. చాలా మంచిది. పిల్లల గురించి బాప్‌దాదాకి గర్వంగా ఉంది. తన యొక్క ప్రతీ పిల్లవాడు స్వరాజ్యాధికారి రాజుగా ఉండే తండ్రి మొత్తం కల్పంలో ఎవరు ఉండరు మీరందరు కూడా స్వరాజ్యాధికారి రాజులు కదా! ప్రజలు కాదు కదా! కొంతమంది పిల్లలు ఆత్మికసంభాషణ చేస్తూ చెప్తున్నారు - భవిష్యత్తులో మేము ఎలా అవుతామో ఆ చిత్రం మాకు చూపించండి అని. బాప్‌దాదా ఏమంటారు? పాత పిల్లలు చెప్తారు - జగదాంబ ప్రతి ఒక్కరికీ చిత్రాలు ఇచ్చేవారు అని. కనుక మాకు కూడా చిత్రం ఇవ్వండి అని అడుగుతున్నారు. బాప్‌దాదా ఏమంటారు? 1. బాబా ప్రతి ఒక బిడ్డకి విచిత్ర దర్పణాన్ని ఇచ్చారు. ఆ దర్పణంలో నేనెవరు? అని మీ భవిష్య చిత్రాన్ని మీరు చూసుకోవచ్చు. ఆ దర్పణం ఏమిటో తెలుసా? మీ దగ్గర ఉందా? దర్పణం ఏమిటో తెలుసా? మొదటి వరసలోని వారికి తెలిసే ఉంటుంది. తెలుసా? ఆ దర్పణం ఏమిటంటే - వర్తమాన సమయం యొక్క స్వరాజ్యస్థితి. వర్తమాన సమయంలో

Created by Universal Document Converter

ఎంత స్వరాజ్యాధికారిగా అవుతారో దాని అనుసారంగానే విశ్వరాజ్యాధికారి అవుతారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు దర్పణంలో చూసుకోండి - సదా స్వరాజ్యాధికారినేనా? లేక ఒక్కొక్కసారి ఆధీనులు, ఒక్కొక్కసారి అధికారులా? ఒక్కొక్కసారి ఆధీనులు, ఒక్కొక్కసారి అధికారులు అయితే అప్పుడప్పుడు కళ్ళు మోసం చేస్తున్నాయి, అప్పుడప్పుడు మనస్సు మోసం చేస్తుంది, అప్పుడప్పుడు నోరు మోసం చేస్తుంది, అప్పుడప్పుడు చెవులు మోసం చేస్తున్నాయి అంటే వ్యర్థ విషయాలు వినే అభిరుచి ఉంటుంది. ఇలా ఏ కర్మేంద్రియం అయినా మోసం చేస్తుంది అంటే పరవశం చేస్తుంది అంటే బాబా ద్వారా వరదానంగా మరియు వారసత్వంగా లభించిన సర్వశక్తులు అనగా కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ లేదు అని అర్థం. కనుక ఆలోచించండి స్వయంపైనే అధికారం పొందని వారు విశ్వంపై అధికారం ఎలా చేస్తారు? కనుక మీ వర్తమాన స్వరాజ్యాధికారి అనే దర్పణంలో మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. దర్పణమైతే అందరికీ లభించింది కదా? దర్పణం లభిస్తే చేతులెత్తండి? దర్పణంపై ఏ మచ్చ పడలేదు కదా? దర్పణం స్పష్టంగా ఉందా?

బాప్‌దాదా ప్రతి ఒక్కరికీ స్వరాజ్యాధికారి అనే స్వమానాన్ని ఇచ్చారు. మాస్టర్ సర్వశక్తివాన్ అనే టైటిల్ పిల్లలందరికీ బాబా ద్వారా లభించింది. మాస్టర్ సర్వశక్తివంతులు కాదు, సర్వశక్తివంతులు. 2. కొంతమంది పిల్లలు ఆత్మిక సంభాషణలో ఇది కూడా చెప్తున్నారు - బాబా మీరైతే సర్వశక్తులు ఇచ్చారు కానీ అప్పుడప్పుడు ఈ శక్తులు సమయానుసారంగా పని చేయటం లేదు. రిపోర్ట్ చేస్తున్నారు - సమయానికి శక్తులు ప్రత్యక్షం అవ్వటంలేదు, సమయం అయిపోయిన తర్వాత వస్తున్నాయి అని. దీనికి కారణం ఏమిటి? ఏ సమయంలో ఏ శక్తిని ఆహ్వానం చేస్తున్నారో ఆ సమయంలో నేను యజమాని ఆసనంపై ఆసీనమై ఉన్నానా? అని పరిశీలించుకోండి. ఆసనంపై ఆసీనం కాకుండా ఇచ్చిన ఆజ్ఞను శక్తులు పాటించవు. నేను స్వరాజ్యాధికారిని, మాస్టర్ సర్వశక్తివాన్‌ని. బాబా ద్వారా లభించిన వారసత్వానికి, వరదానానికి అధికారిని అనే ఆసనంపై ఆసీనమై ఆజ్ఞ ఇవ్వండి. ఏమి చేయను, ఎలా చేయను, అవ్వటంలేదు అనకండి. ఆసనం నుండి దిగిపోయి, క్రింద ఉండి ఆజ్ఞాపిస్తే ఆజ్ఞను ఎలా పాటిస్తాయి? ఈరోజుల్లో ప్రపంచంలో కూడా ప్రధానమంత్రి తన ఆసనం నుండి దిగిపోయి ఆజ్ఞాపిస్తే ఎవరైనా అంగీ కరిస్తారా? కనుక ఆసనంపై ఆసీనమై ఉన్నానా? అధికారి అయ్యి ఆజ్ఞాపిస్తున్నానా? అని పరిశీలించుకోండి. బాబా ప్రతి ఒక్కరికీ అధికారాన్ని ఇచ్చారు. ఇది పరమాత్మ యొక్క అధికారం. ఏ ఆత్మ యొక్క అధికారం కాదు. మహాత్మ యొక్క అధికారం కాదు, పరమాత్మ అధికారం. ఆ అధికారి స్థితిలో స్థితులై ఏ శక్తిని ఆజ్ఞాపించినా ఆ శక్తి చిత్తం ప్రభూ! చిత్తం ప్రభూ! అంటుంది. సర్వశక్తుల ముందు మాయ, ప్రకృతి, సంస్కారము, స్వభావము అన్నీ దాసి అయిపోతాయి. ఏదైనా ఆజ్ఞాపించండి అని యజమాని కొరకు ఎదురుచూస్తాయి. ఈరోజు సమర్థరోజు కదా! కనుక బాప్‌దాదా పిల్లలలో ఏ, ఏ సమర్థతలు ఉన్నాయి అని రివైజ్ చేయిస్తున్నారు, అండర్‌లైన్ చేయిస్తున్నారు. సమయానికి శక్తిహీనంగా ఎందుకు అయిపోతున్నారు? బాప్‌దాదా చూసారు - ఎక్కువమంది పిల్లలకు లీకేజ్ ఉంది. లీకేజ్ కారణంగా శక్తుల తక్కువ అయిపోతున్నాయి. విశేషంగా రెండు విషయాల యొక్క లీకేజ్ ఉంది. ఆ రెండు విషయాలు ఏమిటంటే - సంకల్పం మరియు సమయం వ్యర్థంగా వెళ్తున్నాయి. చెడు వెళ్ళటంలేదు కానీ వ్యర్థంగా వెళ్తున్నాయి, చెడు పనులు చేయటంలేదు కానీ జమ కూడా చేసుకోవటంలేదు. కేవలం ఈరోజు చెడు జరగలేదు కదా అని చూసుకుంటున్నారు కానీ మంచి జమ చేసుకున్నారా?

Created by Universal Document Converter

పోగొట్టుకోలేదు కానీ ఏమి సంపాదించుకున్నారు? దు:ఖం ఇవ్వలేదు కానీ సుఖం ఎంతమందికి ఇచ్చారు? ఎవరినీ అశాంతి చేయలేదు కానీ శాంతి తరంగాలను ఎంత వరకు వ్యాపింపచేసారు?
3. శాంతిదూతలై వాయుమండలం ద్వారా, నోటి మాట ద్వారా, తరంగాల ద్వారా శాంతి ఎందరికి ఇచ్చారు? ఎందుకంటే మీకు తెలుసు - పురుషోత్తమ కళ్యాణకారి సమయం ఈ కొద్ది సమయమే. ఈ కొద్ది సమయమే జమ చేసుకునే సమయం. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. ప్రతి ఘడియ ఇది జ్ఞాపకం ఉంచుకోండి. అయిపోతుంది, చేసేస్తాము .... అనకండి. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. బ్రహ్మాబాబా యొక్క పురుషార్ధం ఇంత తీవ్రగతిలో ఉండేది అందువలనే నెంబర్‌వన్ అయ్యి గమ్యాన్ని చేరుకున్నారు.

కనుక బాబా ఏవైతే సమర్ధతలు ఇచ్చారో అవి ఈ సమర్ధరోజున జ్ఞాపకం వచ్చాయి కదా! పొదుపు స్కీమ్ తయారు చేసుకోండి. సంకల్పం యొక్క పొదుపు, సమయం యొక్క పొదుపు, మాట యొక్క పొదుపు అంటే యదార్ధం కాని అయదార్ధ, వ్యర్ధ మాటల యొక్క పొదుపు చేయండి. బాప్‌దాదా పిల్లలందరిని సదా అధికారం యొక్క ఆసనంపై ఆసీనులై ఉన్న స్వరాజ్యాధికారి రాజా రూపంలో చూడాలనుకుంటారు. ఇష్టమేనా? ఈ రూపం ఇష్టమే కదా? ఎప్పుడైనా బాబా ఏ బిడ్డను టి.విలో చూసినా ఇదే రూపంలో చూడాలను కుంటున్నారు. బాప్‌దాదా దగ్గర సహజ సిద్ధమైన టి.వి ఉంది, స్విచ్ వేయవలసిన అవసరం ఉండదు. ఒకే సమయంలో నలవైపుల చూడగలరు. ప్రతి ఒక్క బిడ్డను చూడగలరు, మూలమూలల్లోని వారిని కూడా చూడగలరు. అలా కనిపిస్తారా? రేపటి నుండి టి.విలో ఎలా కనిపిస్తారు? ఫరిస్తా దుస్తులలో కనిపిస్తారా? ఫరిస్తా దుస్తులు మెరిసే దస్తులు. మెరిసే ప్రకాశ దుస్తులు. దేహాభిమానం యొక్క మురికి దుస్తులు ధరించటం కాదు, మెరిసే దుస్తులు ధరించాలి. సఫలతా సితారలుగా బాప్‌దాదా ప్రతి ఒక్కరిని చూడాలను కుంటున్నారు. ఇష్టమేనా? మురికి దుస్తులు ధరిస్తే మట్టితో మురికిగా అయిపోతారు. శివబాబా అశరీరీ మరియు బ్రహ్మాబాబా మెరిసే వస్త్రధారి అనగా ఫరిస్తా, ఫాలో ఫాదర్. స్థూలంగా కూడా మీ దుస్తులకి మట్టి అయిపోయి, మచ్చ పడితే ఏం చేస్తారు? దుస్తులు మార్చేసుకుంటారు కదా? అదేవిధంగా పరిశీలించుకోండి - సదా మెరిసే ఫరిస్తా దుస్తులను ధరించి ఉన్నానా? బాబాకి గర్వంగా ఉంది నా ప్రతి బిడ్డ రాజా బిడ్డ అని ఆ స్వరూపంలో ఉండండి. రాజుగా ఉండండి. అప్పుడు మాయ మీకు దాసీ అయిపోతుంది, మీ నుండి వీడ్కోలు తీసుకునేటందుకు వస్తుంది. అర్ధకల్పం వరకు వీడ్కోలు తీసుకునేటందుకు వస్తుంది, యుద్ధం చేయదు. బాప్‌దాదా సదా చెప్తారు - బాబాకి బలిహారం అయ్యేవారు ఎప్పుడూ ఓడిపోరు. ఓడిపోతున్నారు అంటే బలిహారం కానట్లే. ఇప్పుడు మీ అందరికీ మీటింగ్ జరుగుతుంది కదా! మీటింగ్ తారీఖు నిర్ణయించుకుంటారు కదా! కానీ ఈసారి కేవలం సేవాప్లాన్స్ తయారుచేసుకునే మీటింగ్ బాప్‌దాదా చూడాలనుకోవటం లేదు, సేవా ప్లాన్స్ తయారు చేస్కోండి కానీ మీటింగ్‌లో సఫలతామహోత్సవానికి ప్లాన్ తయారుచేస్కోండి. చాలా మహోత్సవాలు చేశారు ఇప్పుడు సఫలతా మహోత్సవానికి తారీఖు నిర్ణయించుకోండి. ఎలా జరగుతుందో అని అందరూ ఆలోచిస్తున్నారు. బాప్‌దాదా చెప్తున్నారు - తక్కువలో తక్కువ 108 రత్నాలు సఫలతా మహోత్సవాన్ని జరుపుకోవాలి. ఉదాహరణగా అవ్వాలి. ఇది జరగుతుందా? చెప్పండి. మొదటి వరుసలోని వారు చెప్పండి, జరుగుతుందా? జవాబు చెప్పే ధైర్యం లేదు. చేస్తామో, లేదో అని ఆలోచిస్తున్నారు. ధైర్యంతో అన్నీ జరుగుతాయి. దాదీ

Created by Universal Document Converter

చెప్పండి. 108 సఫలతామూర్తులు తయారు కాగలరా? (తప్పక కాగలరు, సఫలతామహోత్సవం జరుగుతుంది) చూడండి, దాదీకి ధైర్యం ఉంది. మీ అందరివైపు నుండి ధైర్యం పెట్టుకుంటున్నారు. కనుక మీరు సహయోగి అవ్వాలి. మీటింగ్ జరుగుతుంది కదా! దానిలో బాప్‌దాదా రిపోర్ట్ తీసుకుంటారు. పాండవులు చెప్పండి, మౌనంగా ఉన్నారెందుకు? ఎందుకు మౌనం? ధైర్యం ఎందుకు పెట్టుకోవటం లేదు? చేసి చూపిస్తారా? సరేనా? మంచిది, ధైర్యం అయితే పెట్టుకోగలరా? ధైర్యం పెట్టుకుని మేము చేసి చూపిస్తాం అనేవారు చేతులెత్తండి. చేస్తారా? ఏ సంస్కారం మిగిలి ఉండదా? ఏ బలహీనత మిగలదా? మంచిది. మధువనం వారు కూడా చేతులెత్తుతున్నారు. ఓహో. శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది, 108 మంది సహజంగా అయిపోతారు. ఇంతమంది చేతులెత్తారంటే 108 మంది తయారవ్వటం పెద్ద విషయం కాదు. డబల్ విదేశీయులు ఏమి చేస్తారు? జానకీ దాదీ వింటున్నారు, నేను చెప్పాలి అని దాదీకి ఉల్లాసం వస్తుంది. విదేశాల మాల కూడా చూస్తారు. సరేనా? చేతులెత్తండి, సరేనా? ఈరోజు ఇక్కడ ఎంతమంది కూర్చున్నారు (200 మంది) వీరిలో 108 మంది తయారైపోతారు. సరేనా? ఈ విషయంలో మొదట నేను చేయాలి అనుకోవాలి. ఈ విషయంలో ఇతరులను చూడకూడదు, మొదట నేను అనుకోవాలి. ఇతర విషయాలలో నేను, నేను అనకూడదు, ఈ విషయంలో నేను తప్పక చేయాలి అనుకోవాలి. బాప్‌దాదా మరింత పని ఇస్తారు.

ఈరోజు సమర్థరోజు కదా! కనుక సమర్థులేనా? బాప్‌దాదా విచిత్ర దీపావళి జరుపుకోవాలని కోరుకుంటున్నారు. మీరయితే దీపావళి చాలాసార్లు జరుపుకున్నారు కానీ బాప్‌దాదా విచిత్ర దీపావళి జరుపుకోవాలని అనుకుంటున్నారు. చెప్పనా? చెప్పనా? చెప్పమంటారా? మంచిది. వర్తమాన సమయాన్ని అయితే చూస్తున్నారు కదా, రోజురోజుకి మనుష్యాత్మలలో నిరాశ చాలా పెరిగిపోతుంది. మనసా సేవ చేయండి లేదా వాచా సేవ చేయండి లేదా సంబంధ సంపర్కాల ద్వారా సేవ చేయండి ఎలా చేసినా కానీ నిరాశతో ఉన్న మనుష్యాత్మలలో ఆశా దీపం వెలగాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. నలువైపుల ఉన్న మనుష్యాత్మల మనస్సులో ఆశాదీపం వెలగాలి. ఆశాదీపాలు వెలిగించే దీపావళి బాప్‌దాదా కోరుకుంటున్నారు. జరుగుతుందా? తక్కువలో తక్కువ వాయుమండలంలో అయినా ఈ ఆశాదీపాలు వెలిగితే విశ్వపరివర్తన అయినట్లే. స్వర్ణిమ ఉదయం వచ్చినట్లే. నిరాశ సమాప్తి అవ్వాలి, ఆశాదీపం వెలగాలి. చేయగలరు కదా! ఇది అయితే సహజమే కదా లేక కష్టమా? సహజమేనా? చేస్తాం అనేవారు చేతులెత్తండి. ఇంతమంది దీపాలు వెలిగిస్తే దీపమాల అయిపోతుంది. మీ తరంగాలను ఎంత శక్తివంతంగా చేసుకోవాలంటే వారి ఎదురుగా వెళ్ళలేకపోయినా కానీ లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి దూరం వరకు తరంగాలు వ్యాపించాలి. విజ్ఞానం, లైట్‌హౌస్ ద్వారా దూరం వరకు వెలుగుని పంపగలుగుతుంది మరి మీరు తరంగాలను వ్యాపింపచేయలేరా? చేయాల్సిందే అనే దృఢ సంకల్పం చేయండి అంతే. బిజీ అయిపోండి. మనస్సుని బిజీగా ఉంచితే స్వయానికి లాభం మరియు ఇతరాత్మలకీ లాభమే. విశ్వ కళ్యాణం చేయవలసిందే అని నడుస్తూ, తిరుగుతూ ఇదే వృత్తి పెట్టుకోండి. ఈ వృత్తి ద్వారా వాయుమండలం వ్యాపిస్తుంది ఎందుకంటే సమయం అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది. మీరు మాకు ఎందుకు చెప్పలేదు అని మీ సోదరీ సోదరులు మిమ్మల్ని నిందించకూడదు. కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు అంతిమంలో చేసేస్తాం అని కానీ అంతిమంలో చేసినా కానీ మిమ్మల్ని నిందిస్తారు.

Created by Universal Document Converter

మాకు కొంచెం సమయం ముందుగా చెప్తే కొంచెం తయారు చేసుకునేవాళ్ళం కదా అని నిందిస్తారు. అందువలన ప్రతి సంకల్పంలో బాప్‌దాదా యొక్క స్మృతి ద్వారా లైట్ తీసుకుంటూ ఉండండి మరియు లైట్‌హౌస్ అయి ఇస్తూ ఉండండి. సమయాన్ని వ్యర్థం చేసుకోకండి. చాలా యుద్ధం చేస్తున్నట్లు బాప్‌దాదాకి కనిపించింది. యుద్ధం చేయటం బాప్‌దాదాకి ఇష్టమనిపించదు. మాస్టర్ సర్వశక్తివంతులు కానీ చేసేది యుద్ధం. కనుక రాజుగా అవ్వండి, సఫలతామూర్తి అవ్వండి, నిరాశను సమాప్తి చేసి ఆశాదీపాన్ని వెలిగించండి. మంచిది. అన్ని వైపుల పిల్లల స్నేహపూర్వక స్మృతి మాలలు చాలా చేరుకున్నాయి. అలా స్మృతిని పంపిన పిల్లలందరినీ బాప్‌దాదా ఎదురుగా చూస్తూ స్మృతికి జవాబుగా మనస్సు యొక్క ఆశీర్వాదాలను, మనస్సు యొక్క ప్రేమను ఇస్తున్నారు. మంచిది. మొదటిసారిగా వచ్చినవారు నిల్చోండి. మంచిది, ప్రతిసారి క్రొత్తవారు ఎక్కువగా వస్తున్నారు. సేవను వృద్ధి చేశారు కదా, ఇంతమందికి సందేశం ఇచ్చారు. 4. ఎలా అయితే మీకు సందేశం లభించిందో అలాగే మీరు కూడా దానికి మరో రెండు రెట్లు అంటే రెట్టింపు సందేశం ఇవ్వండి. యోగ్యులుగా చేయండి. మంచిది. ప్రతి సబ్జెక్టులో మరింత ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్ళండి. మంచిది. ఇప్పుడు లక్ష్యం పెట్టుకోండి - నడుస్తూ, తిరుగుతూ మనస్సు ద్వారా లేదా వాచా ద్వారా లేదా కర్మణా ద్వారా ఏదొక సేవ లేకుండా ఉండకూడదు. మరియు స్మృతి లేకుండా కూడా ఉండకూడదు. స్మృతి మరియు సేవ సదా వెనువెంట ఉండాలి. ఇంతగా మిమ్మల్ని మీరు స్మృతిలో కూడా మరియు సేవలో కూడా బిజీగా ఉంచు కోండి. ఖాళీగా ఉంటే మాయ వచ్చే అవకాశం ఉంటుంది. ఎంత బిజీగా ఉండాలంటే దూరం నుండే మాయ వెళ్ళిపోవాలి. వచ్చేటందుకు సాహసించకూడదు. అప్పుడు బాబా సమానంగా అవ్వాలి అని ఏదైతే లక్ష్యం పెట్టుకున్నారో అది సహజం అయిపోతుంది. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు, స్నేహి స్వరూపంగా ఉంటారు. మంచిది. ఈరోజు మిమ్మల్ని స్నేహం అనేది ఎగిరింప చేసి తీసుకువచ్చింది కదా! స్నేహం అనే విమానం ఎంత వేగవంతమైనది? స్నేహంతో ఎగురుతూ వచ్చారు. ఇలా స్నేహంలో ఎగురుతూ ఉండాలి మరియు ఎగిరింప చేస్తూ ఉండాలి. బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరినీ చూస్తున్నారు. అందరి మనస్సులో ఈ సమయంలో 100% చేసి చూపిస్తాం అనే ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. పెద్ద విషయం ఏమీ కాదు, అవ్వవలసిందే. కానీ ఈ సమయం యొక్క ఉత్సాహ ఉల్లాసాలను మరియు దృఢ సంకల్పాన్ని సదా వెంట ఉంచుకోవాలి.

**బాప్‌దాదా యొక్క నయనాలలో ఇమిడి ఉన్న నయనరత్నాలకు, బాబా యొక్క సర్వ సంపదకు అధికారులైన శ్రేష్ఠ ఆత్మలైన పిల్లలకు, సదా ఉత్సాహ ఉల్లాసాలనే రెక్కలతో ఎగురుతూ మరియు ఎగిరింప చేస్తూ ఉండే మహావీర్, మహావీరిణులు అయిన పిల్లలకు, బాబాయే నా ప్రపంచం అనే సంలగ్నతలో లవలీనం అయి ఉండే పిల్లలకు, లవలీనం అవ్వటం అంటే సహజంగా బాబా సమానంగా అవ్వటం. ఇటువంటి ప్రియమైన మరియు లవలీన పిల్లలకు - చాలా - చాలా కోటానుకోట్ల ప్రియస్మృతులు మరియు నమస్తే.**

ప్రశ్నలు

1. మన భవిష్య చిత్రాన్ని చూసుకునే దర్పణం ఏమిటి?
2. సర్వ శక్తులు మీ ఆజ్ఞానుసారం ఎప్పుడు హాజరవుతాయి?
3. ఏ తీవ్ర పురుషార్థం ద్వారా బ్రహ్మాబాబా నెంబర్‌వన్ అయ్యారు?
4. సహజంగా బాబా సమానంగా అయ్యేటందుకు విధి ఏమిటి?

Created by Universal Document Converter

# పరమాత్మ ప్రేమలో వ్యర్థం యొక్క నామరూపాలు లేని సంపూర్ణ పవిత్రతా స్థితిని తయారుచేసుకోండి .... 3-2-2006

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క ప్రభుప్రియ పిల్లలను చూస్తున్నారు. మొత్తం విశ్వంలో ఎన్నుకోబడిన కోట్లలో కొద్దిమంది పిల్లలే ఈ పరమాత్మ ప్రేమకు అధికారులు అవుతారు. పరమాత్మ ప్రేమయే పిల్లలైన మిమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చింది. ఈ పరమాత్మ ప్రేమను మొత్తం కల్పంలో ఈ సమయంలోనే అనుభవం చేసుకుంటారు. మిగతా సమయ మంతా ఆత్మల ప్రేమను, మహానాత్మల ప్రేమను ధర్మాత్మల ప్రేమను అనుభవం చేసుకున్నారు కానీ ఇప్పుడు పరమాత్మ ప్రేమకి అధికారులు అయ్యారు. పరమాత్మ ఎక్కడ ఉన్నారు అని ఎవరైనా మిమ్మల్ని ప్రశ్నిస్తే ఏమి జవాబు చెప్తారు? పరమాత్మ తండ్రి మా తోడుగా ఉన్నారు, మేము ఆయన తోడుగా ఉన్నాము మేము లేకుండా పరమాత్మ ఉండలేరు, పరమాత్మ లేకుండా మేము ఉండలేము అని అంటారు కదా! అంటే ఇంత ప్రేమను అనుభవం చేసుకుంటున్నారు. గర్వంగా చెప్తారు - ఆయన మా మనస్సులో ఉన్నారు, మేము ఆయన మనస్సులో ఉన్నాము అని. ఇటువంటి అనుభవీలే కదా! మేము అనుభవీ కాకపోతే ఎవరు అవుతారు అని అనిపిస్తుందా? ఇటువంటి ప్రేమకు అధికారులైన పిల్లలను చూసి బాబా కూడా హర్షిస్తున్నారు.

పరమాత్మ ప్రేమకు గుర్తు - ఎవరితో ప్రేమ ఉంటుందో వారి కోసం దేనినైనా అర్పణ చేయడానికి సహజంగానే తయారవుతారు. అదేవిధంగా మీరందరు కూడా ప్రతి ఒక్కరు బాబా సమానంగా అవ్వాలి ప్రతి ఒక్కరి ముఖం ద్వారా తండ్రి ప్రత్యక్షం అవ్వాలి అని బాబా కోరుకున్నట్లుగా తయారయ్యారా? బాబా మనస్సుకి ఇష్టమైన స్థితి ఏమిటో తెలుసా? 1. సంపూర్ణ పవిత్రత. ఇదే బాబా మనస్సుకి ఇష్టమైన స్థితి. ఈ బ్రాహ్మణజీవితం యొక్క పునాది కూడా సంపూర్ణ పవిత్రత. సంపూర్ణ పవిత్రత యొక్క గుహ్యత గురించి తెలుసా? సంకల్పం మరియు స్వప్నంలో కూడా స్వల్పంగా కూడా అపవిత్రత యొక్క నామరూపాలు ఉండకూడదు. ప్రస్తుత సమయం యొక్క సమీపత ప్రమాణంగా బాబా మాటి, మాటికి ధ్యాస ఇప్పిస్తున్నారు - సంపూర్ణ పవిత్రత యొక్క లెక్క ప్రకారం చూస్తే వ్యర్థసంకల్పాలు కూడా సంపూర్ణత కాదు. కనుక పరిశీలించుకోండి - వ్యర్థసంకల్పాలు నడుస్తున్నాయా? ఏ రకమైన వ్యర్థసంకల్పం సంపూర్ణత నుండి దూరం చేయటంలేదు కదా? ఎంతెంత పురుషార్థంలో ముందుకు వెళ్తూ ఉంటారో అంత సూక్ష్మరూపంగా వ్యర్థసంకల్పాలు మరియు సమయం వ్యర్థంగా వెళ్ళటంలేదు కదా? 2. పరమాత్మ ఇచ్చిన మీలోని విశేషతను మీదిగా భావిస్తే ఆ విశేషత యొక్క అభిమానం కూడా కిందకి తీసుకువచ్చేస్తుంది. విఘ్నరూపం అయిపోతుంది. అభిమానం సూక్ష్మరూపంలో వస్తుంది. అది మీకు తెలుసు కూడా! నాది, నా పేరు, గౌరవం ప్రతిష్ట ఇలా నాది అనేది అభిమాన రూపాన్ని ధరిస్తుంది. ఈ వ్యర్థసంకల్పాలు కూడా సంపూర్ణత నుండి దూరం చేస్తాయి. ఎందుకంటే బాప్‌దాదా కోరుకుంటున్నారు - స్వమానంలో ఉండాలి కానీ అభిమానంలోకి, అవమానంలోకి రాకూడదు. అభిమానం, అవమానం ఈ రెండే వ్యర్థ సంకల్పాలకు కారణం.

బాప్‌దాదా ప్రతి ఒక్కరినీ డబల్ యజమాని స్థితి యొక్క నిశ్చయం మరియు నషాలో చూడాలనుకుంటున్నారు. డబల్ యజమాని స్థితి అంటే ఏమిటి? 1. బాబా ఖజానాలకు

Created by Universal Document Converter

యజమానులు. 2.స్వరాజ్యానికి యజమానులు. రెండింటి యజమానులు. అందరు పిల్లలు కూడా మరియు యజమానులు కూడా! కానీ బాప్‌దాదా చూసారు అందరు పిల్లలుగా అవుతున్నారు ఎందుకంటే అందరు నా బాబా అంటున్నారు నాబాబా అన్నారంటే పిల్లలే కదా! కానీ పిల్లలతో పాటు రెండు రకాలైన యజమానులుగా కావాలి. ఈ యజమాని స్థితిలో నెంబర్‌వారీగా ఉంటున్నారు. నేను పిల్లవాని నుండి యజమానిని అని భావించాలి. ఖజానాలు వారసత్వ రూపంలో లభించాయి అందువలన పిల్లవాని స్థితి యొక్క నిశ్చయం మరియు నషా ఉంటుంది కానీ యజమాని స్థితి యొక్క ప్రత్యక్షనిశ్చయం యొక్క నషాలో నెంబర్‌వారీ అవుతున్నారు. స్వరాజ్యాధికారి యజమానిగా అవ్వటంలో విశేషంగా విఘ్నం వేసేది - మనస్సు, మనస్సుకి యజమానిగా అవ్వాలి, ఎప్పుడు కూడా మనస్సుకి పరవశం కాకూడదు. స్వరాజ్యాధికారి అంటున్నారు కదా, స్వరాజ్యాధికారి అంటే రాజు. బ్రహ్మాబాబా ప్రతి రోజు స్వయాన్ని పరిశీలించుకుని మనస్సుకి యజమాని అయ్యి విశ్వ యజమానిగా అయ్యే అధికారాన్ని పొందారు. 3. మీరు రాజు అయితే మనస్సు, బుద్ధి మీ మంత్రులు. వ్యర్థసంకల్పాలు కూడా మనస్సులోనే ఉత్పన్నం అవుతాయి అప్పుడు మనస్సు వ్యర్థసంకల్పాలకు వశం అయిపోతుంది. ఆ మనస్సుని మీ ఆజ్ఞానుసారం నడిపించకపోతే మనస్సు చంచలమైనది కనుక పరవశం అయిపోతుంది కనుక పరిశీలించుకోండి. మనస్సుని గుఱ్ఱం అని అంటూంటారు కదా! ఎందుకంటే అది చంచలమైనది. కానీ మీ దగ్గర శ్రీమతం అనే కళ్ళెం ఉంది. శ్రీమతమనే కళ్ళెం కొంచెమైనా బలహీనంగా ఉంటే మనస్సు చంచలం అయిపోతుంది. కళ్ళెం ఎందుకు బలహీనం అవుతుంది? అక్కడక్కడ మార్గం మధ్యలో దృశ్యాలు చూడటంలో నిమగ్నమైపోతున్నారు, కళ్ళెం బలహీనం అవుతుంది. అప్పుడు మనస్సుకి అవకాశం దొరుకుతుంది. కనుక పిల్లవాని నుండి యజమానిని అనే స్మృతిలో సదా ఉండండి. ఖజానాలకు యజమాని మరియు స్వరాజ్యానికి యజమాని. డబల్ యజమానినేనా? అని పరిశీలించుకోండి. యజమానిస్థితి తక్కువైతే బలహీన సంస్కారాలు ప్రత్యక్షం అయిపోతాయి. ఆ సంస్కారాలను ఏమంటారు? నా సంస్కారమే అంత అంటున్నారు. కానీ అవి నావా? అనడానికైతే నా సంస్కారం అని అంటున్నారు కదా! నా సంస్కారం అనటం సరైనదేనా? సరైనదేనా? మీవా? లేక రావణుని ఆస్తా? బలహీన సంస్కారాలు రావణుని ఆస్తి వాటిని నావి అని ఎలా అంటున్నారు? నా సంస్కారాలు ఏమిటి? 4. బాబా సంస్కారాలే నా సంస్కారాలు. అయితే బాబా సంస్కారాలు ఏమిటి? విశ్వకళ్యాణము, శుభభావన, శుభకామన. ఇవే బాబా సంస్కారాలు. కనుక ఏ బలహీన సంస్కారాన్ని అయినా నా సంస్కారం అనటం తప్పు. నా సంస్కారం అనుకున్నారు అంటే వాటిని మీ మనస్సులో కూర్చోపెట్టుకున్నట్లు. అశుద్ధ విషయాలను మీ మనస్సులో కూర్చోపెట్టుకుంటున్నారు. మన వస్తువుతో మనకి ప్రేమ ఉంటుంది కదా! కనుక వాటిని నావి అని భావించారు అంటే మీ మనస్సులో స్థానం ఇచ్చేసారు. అందువలన చాలా సార్లు పిల్లలు యుద్ధం చేయవలసి వస్తుంది ఎందుకంటే అశుభం మరియు శుభం రెండింటినీ మనస్సులో పెట్టేసుకున్నారు. అప్పుడు ఆ రెండు ఏం చేస్తాయి? యుద్ధం చేస్తాయి కదా! నా సంస్కారము అనేది సంకల్పంలోను మరియు వాచాలో కూడా వస్తుంది కనుక పరిశీలించుకోండి. ఈ అశుద్ధ సంస్కారాలు నా సంస్కారాలు కావు. కనుక సంస్కారాలను పరివర్తన చేసుకోవాలి. బాప్‌దాదా ప్రతి ఒక్క పిల్లవాడిని పదమాపద భాగ్యశాలిగా నడవడిక మరియు ముఖంలో చూడాలనుకుంటున్నారు. కొంతమంది పిల్లలు

Created by Universal Document Converter

అంటున్నారు – భాగ్యశాలిగా అయ్యాము కానీ నడుస్తూ తిరుగుతూ ప్రత్యక్షంగా ఉండవలసిన భాగ్యం యొక్క స్మృతి గుప్తం అయిపోతుంది అని. కానీ బాప్‌దాదా ప్రతి సమయం ప్రతి పిల్లవాని మస్తకంలో భాగ్యసితార మెరుస్తున్నట్లుగా చూడాలను కుంటున్నారు. ఎవరు మిమ్మల్ని చూసినా కానీ ముఖం మరియు నడవడిక ద్వారా భాగ్యవంతులుగా కనిపించాలి. అప్పుడే పిల్లలైన మీ ద్వారా తండ్రి యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. ఎందుకంటే వర్తమాన సమయంలో ఎక్కువమంది అనుభవం చేసుకోవాలనుకుంటున్నారు. ఈరోజుల్లో విజ్ఞానం ప్రతి విషయం ప్రత్యక్షరూపంలో చూపిస్తుంది. అనుభవం చేయిస్తుంది. వెచ్చదనం మరియు శీతలత రెండింటినీ అనుభవం చేయిస్తున్నారు. అదేవిధంగా శాంతి శక్తి ద్వారా కూడా అనుభవం చేసుకోవాలనుకుంటున్నారు.

5. ఎంతెంత స్వయం అనుభవీగా ఉంటారో అంతంత ఇతరులకు అనుభవం చేయించగలరు. బాప్‌దాదా సైగ చేసారు – ఇప్పుడు కంబైండ్ సేవ చేయండి. అంటే కేవలం ధ్వని ద్వారా కాదు, ధ్వనితో పాటు అనుభవీమూర్తి అయ్యి అనుభవం చేయించే సేవ చేయండి. శాంతి యొక్క అనుభవం, సంతోషం యొక్క అనుభవం, ఆత్మికప్రేమ యొక్క అనుభవం ..... ఇలా ఏదోకటి అనుభవం చేయించండి. అనుభవం ఎలాంటిది అంటే ఒకసారి అయినా అనుభవం అయ్యింది అంటే దానిని వదలలేరు. విన్న విషయాన్ని మర్చిపోవచ్చు కానీ అనుభవం అయిన విషయాన్ని మర్చిపోరు. ఆ అనుభవం అనుభవం చేయించేవారికి సమీపంగా తీసుకువస్తుంది. అందరు అడుగుతున్నారు – భవిష్యత్తులో ఏమి నవీనత చేయము? అని. బాప్‌దాదా చూసారు – సేవ అయితే అందరు ఉత్సాహ, ఉల్లాసాలతో చేస్తున్నారు ప్రతి వర్గం వారు కూడా చేస్తున్నారు ఈరోజు కూడా చాలా వర్గాల వారు వచ్చారు కదా! 6. మెగాప్రోగ్రామ్ కూడా చేసారు, సందేశమైతే ఇచ్చారు, మీ పై నిందని తొలగించుకున్నారు దానికి శుభాకాంక్షలు. కానీ ఇది పరమాత్మ జ్ఞానం అనే మాట ఇప్పటి వరకు వ్యాపించలేదు. బ్రహ్మా కుమారీలు మంచి కార్యం చేస్తున్నారు, బ్రహ్మాకుమారీల జ్ఞానం చాలా మంచిది అని అంటున్నారు కానీ పరమాత్ముని జ్ఞానం ఇదే, పరమాత్మ కార్యం నడుస్తుంది అనే మాట రావాలి. యోగా కోర్సులు కూడా చేయిస్తున్నారు ఆత్మ యొక్క సంబంధాన్ని పరమాత్మతో జోడిస్తున్నారు కూడా కానీ పరమాత్మతో జోడిస్తున్నారు కూడా కానీ ఇప్పుడు పరమాత్మ కార్యం, స్వయం పరమాత్మ చేయిస్తున్నారు అనేది చాలా తక్కువ అనుభవం చేసుకుంటున్నారు. ఆత్మ మరియు ధారణలు ఇవి ప్రత్యక్షం అవుతున్నాయి మంచి కార్యం చేస్తున్నారు, మంచిగా మాట్లాడుతున్నారు మంచిని నేర్పిస్తున్నారు అంటున్నారు ఇంత వరకు మంచిదే. జ్ఞానం మంచిది అని కూడా అంటున్నారు కానీ ఇది పరమాత్మ యొక్క జ్ఞానం. .... అనే ధ్వని బాబాకి సమీపంగా తీసుకువస్తుంది. మరియు వారు ఎంతగా బాబాకి సమీపంగా వస్తారో అంతగా అనుభవం స్వతహాగానే చేసుకుంటారు. కనుక దీని కొరకు ప్లాన్ తయారుచేసుకోండి. ఉపన్యాసాలలో ఇటువంటి సారాన్ని నింపండి. దాని ద్వారా వారు పరమాత్మకు దగ్గర అవ్వాలి. దివ్యగుణాల ధారణ, ఆత్మ జ్ఞానం, పరమాత్మ జ్ఞానం ఇస్తున్నారు అని అంటున్నారు కానీ పరమాత్మ వచ్చేసారు, పరమాత్మ కార్యం, స్వయం పరమాత్మ చేయిస్తున్నారు అనేది ప్రత్యక్షం చేయాలి. అప్పుడు ఆ ప్రత్యక్షత అయస్కాంతం వలె బాబాకి సమీపంగా తీసుకువస్తుంది. బాబా లభించారు, బాబాని కలుసుకోవాలి అని అర్థం చేసుకున్నప్పుడే మీరు కూడా సమీపం అయ్యారు కదా! చాలా మంది స్నేహి అవుతున్నారు. ఏమి అర్థం చేసుకుని అవుతున్నారు? కార్యం చాలా మంచిది, బ్రహ్మాకుమారీలు

Created by Universal Document Converter

చేసే కార్యం ఎవరూ చేయలేరు, పరివర్తన చేస్తున్నారు అంటున్నారు. కానీ పరమాత్మ మాట్లాడుతున్నారు, పరమాత్మ నుండి వారసత్వం తీసుకోవాలి అన్నంత సమీపంగా రావటంలేదు. బ్రహ్మాకుమారీలు ఏమి చేస్తారు, వారి జ్ఞానం ఏమిటి? అనేది ఇంతకుముందు అర్థం చేసుకోలేదు. ఇప్పుడు అర్థం చేసుకున్నారు కానీ పరమాత్మ ప్రత్యక్షత జరగలేదు. ఇది పరమాత్మ జ్ఞానం అని వారికి అర్థమైతే వారు రాకుండా ఆగగలరా? మీరు ఎలాగైతే పరుగెత్తుకుంటూ వచ్చేసారో అలా పరుగెత్తుకుంటూ వచ్చేస్తారు. కనుక ఇప్పుడు ఇటువంటి ప్లాన్ తయారుచేయండి. ఇటువంటి ఉపన్యాసం తయారుచేయండి. పరమాత్మ అనుభూతి యొక్క ప్రత్యక్ష ఉదాహరణగా అవ్వండి అప్పుడే బాబా యొక్క ప్రత్యక్షత ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఇది మంచిది అనే వరకు వచ్చారు. కానీ మంచిగా తయారుకావాలి అనే కోరిక పరమాత్మ ప్రేమ యొక్క అనుభూతి జరిగినప్పుడు వస్తుంది. కనుక అనుభవీమూర్తి అయ్యి అనుభవం చేయించండి. మంచిది.

ఇప్పుడు డబల్ యజమానిస్థితి యొక్క స్మృతి ద్వారా సమర్థంగా అయ్యి సమర్థంగా తయారుచేయండి. మంచిది.

అన్ని వైపుల ఉన్న సర్వ ఆత్మిక గులాబీలైన పిల్లలకు, సదా బాబాకి అతిప్రియము మరియు దేహాభిమానానికి అతీతమైన పిల్లలకు, బాబా హృదయానికి అధికారులైన పిల్లలకు, సదా ఒకే బాబా అని ఏకాగ్ర మనస్సుతో ఏకీరస స్థితిలో స్థితులై ఉండే పిల్లలకు, నలువైపుల భిన్న భిన్న స్థానాలలో భిన్న భిన్న సమయాలలో విజ్ఞాన సాధనాల ద్వారా మధువనం చేరుకునే పిల్లలకు, సమ్ముఖంగా చూస్తున్న వారికి, ప్రియమైన, గారాభ పిల్లలకు, కల్పకల్పము పరమాత్మ యొక్క ప్రేమకు అధికారులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు కోటానుకోట్ల మనస్సు యొక్క ఆశీర్వాదాలు స్వీకరించండి. మరియు వెనువెంట డబల్ యజమాని పిల్లలకు బాప్‌దాదా యొక్క నమస్తే.

## ప్రశ్నలు

1. బాబా మనస్సుకి ఇష్టమైన స్థితి ఏమిటి?
2. సంపూర్ణ స్థితికి చేరుకోవటంలో అభిమానం ఏవిధంగా విఘ్నం వేస్తుంది?
3. మనస్సు యొక్క చంచలతకి కారణం ఏమిటి?
4. బాబా సంస్కారాలు ఏవి? పురుషార్థంలో యుద్ధం ఎందుకు చేయవలసి వస్తుంది?
5. వర్తమాన సమయానుసారంగా ఎటువంటి సేవ అవసరం అని బాబా సైగ చేశారు?
6. ఇప్పటి వరకు చేసిన సేవ ద్వారా జరిగిన ప్రత్యక్షత ఏమిటి మరియు బాబా ఎటువంటి ప్రత్యక్షత కావాలని కోరుకుంటున్నారు?

Created by Universal Document Converter

# ఈ ఉత్సవ రోజున మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో మాయ నుండి ముక్తులయ్యే వ్రతాన్ని తీసుకోండి, దయాసాగరులై మాస్టర్ ముక్తిదాతలు కండి, బాబా వెంట వెళ్ళాలంటే బాబా సమానంగా అవ్వండి ...... 25-2-2006

ఈరోజు నలువైపుల ఉన్న అతి స్నేహి పిల్లల యొక్క ఉత్సాహ ఉల్లాసాలు నిండిన మధురాతి మధుర ప్రియస్మృతులు మరియు శుభాకాంక్షలు చేరుకుంటున్నాయి. ప్రతి ఒక్కరి మనస్సులో బాప్‌దాదా యొక్క జన్మదినోత్సవ ఉల్లాసంతో కూడిన శుభాకాంక్షలు నిండి ఉన్నాయి. మీరందరూ కూడా ఈరోజు విశేషంగా శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారా లేక తీసుకునే టందుకు వచ్చారా? బాప్‌దాదా కూడా ప్రతి ఒక్క గారాభమైన ప్రియమైన బిడ్డకు జన్మదినోత్సవం యొక్క పదమాపదమ పదమా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ రోజుకి ఉన్న విశేషత మొత్తం కల్పంలో ఏ రోజుకీ ఉండదు. ఈరోజు తండ్రి మరియు పిల్లలు ఇద్దరి యొక్క జన్మదినోత్సవం. కనుక దీనిని విచిత్ర జయంతి అని అంటారు. మొత్తం కల్పం అంతా తిరిగి చూడండి ఇటువంటి జయంతిని ఎప్పుడైనా జరుపుకున్నారా? ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క జయంతి జరుపుకుంటున్నారు. మరియు పిల్లలు బాప్‌దాదా యొక్క జయంతి జరుపుకుంటున్నారు. అనడానికి అయితే శివజయంతి అని అంటారు కానీ ఈ జయంతిలో అనేకుల జయంతి ఇమిడి ఉంది. ఎందుకంటే తండ్రి మరియు పిల్లలు ఇద్దరి యొక్క జన్మదినం ఒకటే. ఇది అతి ప్రేమకు గుర్తు. తండ్రి పిల్లలు లేకుండా ఏమి చేయలేరు మరియు పిల్లలు తండ్రి లేకుండా ఏమీ చేయలేరు. కలిసి జన్మించారు. సంగమయుగంలో కూడా కలిసే ఉంటారు ఎందుకంటే తండ్రి మరియు పిల్లలు ఇద్దరు కంబైండ్. విశ్వ కళ్యాణం యొక్క కార్యం కూడా కలిసే చేస్తారు. బాబా కూడా ఒంటరిగా చేయలేరు, పిల్లలు కూడా ఒంటరిగా చేయలేరు. ఇద్దరు వెనువెంట ఉన్నారు. బాబా యొక్క ప్రతిజ్ఞ వెంటే ఉంటాను, వెంటే నడుస్తాను, వెంటే తీసుకువెళ్తాను. ప్రతిజ్ఞ ఉంది కదా - తండ్రి మరియు పిల్లలకి ఎంత ప్రేమో చూసారా? చూసారా లేక అనుభవం చేసుకుంటున్నారా? ఈ శివజయంతి రోజున భక్తులు భగవంతుడా రా! అని పిలుస్తున్నారు. ఎప్పుడు వస్తారు, ఏవిధంగా వస్తారు అని ఆలోచి స్తున్నారు. కానీ మీరు జరుపుకుంటున్నారు.

భక్తులపై బాప్‌దాదాకి స్నేహం కూడా వస్తుంది మరియు దయ కూడా వస్తుంది. ఎంతో ప్రయత్నిస్తున్నారు, వెతుకుతూ ఉన్నారు. మీరు వెతికారా లేక బాబా మిమ్మల్ని వెతికారా? ఎవరు వెతికారు? మీరు వెతికారా? మీరయితే ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. కానీ బాబా చూడండి - పిల్లలు ఏ మూలలో దాగి ఉన్నా కానీ వెతికి పట్టుకున్నారు. ఈరోజు కూడా భారతదేశపు అనేక రాజ్యాల నుండి వచ్చారు. విదేశీయులు కూడా తక్కువ కాదు. 100 దేశాల నుండి వచ్చారు. మీరు ఏమి శ్రమ చేశారు? బాబా వారిగా అవ్వడానికి ఏమి శ్రమ చేశారు? శ్రమ చేశారా? చేశారా శ్రమ? శ్రమించిన వారు చేతులెత్తండి. బాబాని వెతకటం అయితే భక్తిలో చేశారు కానీ బాబా మిమ్మల్ని ఎన్నుకున్న తర్వాత శ్రమ చేశారా? చేశారా శ్రమ? సెకనులో వ్యాపారం చేసేశారు. ఒక మాటలో వ్యాపారం జరిగిపోయింది. ఆ ఒక్క మాట ఏమిటి? "నా" అనే ఒక మాట. పిల్లలు

Created by Universal Document Converter

అన్నారు నా బాబా అని, బాబా అన్నారు నా పిల్లలు అని. వ్యాపారం అయిపోయింది అంతే. చౌక వ్యాపారమేనా? చౌకే కదా! కొంచెం కొంచెం కష్టం అనేవారు చేతులెత్తండి. కష్టమని భావించేవారు చేతులెత్తండి? అప్పుడప్పుడు కష్టమనిపిస్తుంది కదా? అనిపించటం లేదా? వాస్తవానికి సహజమే కానీ మీ బలహీనతలు శ్రమని అనుభవం చేయిస్తాయి.

బాప్‌దాదా చూస్తున్నారు - భక్తులలో కూడా స్వార్ధ భక్తులు కాకుండా సత్యమైన భక్తులు ఎవరైతే ఉన్నారో వారు ఈరోజు వ్రతం పెట్టుకుంటారు. మీరందరు కూడా వ్రతం తీసుకున్నారు. వారు కొన్ని రోజులకే వ్రతం తీసుకుంటారు కానీ మీరు ఎటువంటి వ్రతం తీసుకున్నారంటే ఇప్పటి ఈ ఒక్క వ్రతం 21 జన్మలు స్థిరంగా ఉంటుంది. వారు ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. వ్రతం పెట్టుకుంటారు కానీ మీరు కల్పంలో ఒకసారి వ్రతం తీసుకుంటున్నారు దీని ద్వారా 21 జన్మలు మనస్సుతో, తనువుతో వ్రతం పెట్టుకోవలసిన అవసరం లేదు. వ్రతమైతే మీరు పెట్టుకుంటు న్నారు కానీ ఏ వ్రతం? 1. పవిత్ర వృత్తి, దృష్టి, కృతి, పవిత్ర జీవితం యొక్క వ్రతం తీసుకున్నారు. జీవితమే పవిత్రం అయిపోయింది. పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యవ్రతమే కాదు కానీ జీవితంలో, ఆహారంలో, విహారంలో, సంసారంలో, సంస్కారంలో అన్నింటిలో పవిత్రంగా ఉండాలి. ఇటువంటి వ్రతం తీసుకున్నారు కదా? తీసుకున్నారా? చేతులు ఊపండి, తీసుకున్నారా? ఫక్కాగా తీసుకున్నారా? లేక కొద్దికొద్దిగా వచ్చిగా ఉందా? మంచిది. కామం అనే మహాభూతం గురించే వ్రతం తీసుకున్నారా లేక మిగిలిన నాల్గింటి గురించి కూడా తీసుకున్నారా? బ్రహ్మచారిగా అయితే అయ్యారు కానీ మిగిలిన నాలుగు ఏవైతే ఉన్నాయో వాటి యొక్క వ్రతం తీసుకున్నారా? క్రోధం యొక్క వ్రతం తీసుకున్నారా? లేక దీనిని వదిలేశారా? క్రోధం గురించి అనుమతి లభించిందా? రెండవ నెంబర్ కదా పర్వాలేదు అని అనుకోవటం లేదు కదా? ఎలా అయితే కామాన్ని మహాభూతంగా భావించి మనసా, వాచా, కర్మణాలో ఫక్కా వ్రతం తీసుకున్నారు కదా? అదేవిధంగా క్రోధం యొక్క వ్రతం తీసుకున్నారా? క్రోధం యొక్క పిల్లలు లోభ, మోహ, అహంకారాలు వాటి విషయం తర్వాత కానీ ఈరోజు బాబా క్రోధం గురించి అడుగుతున్నారు. మనస్సులో కూడా క్రోధం ఉండకూడదు. హృదయంలో కూడా క్రోధం యొక్క ఫీలింగ్ ఉండకూడదు. ఈవిధంగా క్రోధం యొక్క వ్రతం తీసుకున్నవారు ఎవరైనా ఉన్నారా? ఈరోజు శివజయంతి కదా! భక్తులు వ్రతం పెట్టుకుంటారు, కనుక బాప్‌దాదా కూడా వ్రతం గురించి అడుగుతున్నారు. కలలో కూడా క్రోధం యొక్క అంశం మా దగ్గరకి రాలేదు అనేవారు చేతులెత్తండి. రాలేదా? రావటం లేదా? మంచిది. వీరికి ఫోటో తీయండి. చేతులెత్తిని వారికి ఫోటో తీయండి. మీరు చేతులెత్తినంత మాత్రాన బాప్‌దాదా అంగీకరించరు. మీ సహయోగులు నుండి సర్టిఫికెట్ తీసుకోవాలి, ఆ తర్వాత బహుమతి ఇస్తాను. మంచిది. ఎందుకంటే బాప్‌దాదా చూశారు క్రోధం యొక్క అంశం ఈర్ష్య, అసూయ రూపంలో వస్తుంది. ఈ ఈర్ష్య, అసూయ క్రోధం యొక్క పిల్లలు. ధైర్యం పెట్టుకున్న పిల్లలందరికీ బాప్‌దాదా ఇప్పుడు శుభాకాంక్షలు చెప్తున్నారు మరలా సర్టిఫికెట్ తీసుకున్న తర్వాత బహుమతి ఇస్తారు. ఎందుకంటే బాప్‌దాదా ఏదైతే హోమ్‌వర్క్ ఇచ్చారో దాని యొక్క ఫలితం కూడా బాప్‌దాదా చూస్తున్నారు. ఈరోజు జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. జన్మదినోత్స వానికి ఏమి చేస్తారు? కేక్ కట్ చేస్తారు. ఇప్పటికి రెండు నెలలు అయిపోయాయి. ఇంకొక నెల మిగిలి ఉంది. ఈ రెండు నెలలలో మీరు వ్యర్థ సంకల్పాల యొక్క కేక్ కట్ చేశారా? ఆ కేక్ అయితే చాలా సహజంగా కట్

Created by Universal Document Converter

చేస్తారు కదా! ఈరోజు కూడా కట్ చేస్తారు. కానీ వ్యర్థ సంకల్పాల యొక్క కేక్ కట్ చేశారా? చేయవలసి ఉంటుంది కదా? ఎందుకంటే బాబా వెంట వెళ్ళాలి కదా! ఇది పక్కా ప్రతిజ్ఞ కదా! వెంటే ఉంటాము, వెంటే వెళ్తాము అని పక్కా ప్రతిజ్ఞ కదా! మరి వెంట వెళ్ళాలి అంటే సమానంగా తయారుకావాలి కదా! ఈరోజు జన్మదినోత్సవం జరుపుకునేటందుకు ఎక్కడెక్కడి నుండో వచ్చారు. విమానంలో వచ్చారు. రైలులో వచ్చారు, కార్లలో వచ్చారు. బాప్‌దాదాకి సంతోషం ఉంది. పరుగు పరుగున వచ్చారు. జన్మదినోత్సవానికి బహుమతి కూడా ఇస్తారు కదా! ఇక ఒక నెల మిగిలి ఉంది. హోలీ రాబోతుంది. హోలీకి కాలుస్తారు కదా! అలాగే మీలో మిగిలి ఉన్నటువంటి వ్యర్థ సంకల్పాల యొక్క బీజాన్ని కాల్చండి. ఒకవేళ బీజం మిగిలిపోతే దాని నుండి అప్పుడప్పుడు కాండం, కొమ్మలు వస్తాయి. కనుక ఈ శివరాత్రి ఉత్సవమున మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో, నోటి యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో కాదు, మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో మిగిలి ఉన్న వ్యర్థ బీజాన్ని సమాప్తి చేయండి. మనసా, వాచా, సంబంధ సంపర్కాలలో మిగిలి ఉన్న బీజాన్ని బాబాకి జన్మదినోత్సవ బహుమతిగా ఇస్తారా? మనస్సు యొక్క ఉత్సాహ ఉల్లాసాలతో ఇస్తారా? దీని ద్వారా లాభం మీకే, బాబా అయితే చూస్తూ ఉంటారు. ధైర్యంతో, ఉత్సాహ ఉల్లాసాలతో చేసి చూపిస్తాం అనేవారు చేతులెత్తండి. మాటలో కూడా రాకూడదు. సంబంధ సంపర్కంలో కూడా రాకూడదు. ధైర్యం ఉందా? ఉందా ధైర్యం? మధువనం వారిలో కూడా ఉంది, భారతదేశం వారిలో కూడా ఉంది, విదేశం వారిలో కూడా ఉంది ఎందుకంటే బాప్‌దాదాకి పిల్లలపై ప్రేమ ఉంది కనుకనే అందరు కలిసే వెళ్ళాలి అనుకుంటున్నారు. ఎవరూ ఉండిపోకూడదు. ఎప్పుడైతే ప్రతిజ్ఞ చేశారో సమానంగా అవ్వవలసే ఉంటుంది. ప్రేమ ఉంది కదా! కష్టంతో చేతులు ఎత్తలేదు కదా? 2. బాప్‌దాదా ఈ సంఘటనని, బ్రాహ్మణ పరివారాన్ని బాబా సమాన మూర్తిగా చూడాలను కుంటున్నారు. కేవలం ధృఢ సంకల్పం చేసే ధైర్యం పెట్టుకోండి. కష్ట విషయమేమీ కాదు కానీ దీని కొరకు సహన శక్తి మరియు ఇముడ్చుకునే శక్తి అవసరం. ఎవరిలోఅయితేసహనశక్తి, ఇముడ్చుకునే శక్తి ఉంటాయో వారు సహజంగా క్రోధముక్తులుగా అవుతారు. బ్రాహ్మణ పిల్లలైన మీకు బాప్‌దాదా సర్వ శక్తులను వరదాన రూపంలో ఇచ్చారు. మీ టైటిల్ - మాస్టర్ సర్వశక్తివాన్. కేవలం ఒక స్లోగన్ స్మృతిలో ఉంచుకోవాలి. 3. ఒక నెలలో బాబా సమానంగా అవ్వాలంటే ఒక స్లోగన్ జ్ఞాపకం ఉంచుకోండి - దు:ఖం తీసుకోకూడదు మరియు దు:ఖం ఇవ్వకూడదు. కొంతమంది ఈరోజు ఎవరికీ దు:ఖం ఇవ్వలేదు కదా అని పరిశీలన చేసుకుంటున్నారు కానీ తీసుకోవటంలో చాలా సహజంగా దు:ఖాన్ని తీసుకుంటున్నారు. ఎందుకంటే ఇతరులు ఇచ్చారు అనుకుని స్వయం గురించి వదిలేస్తారు. నేనేమైనా చేశానా ఏమిటి, వారే ఇచ్చారు అనుకుంటారు. కానీ మీరు ఎందుకు తీసుకున్నారు? తీసుకునేవారు మీరా లేక ఇచ్చేవారా? ఇచ్చేవారు పొరపాటు చేశారు దాని యొక్క లెక్కాచారం బాబాకి, డ్రామాకి తెలుసు కానీ అసలు మీరెందుకు తీసుకున్నారు? బాప్‌దాదా ఫలితంలో చూసింది ఏమిటంటే ఇవ్వటంలో ఆలోచిస్తున్నారు కానీ తీసుకోవటంలో చాలా త్వరగా తీసుకుంటున్నారు, అందువలన సమానంగా అవ్వటం లేదు. ఎవరు ఎంత దు:ఖం ఇచ్చినా కానీ తీసుకోకూడదు లేకపోతే ఫీలింగ్ యొక్క జబ్బు పెరిగిపోతుంది. ఇలా చిన్న చిన్న విషయాలలో ఫీలింగ్ పెరిగిపోతే వ్యర్థ సంకల్పాలు సమాప్తి అవ్వవు. అప్పుడు బాబా వెంట ఎలా వెళ్తారు? బాబాకి మీరంటే ప్రేమ కనుక బాబా మిమ్మల్ని వదలలేరు, వెంట తీసుకువెళ్తారు. అంగీకారమేనా?

Created by Universal Document Converter

ఇష్టమే కదా? ఇష్టమైతే చేతులెత్తండి. వెనుక వెనుక రాకూడదు కదా! ఒకవేళ బాబా వెంట వెళ్ళాలంటే బాబాకి బహుమతి ఇవ్వవలసిందే.దు:ఖం ఇవ్వకూడదు మరియు దు:ఖం తీసుకోకూడదు అని ఒక నెల అందరు అభ్యాసం చేయండి. నేను ఇవ్వలేదు, వారే తీసుకున్నారు అని అనకూడదు. ఏదొకటి జరుగుతుంది కానీ పరదర్శనం చేయకూడదు, స్వదర్శనంలో ఉండాలి. నేనే అర్జునునిగా అవ్వాలి అని అనుకోవాలి.

బాప్‌దాదా రిపోర్టులో చూశారు - ఇప్పటి వరకు కూడా చాలామందికి సంతుష్టత లేదు. అందువలన బాప్‌దాదా మరలా ఒక నెల కోసం అండర్‌లైన్ చేయిస్తున్నారు. ఒక నెల అభ్యాసం చేస్తే అలవాటు అయిపోతుంది. అలవాటు చేసుకోవాలి. ఇది ఇలా అవుతూనే ఉంటుంది, ఇలా నడుస్తూనే ఉంటుంది .... అని తేలికగా వదిలేయకండి. 4. బాప్‌దాదా పై ప్రేమ ఉంటే ఆ ప్రేమ కోసం క్రోధం అనే వికారాన్ని అర్పణ చేయలేరా? అర్పణ అవ్వటం అంటే ఆజ్ఞని అంగీకరించటం. వ్యర్థ సంకల్పాలు అంతిమ సమయంలో చాలా మోసం చేస్తాయి. ఎందుకంటే నలువైపుల దు:ఖం యొక్క వాయుమండలం, ప్రకృతి యొక్క వాయుమండలం మరియు ఆత్మల యొక్క వాయుమండలం మిమ్మల్ని ఆకర్షితం చేసేవిధంగా ఉంటుంది. ఒకవేళ వ్యర్థ సంకల్పాల యొక్క అలవాటు అయిపోతే వ్యర్థంలోనే అలజడి అయిపోతారు. భారతదేశంలో ఉన్నా, విదేశంలో ఉన్నా అందరూ ఒకే బాప్‌దాదా యొక్క పిల్లలు. కనుక నలువైపుల ఉన్న పిల్లలందరు ధైర్యం మరియు ధృడత ద్వారా సఫలతామూర్తులై విశ్వానికి ప్రకటించాలి - మేము పరమాత్మ పిల్లలం, మాలో కామం లేదు, క్రోధం లేదు అని. మీరు ఇతరులచే మధ్యపానాన్ని, ధూమపానాన్ని మానిపిస్తున్నారు. బాప్‌దాదా ఈ రోజు ప్రతి ఒక్క పిల్లవానిని క్రోధముక్తులుగా, కామవికార ముక్తులుగా అయ్యే ధైర్యాన్నిచ్చి విశ్వ వేదికపై చూపించాలనుకుంటున్నారు. ఇష్టమేనా? దాదీలకు ఇష్టమేనా? మధువనం వారికి ఇష్టమేనా? మధువనం వారికి కూడా ఇష్టమే. విదేశీయులకు కూడా ఇష్టమేనా? ఇష్టమైన విషయం చేయటం ఏమీ కష్టం కాదు. బాప్‌దాదా కూడా ఎగ్స్ట్రా కిరణాలు ఇస్తారు. వీరు ఆశీర్వాదాలు ఇచ్చే మరియు తీసుకునే బ్రాహ్మణపరివారం, అనే పటాన్ని ప్రపంచానికి చూపించాలి. ఎందుకంటే సమయం కూడా పిలుస్తోంది. బాప్‌దాదా దగ్గరికి ఎడ్వాన్స్‌పార్టీ వారి మనస్సు యొక్క పిలుపు వస్తుంది. మాయ కూడా ఇప్పుడు అలసిపోయింది. మాయ కూడా ముక్తిని కోరు కుంటుంది. ముక్తి ఇస్తున్నారు కానీ మధ్యమధ్యలో కొద్దిగా స్నేహం చేస్తున్నారు. ఎందుకంటే 63 జన్మల నుండి స్నేహి కదా! కనుక బాప్‌దాదా చెప్తున్నారు - ఓ మాస్టర్ ముక్తిదాతలూ! ఇప్పుడు అందరికీ ముక్తినివ్వండి. ఎందుకంటే విశ్వమంతటికీ ఏదొక ప్రాప్తి యొక్క సహాయం కావాలి. ఇంకా ఎంతో పని చేయాలి. ఎందుకంటే ఈ సమయంలో సమయం మీకు సహయోగిగా ఉంది. ఆత్మలందరూ ముక్తిలోకి వెళ్లవలసిందే. ఇప్పుడు ఇంకా సమయం ఉంది. ఇక తర్వాత సమయంలో మీరు పురుషార్థం చేసినా కానీ సమయం లేని కారణంగా మీరు ఇవ్వలేరు. ఇప్పుడు సమయం ఉంది కనుక బాప్‌దాదా చెప్తున్నారు - మొదట స్వయానికి ముక్తినివ్వండి. ఆ తర్వాత విశ్వంలోని సర్వాత్మలకు ప్రాప్తిని, ముక్తిని ఇవ్వండి. వారు పిలుస్తున్నారు. మీకు ఆ దు:ఖీ ఆత్మల పిలుపు వినబడడం లేదా? మీరు స్వయంలోనే బిజీ అయిపోతే ఆ పిలుపు వినబడదు. మాటిమాటికి పాడుతున్నారు - దు:ఖీ ఆత్మలపై దయ చూపించండి అని. ఇప్పటి నుంచే దయాళువు, కృపాళువు, దయా స్వరూపం యొక్క సంస్కారం చాలా సమయం సంప్రకకపోతే మీ జడ చిత్రాలలో

Created by Universal Document Converter

దయ, కృప, జాలి యొక్క తరంగాలు ఎలా నిండుతాయి? డబల్ విదేశీయులు, మీరు కూడా దయాహృదయులై ద్వాపరయుగంలో జడ చిత్రాల ద్వారా అందరిపై దయ చూపిస్తారు కదా? మీ చిత్రం కూడా ఉంది కదా లేక భారతవాసీయుల చిత్రమేనా? విదేశీయులు మా చిత్రం అని భావిస్తున్నారా? చిత్రం ఏమి ఇస్తుంది? చిత్రాల దగ్గరికి వెళ్లి ఏమి అడుగుతారు? దయ, దయ అనే మాట వస్తుంది. ఇప్పుడు ఈ సంగమయుగంలోనే మీరు మీ ద్వాపరయుగం, కలియుగం యొక్క సమయం కోసం జడచిత్రాల కోసం సమయం యొక్క వాయు మండలం నింపుకుంటారు. అప్పుడు వారు మీ వంశావళియే కదా! మీరందరు గ్రేట్‌గ్రేట్ గ్రాండ్ ఫాదర్ యొక్క సంతానం కనుక భక్తులైనా, దు:ఖీ ఆత్మలైనా కానీ మీ వంశావళియే. మరి మీకు దయ రావటం లేదా? వస్తుంది కానీ కొద్ది కొద్దిగా మరలా ఎక్కడో బిజీ అయిపో తున్నారు. ఇప్పుడు మీరు మీ పురుషార్ధంలో ఎక్కువ సమయం ఉపయోగించ కండి. ఇవ్వటంలో ఉపయోగించండి. అప్పుడు ఇవ్వడమే తీసుకోవడం అవుతుంది. చిన్న చిన్న విషయాలలో కాదు. ముక్తి రోజు జరుపుకోండి. ఈ రోజుని ముక్తి రోజుగా జరుపుకోండి సరేనా? మొదటి వరుసలోని వారు సరేనా? మధువన నివాసీయులూ సరేనా? ఈ రోజు మధువనం వారు చాలా ప్రియంగా అనిపిస్తున్నారు ఎందుకంటే మధువనం వారిని అందరూ చాలా త్వరగా అనుసరిస్తారు కదా కనుక మధువనం వారు ముక్తి రోజుని జరుపుకుంటే అదరూ జరుపుకుంటారు. మధువన నివాసీయులు అయిన మీరందరు ముక్తిదాతలు అవ్వాలి. అవ్వాలా? చాలా మంచిది. మంచిది. చాలా చాలా మంచివారు. నమ్మకదారులు ఎందుకంటే మధువన నివాసీ యులు చాలా సమీపంగా ఉండేవారు. సమీపంగా ఉండేవారు ప్రియంగా కూడా ఉంటారు. మధువనం వారు ప్రియమైనవారు కదా! సమీపంగా ఉండే వారు మరియు ప్రియమైన వారు. మీరందరు కాదు అని కాదు. మీరు కూడా ప్రియమైన వారే కానీ వారు సమీపంగా ఉంటారు. సమీపంగా ఉండే లాభంతో పాటు చేసే విషయంలో కూడా లాభం పొందుతారు కదా! నలువైపులా ఉన్న ప్రియమైన మరియు అదృష్టవంతులైన పిల్లలకు, సదా స్వరాజ్యం ద్వారా స్వ పరివర్తన చేసుకునే రాజా పిల్లలకు, సదా ధృడత ద్వారా సఫలతను పొందే సఫలతా సితారలకు, సదా సంతోషంగా ఉండే సంతోషవంతులైన పిల్లలకు, తండ్రి మరియు పిల్లల యొక్క జన్మదినోత్సవ చాలా చాలా శుభాకాంక్షలు. ఆశీర్వాదాలు మరియు ప్రియస్మృతులు. ఇటువంటి శ్రేష్ట పిల్లలకు నమస్తే.

### బాప్‌దాదా తన హస్తాలతో జెండా ఎగురవేశారు మరియు పిల్లలందరికీ 70వ త్రిమూర్తి శివజయంతి యొక్క శుభాకాంక్షలు ఇచ్చారు

ఇప్పుడు ఎగురవేసిన ఈ జెండా ప్రజల సేవార్ధం ఎగురవేశారు. కానీ మీ హృదయంలో తండ్రి ప్రత్యక్షత యొక్క జెండా ఎగురుతూ ఉంది. ఈ జెండా సదా ఎగురుతూనే ఉంటుంది. మీ హృదయంలో ప్రభు ప్రేమ యొక్క జెండా ఏదైతే ఎగురుతూ ఉందో మీ ఆ హృదయం యొక్క వాయు మండలం విశ్వమంతా వ్యాపిస్తుంది. మీ హృదయంలో ప్రేమ యొక్క వాయుమండలం అయస్కాంతం వలె వ్యాపిస్తుంది. అందరూ తమ నోటివెంట అంటారు వచ్చేశారు.. వచ్చేసారు అని. అటువంటి రోజు రానుంది. ఇప్పుడు ఈ జెండా ఎగురవేస్తున్నారు. ఇప్పుడు త్వరలో ప్రత్యక్షత

Created by Universal Document Converter

జెండా ఎగురవేస్తారు. ఎందుకంటే బాప్‌దాదాపై పిల్లలందరికీ హక్కు ఉంటుంది. మరియు బాబా కూడా ఏదోక ప్రాప్తి ఇవ్వవలసి ఉంటుంది కదా! మీకు జీవన్ముక్తి వారికి ముక్తి. వారు ముక్తిలోనే సంతోషపడతారు. మీరు జీవన్ముక్తిలో సంతోషంగా ఉంటారు. మీకు డబల్ అంటే జీవితం ఉంటుంది. ముక్తి ఉంటుంది. వారికి అయితే కేవలం ముక్తి ఉంటుంది. ఇలా హృదయంలో బాబా ప్రేమ యొక్క జెండా ఎగురవేసే నలువైపులా పిల్లలకు శుభాకాంక్షలు..శుభాకాంక్షలు..

ప్రశ్నలు

1. సంగమయుగంలో మనం తీసుకున్న వ్రతం ఏమిటి?
2. సహజంగా క్రోధ ముక్తులుగా అయ్యేటందుకు ఏ రెండు శక్తులు అవసరం?
3. బాబా సమానంగా అయ్యేటందుకు ఏ స్లోగన్ స్మృతిలో ఉంచుకోవాలి?
4. బాప్‌దాదా తన పిల్లలను విశ్వ వేదికపై ఏవిధంగా ప్రత్యక్షం చేయాలను కుంటున్నారు?

## పరమాత్మ కలయిక యొక్క అనుభూతి కొరకు వ్యతిరేకమైన నేను అనే భావాన్ని కాల్చే హోలీ జరుపుకోండి, దృష్టి అనే పిచికారి ద్వారా సర్వ ఆత్మలకు సుఖం, శాంతి, ప్రేమ, ఆనందం యొక్క రంగుని వేయండి ...... 14-3-2006

ఈరోజు పవిత్ర బాబా తన యొక్క పవిత్ర పిల్లలతో కలయిక జరుపుకుంటున్నారు. నలువైపుల ఉన్న పవిత్ర పిల్లలందరూ దూరంగా ఉన్నా కానీ సమీపమే. బాప్‌దాదా ఇటువంటి మహా పవిత్ర పిల్లల మస్తకం పై మెరుస్తున్న భాగ్యసితారను చూస్తున్నారు. ఇటువంటి మహా పవిత్రులుగా కల్పం మొత్తంలో మరెవ్వరూ కాలేరు. ఈ సంగమయుగంలో పవిత్రత యొక్క వ్రతం తీసుకునే భాగ్యవంతులైన పిల్లలు భవిష్యత్తులో డబల్ పవిత్రులు. శరీరంతో కూడా పవిత్రులు, ఆత్మ కూడా పవిత్రం. కల్పం అంతా తిరిగి చూడండి - ఎంతమంది మహాత్ములు వచ్చినా కానీ తనువు మరియు ఆత్మ రెండూ పవిత్రంగా ఉండేవారు ఎవరూ లేరు. ధర్మాత్ములు లేరు. మహాత్ములు లేరు. పిల్లలైన మీ గురించి బాప్‌దాదాకి గర్వంగా ఉంది. ఓహో నా పవిత్ర పిల్లలూ! ఓహో!! అని. ఇలా డబల్ పవిత్రులుగా, డబల్ కిరీటధారులుగా కూడా ఎవరూ అవ్వరు. డబల్ కిరీటధారులుగా శ్రేష్ఠ ఆత్మలైన మీరే అవుతారు. మీ యొక్క ఆ డబల్ పవిత్ర మరియు డబల్ కిరీటధారి స్వరూపం ఎదురుగా వస్తుంది కదా! అందువలన ఈ సంగమయుగంలో పిల్లలైన మీ ప్రత్యక్ష జీవితం యొక్క విశేషత యొక్క స్మృతిచిహ్నాన్నే ప్రపంచంలోని వారు ఉత్సవం రూపంగా జరుపుకుంటున్నారు.

ఈరోజు కూడా మీరందరు స్నేహం అనే విమానంలో హోలీ జరుపుకునేటందుకు చేరుకున్నారు. హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా! మీరందరు మీ జీవితంలో పవిత్రత యొక్క హోలీ జరుపుకున్నారు. ప్రతీ ఆధ్యాత్మిక రహస్యానికీ ప్రపంచం వారు స్థూల రూపాన్ని

Created by Universal Document Converter

జెండా ఎగురవేస్తారు. ఎందుకంటే బాప్‌దాదాపై పిల్లలందరికీ హక్కు ఉంటుంది. మరియు బాబా కూడా ఏదోక ప్రాప్తి ఇవ్వవలసి ఉంటుంది కదా! మీకు జీవన్ముక్తి వారికి ముక్తి. వారు ముక్తిలోనే సంతోషపడతారు. మీరు జీవన్ముక్తిలో సంతోషంగా ఉంటారు. మీకు డబల్ అంటే జీవితం ఉంటుంది. ముక్తి ఉంటుంది. వారికి అయితే కేవలం ముక్తి ఉంటుంది. ఇలా హృదయంలో బాబా ప్రేమ యొక్క జెండా ఎగురవేసే నలువైపులా పిల్లలకు శుభాకాంక్షలు..శుభాకాంక్షలు..

## ప్రశ్నలు

1. సంగమయుగంలో మనం తీసుకున్న వ్రతం ఏమిటి?
2. సహజంగా క్రోధ ముక్తులుగా అయ్యేటందుకు ఏ రెండు శక్తులు అవసరం?
3. బాబా సమానంగా అయ్యేటందుకు ఏ స్లోగన్ స్మృతిలో ఉంచుకోవాలి?
4. బాప్‌దాదా తన పిల్లలను విశ్వ వేదికపై ఏవిధంగా ప్రత్యక్షం చేయాలను కుంటున్నారు?

# పరమాత్మ కలయిక యొక్క అనుభూతి కొరకు వ్యతిరేకమైన నేను అనే భావాన్ని కాల్చే హోలీ జరుపుకోండి, దృష్టి అనే పిచికారి ద్వారా సర్వ ఆత్మలకు సుఖం, శాంతి, ప్రేమ, ఆనందం యొక్క రంగుని వేయండి ...... 14-3-2006

ఈరోజు పవిత్ర బాబా తన యొక్క పవిత్ర పిల్లలతో కలయిక జరుపుకుంటున్నారు. నలువైపుల ఉన్న పవిత్ర పిల్లలందరూ దూరంగా ఉన్నా కానీ సమీపమే. బాప్‌దాదా ఇటువంటి మహా పవిత్ర పిల్లల మస్తకం పై మెరుస్తున్న భాగ్యసితారను చూస్తున్నారు. ఇటువంటి మహా పవిత్రులుగా కల్పం మొత్తంలో మరెవ్వరూ కాలేరు. ఈ సంగమయుగంలో పవిత్రత యొక్క వ్రతం తీసుకునే భాగ్యవంతులైన పిల్లలు భవిష్యత్తులో డబల్ పవిత్రులు. శరీరంతో కూడా పవిత్రులు, ఆత్మ కూడా పవిత్రం. కల్పం అంతా తిరిగి చూడండి – ఎంతమంది మహానాత్ములు వచ్చినా కానీ తనువు మరియు ఆత్మ రెండూ పవిత్రంగా ఉండేవారు ఎవరూ లేరు. ధర్మాత్ములు లేరు. మహానాత్ములు లేరు. పిల్లలైన మీ గురించి బాప్‌దాదాకి గర్వంగా ఉంది. ఓహో నా పవిత్ర పిల్లలూ! ఓహో!! అని. ఇలా డబల్ పవిత్రులుగా, డబల్ కిరీటధారులుగా కూడా ఎవరూ అవ్వరు. డబల్ కిరీటధారులుగా శ్రేష్ట ఆత్మలైన మీరే అవుతారు. మీ యొక్క ఆ డబల్ పవిత్ర మరియు డబల్ కిరీటధారి స్వరూపం ఎదురుగా వస్తుంది కదా! అందువలన ఈ సంగమయుగంలో పిల్లలైన మీ ప్రత్యక్ష జీవితం యొక్క విశేషత యొక్క స్మృతిచిహ్నాన్నే ప్రపంచంలోని వారు ఉత్సవం రూపంగా జరుపుకుంటున్నారు.

ఈరోజు కూడా మీరందరు స్నేహం అనే విమానంలో హోలీ జరుపుకునేటందుకు చేరుకున్నారు. హోలీ జరుపుకునేటందుకు వచ్చారు కదా! మీరందరు మీ జీవితంలో పవిత్రత యొక్క హోలీ జరుపుకున్నారు. ప్రతీ ఆధ్యాత్మిక రహస్యానికీ ప్రపంచం వారు స్థూల రూపాన్ని

Created by Universal Document Converter

ఇచ్చేశారు. ఎందుకంటే దేహాభిమానం కదా! మీరు ఆత్మాభిమానులు. ఆధ్యాత్మిక జీవితం గల వారు. కానీ వారు దేహాభిమానులు కనుక అన్నింటినీ స్థూల రూపంగా తీసేసుకున్నారు. మీరు యోగాగ్ని ద్వారా మీ పాత స్వభావ సంస్కారాలను భస్మం చేశారు దానికి వారు స్థూలంగా కాలుస్తారు. ఎందుకు? ఎందుకంటే పాత సంస్కారాలు కాల్చకుండా పరమాత్మ సాంగత్యం యొక్క రంగు అంటదు. పరమాత్మ యొక్క కలయికను అనుభవం చేసుకోలేరు. మీ జీవితానికి ఎంత విలువ ఉంది అంటే మీ ఒకొక్క అడుగును ఉత్సవ రూపంలో జరుపు కుంటున్నారు. ఎందువలన? మీరు సంగమయుగం అంతా ఉత్సాహ ఉల్లాసాలతో నిండిన జీవితాన్ని తయారు చేసుకున్నారు. మీ జీవితానికి స్మృతిచిహ్నంగా ఒక్కరోజు పండుగ జరుపుకుంటారు. మీ అందరిదీ ఇటువంటి సదా ఉత్సాహ ఉల్లాసాలు సంతోషంతో నిండిన జీవితమే కదా! జీవితమేనా లేక అప్పుడప్పుడా? సదా ఉత్సాహమేనా లేక అప్పుడప్పుడా? సదా ఉత్సాహంలో ఉంటున్నాం, సంతోషంలో ఉంటున్నాం, సంతోషం అనేది మా జీవితానికి పరమాత్మ ఇచ్చిన కానుక అని అనుభవం అవుతుందా? ఏది జరిగినా కానీ బ్రాహ్మణ జీవితం యొక్క సంతోషం, ఉత్సాహం, ఉల్లాసం తొలగిపోకూడదు. బాప్‌దాదా ప్రతి ఒక్కరి ముఖం సదా సంతోషవంతంగా చూడాలను కుంటున్నారు. ఎందుకంటే మీ వంటి అదృష్టవంతులు ఎవరూ లేరు మరియు ఉండరు. భిన్న - భిన్న వర్గాల వారు కూర్చున్నారు కదా! మరి ఇటువంటి అనుభవీమూర్తిగా అయ్యేటందుకు స్వయంపట్ల ప్లాన్ తయారుచేసుకున్నారా?

ఈరోజు ఫలానా, ఫలానా వర్గాల వారు వచ్చారు అని బాప్‌దాదా సంతోషిస్తున్నారు. స్వాగతం. వచ్చినందుకు శుభాకాంక్షలు. సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు మంచిగా ఉన్నాయి కానీ మొదట స్వయం గురించి ప్లాన్ తయారుచేస్కోండి. బాప్‌దాదా చూశారు - అన్ని వర్గాల వారు ఒకరికంటే ఒకరు ముందుగా మరియు మంచిగా ప్లాన్స్ తయారుచేస్తున్నారు. వాటితో పాటు స్వ ఉన్నతి కొరకు ప్లాన్ తయారుచేయటం చాలా అవసరం. బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు అంటే స్వ ఉన్నతి కొరకు ప్రత్యక్ష ప్లాన్ తయారు చేసుకోవాలి మరియు నెంబరు తీసుకోవాలి. సంఘటనలో అందరు కలుస్తారు కదా! విదేశీయులు, భారతీయులు అందరు మీటింగ్ పెట్టుకుంటారు. ప్లాన్ తయారుచేసుకుంటారు బాప్‌దాదా ఆ విషయంలో రాజీ కానీ ఏవిధంగా అయితే ఉత్సాహ ఉల్లాసాలతో సంఘటిత రూపంగా సేవ కొరకు ప్లాన్స్ తయారు చేస్తున్నారో అదేవిధంగా ఇంత ఉత్సాహ ఉల్లాసాలతోనే స్వ ఉన్నతి పట్ల ధ్యాస పెట్టుకుని తయారవ్వాలి. ఈ నెలలో ఈ వర్గం వారు స్వ ఉన్నతి యొక్క ప్లాన్‌ని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు అని బాప్‌దాదా వినాలను కుంటున్నారు. ఏయే వర్గం వారు వచ్చారో చేతులెత్తండి. అన్ని వర్గాల వారు వచ్చారు మంచిది. చాలా మంది వచ్చారు. 5-6 వర్గాల వారు వచ్చినట్లు విన్నారు. వచ్చారు, చాలా మంచిది. ఇప్పుడు ఇక చివరి మిలనం ఉంది. బాప్‌దాదా అయితే హోమ్‌వర్క్ ఎప్పుడో ఇచ్చేశారు. బాప్‌దాదా రోజూ ఫలితం చూస్తున్నారు. చివరి మిలనంలో బాప్‌దాదా ఫలితం యొక్క లెక్క చూస్తారు అని మీరు అనుకుంటున్నారు. కానీ బాప్‌దాదా రోజూ చూస్తున్నారు. ఇప్పటికీ ఇంకా 15 రోజులు ఉన్నాయి. 1. ఏయే వర్గాల వారు వచ్చారో వారు మరియు ఇక్కడికి రానటువంటి వర్గాలకు నిమిత్తమైన వారందరికీ బాప్‌దాదా సైగ చేస్తున్నారు - స్వ ఉన్నతి కొరకు ఏదొక ప్లాన్ తయారుచేస్కోండి అంటే ఏదొక విశేష శక్తి స్వరూపంగా అయ్యేటటువంటి, విశేషంగా ఏదొక గుణమూర్తిగా అయ్యేటటువంటి ప్లాన్ తయారుచేస్కోండి. మరియు విశ్వ కళ్యాణం కొరకు లైట్ -
Created by Universal Document Converter

మైట్ ఇచ్చేటటు వంటి ప్లాన్ ప్రతీ వర్గం వారు పరస్పరంలో నిర్ణయించుకోండి. పరిశీలన చేస్కోండి. వర్గంలో సభ్యులుగా అయ్యి మంచి పని చేశారు కానీ ప్రతీ సభ్యుడు నెంబర్‌వన్ అవ్వాలి. ఫలానా వర్గం యొక్క సభ్యులుగా పేరు నమోదయితే సరిపోదు. స్వ ఉన్నతిలో పేరు నమోదు అవ్వాలి. వర్గాలకు నిమిత్తమైన వారు నిల్చోండి. ఇలా అవుతారా? విదేశీయులు కూడా నిల్చోండి. విదేశాలలో నిమిత్తమైనవారు నిల్చోండి. విదేశీయులు నలుగురు, అయిదు గురు నిమిత్తులు ఉన్నారు కదా వారు కూడా నిల్చోండి. బాప్‌దాదాకి అయితే అందరూ శక్తిశాలి మూర్తులుగా కనిపిస్తున్నారు. చాలా మంచి మూర్తులు. 15 రోజుల్లో చేసి చూపిస్తాం అని మీరందరు భావిస్తున్నారు కదా! కాగలరా? చెప్పండి. అవుతుందా? (పూర్తిగా పురుషార్థం చేస్తాం) మిగతావారు చెప్పండి, కాగలరా? (అడ్మిన్‌స్ట్రేషన్ వర్గం వారు క్రోధముక్తులు అవుతాం అని ప్లాన్ తయారుచేశారు) వారి గురించి ఎంక్వైయిరీ చేస్తున్నారా? అక్కయ్యలైన మీరు (టీచర్స్‌తో) 15 రోజుల్లో ఎంక్వైయిరీ చేసి ఫలితం చెప్పండి! విదేశీయులు అలాగే అని అంటున్నారు. మీరు ఏమని భావిస్తున్నారు? అవుతుందా? భారతవాసీయులు చెప్పండి, కాగలరా? మీ అందరి ముఖాలను చూసి బాప్‌దాదాకి ఫలితం బావుంది అని అనిపిస్తుంది. కానీ ఈ 15 రోజులు కూడా ధ్యాస పెట్టుకునే పురుషార్థం చేస్తే ఈ అభ్యాసం మున్ముందు కూడా పనికి వస్తుంది. ఏదొక గుణం యొక్క లేదా ఏదొక శక్తి రూపం యొక్క లక్ష్యం కొరకు మీటింగ్ పెట్టుకోవాలి. ఈ విషయంలో బాప్‌దాదా నెంబరు ఇస్తారు. బాప్‌దాదా అయితే చూస్తూనే ఉంటారు. స్వ సేవలో ఎవరెవరు నెంబర్‌వన్ వర్గం అని. ఎందుకంటే 2. బాప్‌దాదా చూశారు, ప్లాన్స్ చాలా బాగా తయారవుతున్నాయి కానీ సేవ మరియు స్వ ఉన్నతి రెండూ వెనువెంట లేకపోతే సేవాప్లాన్స్‌లో రావాల్సిన సఫలత రాదు. అందువలన సమయం యొక్క సమీపతను ఎదురుగా చూస్తూ సేవ మరియు స్వ ఉన్నతి రెండింటినీ కంబైండ్‌గా ఉంచండి. కేవలం స్వ ఉన్నతియే కాదు, సేవ కూడా కావాలి కానీ స్వఉన్నతి యొక్క స్థితిలో సేవలో సఫలత అధికం అవుతుంది. సేవలో లేదా స్వ ఉన్నతిలో సఫలతకి గుర్తు – స్వయంతో స్వయం సంతుష్టం మరియు ఎవరికైతే సేవ చేస్తున్నారో వారికి కూడా సేవ ద్వారా సంతుష్టత యొక్క అనుభవం అవుతుంది. ఒకవేళ స్వయానికి లేదా ఎవరిసేవకి నిమిత్తం అవుతున్నారో వారికి సంతుష్టత యొక్క అనుభవం అవ్వటం లేదు అంటే సఫలత తక్కువ వస్తుంది మరియు శ్రమ ఎక్కువ చేయవలసి వస్తుంది. 3. సేవలో లేదా స్వ ఉన్నతిలో సహజంగా సఫలతను పొందే స్వర్ణిమ తాళంచెవి ఏమిటో మీకు తెలుసా? అనుభవం అయితే అందరికీ ఉంది కదా! ఆ స్వర్ణిమ తాళంచెవి – నడవడిక, ముఖం, సంబంధ సంపర్కాలలో నిమిత్తభావం, నిర్మాన భావం, నిర్మల మాట ఉండాలి. బ్రహ్మాబాబా, మమ్మాలను చూశారు కదా! ఇప్పుడు అక్కడక్కడ సేవ యొక్క సఫలతలో శాతం వస్తుంది దానికి కారణం ఏమిటి? ఎంతగా కావాలనుకుంటున్నారో అంతగా, ఎంత చేస్తున్నారో అంత, ఎంత ప్లాన్ తయారు చేస్తున్నారో అంతగా సఫలత రాకుండా శాతం ఎందుకు వస్తుంది? 4. బాప్‌దాదా మెజారిటీలో చూసిన కారణం ఏమిటంటే సఫలతలో లోటు రావడానికి కారణం ఒక మాట, అది ఏమిటి? " నేను " అనే మాట. నేను అనే మాట మూడు రకాలుగా ఉపయోగపడుతుంది. దేహి అభిమాని స్థితిలో కూడా "నేను ఆత్మను" అని. నేను అనే మాట వస్తుంది. దేహాభిమానంలో కూడా నేను అనే మాట వస్తుంది. అంటే నేను ఏదైతే చెప్తున్నానో, చేస్తానో అది సరైనది, నేను బుద్ధిమంతుడిని ..... ఇలా హద్దులో కూడా నేను అనే మాట వస్తుంది.

Created by Universal Document Converter

మూడవది – మనస్సు బలహీనం అయినప్పుడు కూడా నేను అనే మాట వస్తుంది. నేను ఇది చేయలేను, నాలో ధైర్యం లేదు, నేను ఇది వినలేను, నేను వీటిని ఇముద్చుకోలేను.... ఇలా మూడు రకాలుగా నేను అనే మాటను బాప్‌దాదా వింటూ ఉంటారు. బ్రహ్మాబాబా, మమ్మా మొదటి నెంబరు తీసుకున్నారు వారి విశేషత ఏమిటంటే వ్యతిరేకమైన నేను అనే భావం కూడా లేకుండా (అభావం) అవిధ్యాగా ఉన్నారు. నేను సలహా ఇస్తున్నాను, నేను సత్యం...ఇలా బ్రహ్మాబాబా ఎప్పుడూ అనలేదు. బాబా, బాబా......బాబా చేయిస్తున్నారు. నేను చేయటం లేదు అనేవారు. నేను తెలివైనవాడిని కాదు, పిల్లలు తెలివైనవారు అనేవారు. జగదాంబ యొక్క స్లోగన్ కూడా జ్ఞాపకం ఉందా, పాత వారికి జ్ఞాపకం ఉండి ఉంటుంది. జగదాంబ అనేవారు – యజమాని ఆజ్ఞ నన్ను నడిపిస్తుంది, నేను నడవటం లేదు నడిపించే బాబా నడిపిస్తున్నారు. చేయించే బాబా చేయిస్తున్నారు. కనుక ముందుగా అందరూ మీలో ఉన్న అభిమానం లేదా అవమానం యొక్క నేను అనే దానిని సమాప్తి చేసుకుని ముందుకి వెళ్ళండి. స్వతహాగా ప్రతీ విషయంలో బాబా, బాబా, అని రావాలి. స్వతహాగా రావాలి ఎందుకంటే బాబా సమానంగా తయారవ్వాలి అనే సంకల్పం అందరూ తీసుకునే ఉన్నారు కదా! కనుక సమానంగా అయ్యేటందుకు కేవలం ఈ ఒక్క సూక్ష్మ నేను అనే భావాన్ని కాల్చేయండి. మంచిది, క్రోధంలోకి రారు కదా! క్రోధం ఎందువలన వస్తుంది? నేను అనే భావం వలన వస్తుంది.

హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. అందుకే వచ్చారు కదా! అయితే హోలీలో మొదట ఏమి చేస్తారు? కాలుస్తారు. వాస్తవానికి చాలా మంచివారు, మంచి యోగ్యులు, బాబా యొక్క ఆశాదీపాలు కేవలం ఈ చిన్న నేను అనేది తొలగించుకుంటే సరిపోతుంది. రెండు రకాలైన నేను (దేహాభిమానం, బలహీనత) అనే బావాన్ని తొలగించుకుని ఒక నేను (ఆత్మాభిమానం) అనే భావాన్ని ఉంచుకోండి. ఎందుకు? 3. బాప్‌దాదా చూస్తున్నారు. మీ యొక్క అనేక సోదరీ సోదరులు, బ్రాహ్మణలు కాదు. అజ్ఞానీ ఆత్మలు తమ జీవితంలో ధైర్యాన్ని కోల్పోయారు. ఇప్పుడు వారికి ధైర్యం యొక్క రెక్కలు ఇవ్వవలసి ఉంటుంది. పూర్తిగా నిస్సహాయులుగా అయిపోయారు, నిరాశావాదులుగా అయిపోయారు. కనుక ఓ దయాహృదయులూ! కృపాళువులూ! విశ్వాత్మల యొక్క ఇష్ట దేవతలూ! మీ శుభ భావన, దయా భావన, ఆత్మిక భావన ద్వారా వారి భావనను పూర్తి చేయండి. వారి దు:ఖం, అశాంతి యొక్క తరంగాలు మీకు రావటం లేదా? మీరు నిమిత్త ఆత్మలు, పూర్వీకులు, పూజ్యులు, వృక్షానికి ఆధారమూర్తులు. మా రక్షకులు ఎక్కడికి వెళ్ళిపోయారు అంటూ అందరూ మిమ్మల్ని వెతుకుతున్నారు. బాబాకి అయితే చాలా పిలుపులు వినిపిస్తున్నాయి. ఇప్పుడు స్వ ఉన్నతి ద్వారా భిన్న – భిన్న శక్తులను ఇవ్వండి. ధైర్యం అనే రెక్కలు ఇవ్వండి. దృష్టియే మీ పిచికారి కనుక మీ దృష్టి ద్వారా సుఖం, శాంతి ప్రేమ, ఆనందం యొక్క రంగు అంటించండి. మీరయితే పరమాత్మ సాంగత్యం యొక్క రంగులోకి వచ్చేశారు. కనుక ఇతరాత్మలకు కూడా కొంచెం ఆధ్యాత్మిక రంగు యొక్క అనుభవం చేయించండి. పరమాత్మ యొక్క మంగళ కలయికను అనుభవం చేయించండి. భ్రమించే ఆత్మలకు గమ్యం యొక్క మార్గం చూపించండి.

స్వ ఉన్నతి కొరకు ప్లాన్ తయారుచేసుకుంటారు కదా! దీనిలో స్వయానికి స్వయం పరిశీలకులుగా అయ్యి సూక్ష్మమైన నేను అనే భావం రావటం లేదు కదా పరిశీలించుకోండి. ఎందుకంటే ఈరోజు హోలీ జరుపుకునే టందుకు వచ్చారు కదా! 4. కనుక బాప్‌దాదా మీకు ఇచ్చి

Created by Universal Document Converter

సంకల్పం ఏమిటంటే దేహాభిమానం, అవమానం అనగా మనస్సుని బలహీనం చేసుకునే నేను అనే భావాలను కాల్చే వెళ్ళాలి. వెంట తీసుకువెళ్ళకూడదు. ఏదొకటి కాలుస్తారు కదా! అగ్నితో కాలుస్తారా ఏమిటి? జ్వాలాముఖి యోగాగ్నిని వెలిగించండి. వెలిగించటం వస్తుందా? జ్వాలాముఖి యోగం వస్తుందా? లేక సాధారణ యోగం వస్తుందా? జ్వాలాముఖి అవ్వండి. లైట్, మైట్‌హౌస్ అవ్వండి. ఇష్టమేనా?దయచేసి ధ్యాస పెట్టండి. నేను అనే భావాన్ని కాల్చేయండి. బాప్‌దాదా నేను – నేను అనే పాట వినవలసి వస్తే స్విచ్ ఆఫ్ చేసేస్తారు. ఓహో! ఓహో అనే పాటలు పాడితే ధ్వని పెంచుతారు. ఎందుకంటే నేను – నేను అనే దానిలో పెనుగులాట ఎక్కువ ఉంటుంది. ఇది కాదు, అది కాదు. ఇలా కాదు, అలా కాదు అని లాగుతూ ఉంటారు. పెనుగులాడటం వలన మోహం ఎక్కువ ఉంటుంది.

కనుక తగుల్పాటు, మోహం, వ్యతిరేక స్వభావం వీటి నుండి ముక్తులవ్వాలి. వాస్తవానికి స్వభావం అనే మాట చాలా మంచిది. స్వభావం అంటే స్వయం యొక్క భావం కానీ దానిని వ్యతిరేకం చేసేశారు. విషయాలలో పట్టుదలగా లాగకండి. మీ వైపుకి ఎవరినీ లాగకండి. అది కూడా చాలా అలజడి చేస్తుంది. ఎవరు ఎంతగా మీకు చెప్పినా కానీ మీ వైపుకి ఎవరినీ లాగకండి. విషయాలను లాగకండి. మీ వైపుకి లాగకండి. బాబా, బాబా మరియు బాబా. ఇష్టమేనా? నేను అనే భావాన్ని ఇక్కడే వదిలేసి వెళ్ళాలి, వెంట తీసుకువెళ్ళకూడదు. లేకపోతే రైలులో బరువు అయిపోతుంది. మీ పాట ఉంది కదా – నేను బాబా వాడిని, బాబా నా వాడు అని. కనుక ఒక నేను అనే భావాన్ని ఉంచుకోండి. మిగిలిన రెండింటినీ సమాప్తి చేయండి. హోలీ అయిపోయిందా? కాల్చేశారా? సంకల్పంలో కాల్చేశారు. ఇప్పుడు సంకల్పం చేస్తారు. సంకల్పం చేశారా? చేతులెత్తండి. చేసేశారా లేక కొంచెం కొంచెం ఉందా? కొంచెం ఉండవచ్చు అని అవకాశం ఇవ్వమంటారా? కొంచెం కొంచెం కావాలనుకునేవారు చేతులెత్తండి. కొంచెం అయితే ఉంటుంది కదా, ఉండదా? అయితే మీరు చాలా బలశాలులు. సంతోషంతో నాట్యం చేయండి, పాడండి. వ్యతిరేక పట్టుదలతో లాగులాటలో ఉండకండి. మంచిది. ఈ రోజు హోలీ కదా, అందువలన బాప్‌దాదా కూడా కాల్చమని చెప్తున్నారు.

**నలువైపుల ఉన్న పవిత్రమైన మరియు ఉన్నతమైన పిల్లలకు, విశ్వకళ్యాణకారి విశేషాత్మలకు, పూర్వీకులు, పూజ్యులైన ఆత్మలకు, బాబా యొక్కహృదయ సింహాసనాధికారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మనస్సు యొక్క ఆశీర్వాదాల సహితంగా మనస్సు యొక్క ప్రేమ పూర్వక నమస్తే.**

ప్రశ్నలు

1. స్వ ఉన్నతి కొరకు ఏవిధంగా ప్లాన్ తయారు చేసుకోవాలి?
2. స్వ ఉన్నతి మరియు సేవలో సమానత లేకపోతే వచ్చే నష్టం ఏమిటి?
3. స్వ ఉన్నతి మరియు సేవలో సహజ సఫలతకి సాధనం ఏమిటి?
4. సేవా సఫలతలో లోటు రావడానికి కారణం ఏమిటి?
5. హోలీ రోజున బాప్‌దాదా తన పిల్లలకు ఇచ్చిన సంకల్పం ఏమిటి?

Created by Universal Document Converter

# విశ్వంలోని ఆత్మలను దుఃఖం నుండి విడిపించేటందుకు మనసాసేవను పెంచండి, సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వండి ...... 28-3-2006

ఈరోజు సర్వఖజానాలకు యజమాని అయిన బాప్‌దాదా తన యొక్క నలువైపుల ఉన్న సర్వఖజానాలతో సంపన్న పిల్లలను చూస్తున్నారు. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను సర్వఖజానాలకు యజమానిగా తయారుచేసారు. ఇచ్చేవారు ఒకరే మరియు సర్వులకు ఒకేవిధంగా సర్వఖజానాలను ఇచ్చారు. కొందరికి తక్కువ, కొందరికి ఎక్కువ ఇవ్వలేదు. ఎందువలన? ఎందుకంటే తండ్రి తరగని ఖజానాకి యజమాని. బేహద్ ఖజానా అందువలన ప్రతి ఒక్క బిడ్డ తరగని ఖజానాకి యజమాని. బాప్‌దాదా పిల్లలందరికీ ఒకేవిధంగా మరియు ఒకేలా సమానంగా ఇచ్చారు. కానీ ధారణ చేసేవారిలో కొందరు సర్వ ఖజానాలను ధారణ చేసేవారు మరికొందరు శక్తిననుసరించి ధారణ చేసేవారు. కొందరు నెంబర్‌వన్ మరికొందరు నెంబర్‌వారీ. ఎవరు ఎంత ధారణ చేసారో అంతగా వారి ముఖం ద్వారా నయనాల ద్వారా ఆ ఖజానాల యొక్క నషా స్పష్టంగా కనిపిస్తుంది. ఖజానాలతో నిండిన ఆత్మ ముఖం ద్వారా, నయనాల ద్వారా నిండుగా కనిపిస్తుంది. స్థూలఖజానా పొందిన ఆత్మ యొక్క నడవడిక ద్వారా, ముఖం ద్వారా తెలుస్తుంది కదా! అదేవిధంగా ఈ అవినాశి ఖజానాల యొక్క నషా మరియు సంతోషం స్పష్టంగా కనిపిస్తుంది. సంపన్నత యొక్క నషా నిశ్చింతాచక్రవర్తిగా తయారుచేస్తుంది. ఎక్కడైతే ఈశ్వరీయ నషా ఉంటుందో అక్కడ చింత ఉండదు. నిశ్చింతా చక్రవర్తులుగా అవుతారు. మీరందరు కూడా ఈశ్వరీయ ఖజానాలతో సంపన్నమైన నిశ్చింతా చక్రవర్తులే కదా? ఏదైనా చింత ఉందా? ఉందా చింత? ఏమౌతుందో, ఎలా అవుతుందో అనే చింత కూడా లేదు కదా! త్రికాలదర్శిస్థితిలో స్థితులైన వారికి తెలుసు - ఏది జరుగుతుందో అదంతా మంచిది మరియు ఏది జరగబోతుందో అది ఇంకా మంచిది అని. ఎందుకు? సర్వశక్తివంతుడైన బాబా తోడుగా ఉండేవారు. ప్రతి ఒక్కరికీ నషా మరియు గర్వంగా ఉంది కదా! బాప్‌దాదా సదా మా హృదయంలో ఉంటారు మరియు మేము సదా బాబా హృదయసింహాసనంపై ఉంటాము అని. ఇలా నషా ఉంది కదా? ఎవరైతే హృదయ సింహాసనాధికారులుగా ఉంటారో వారికి సంకల్పం లోనే కాదు, స్వప్నంలో కూడా దు:ఖం యొక్క అల రాలేదు. ఎందువలన? సర్వఖజానాలతో సంపన్నులు. నిండుగా ఉన్న వస్తువు చలించదు కదా!

బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క సంపన్నతను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి జమాఖాతాను పరిశీలించారు. ఖజానాలైతే తరగని ఖజానాలు లభించాయి కానీ లభించిన ఖజానాలను కార్యంలో ఉపయోగిస్తూ సమాప్తి చేసుకున్నారా? లేక కార్యంలో ఉపయోగిస్తూ కూడా మరియు పెంచుకున్నారా? ప్రతి ఒక్కరి ఖాతా ఎంత శాతంలో జమ అయ్యింది? ఎందుకంటే ఈ ఖజానాలు కేవలం ఈ సమయం వరకే కాదు. ఈ ఖజానాలు భవిష్యత్తులో కూడా వెంట వస్తాయి. జమ అయినదే వెంట వస్తుంది కనుక ఎంత శాతం జమ అయ్యింది? అని చూసారు. ఏమి చూసి ఉంటారు? సేవ అయితే పిల్లలందరు యోగం మరియు శక్తిననుసరించి చేస్తున్నారు కానీ సేవ ద్వారా లభించే ఫలం యొక్క జమలో తేడా ఉంది. కొంతమంది పిల్లల యొక్క జమాఖాతా

Created by Universal Document Converter

చూసారు, చాలా సేవ చేస్తున్నారు కానీ సేవ చేసినదానికి ఫలం జమ అయ్యిందా లేదా అనేదాని యొక్క గుర్తు ఏమిటి? 1. మనస్సు ద్వారా, వాచా ద్వారా, కర్మణా ద్వారా మూడింటికీ 100 శాతం మార్కులు ఉంటాయి. మూడింటిలో 100 మార్కులు ఉంటాయి. సేవ చేసారు కానీ సేవ చేసే సమయంలో లేదా సేవ తర్వాత స్వయం యొక్క మనస్సులో సంతుష్టత మరియు వెనువెంట ఎవరికి సేవ చేసారో వారు మరియు సేవలో సహయోగులైన వారికి లేదా సేవ చేసేవారిని చూసిన వారికి, విన్నవారికి కూడా సంతుష్టత ఉంటే జమ అయినట్లు, అనగా స్వయం యొక్క సంతుష్టత, సర్వుల యొక్క సంతుష్టత లేకపోతే తక్కువ శాతం జమ అవుతుంది.

యదార్ధసేవ యొక్క విధి గురించి ఇంతకు ముందు కూడా చెప్పాను, 2. మూడు విషయాలు విధిపూర్వకంగా ఉంటే జమ అవుతుంది. చెప్పాను కదా - అవి 1. నిమిత్త భావం 2. నిర్మాణ భావన 3. నిర్మల స్వభావము, నిర్మల మాట. భావము, భావన మరియు స్వభావము, మాట. ఈ మూడింటిలో ఏ ఒకటి లోపంగా ఉన్నా ఒకటి ఉండి రెండు లేకపోయినా లేక రెండు ఉండి ఒకటి లేకపోయినా కానీ ఆ బలహీనత జమాశాతాన్ని తగ్గించేస్తుంది. కనుక నాలుగు సబ్జక్టులలో మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి - నాలుగు సబ్జక్టులలో మా జమాఖాతా ఎలా ఉంది అని. ఎందుకు? బాప్‌దాదా చూసారు - కొందరికి నాలుగు విషయాలు అనగా భావము, భావన ..... దాన్ని అనుసరించి చూస్తే కొంతమంది పిల్లల యొక్క సేవాసమాచారం చాలా ఉంది కానీ జమాఖాతా తక్కువ ఉంది. 3. ప్రతి ఖజానా గురించి పరిశీలించుకోండి - జ్ఞానఖజానా అనగా ఏ సంకల్పం మరియు కర్మ చేసినా కానీ అది జ్ఞానయుక్తంగా అయ్యి చేసానా? సాధారణత లేదు కదా? అదేవిధంగా యోగం అనగా సర్వశక్తుల ఖజానా నిండుగా ఉందా? ప్రతి రోజు యొక్క దినచర్యలో సమయప్రమాణంగా ఏ శక్తి అవసరమో ఆ సమయంలో ఆ శక్తి మీ అదుపులో ఉందా? మాస్టర్ సర్వశక్తివంతులు అంటేనే యజమానులు. సమయం గడిచిపోయిన తర్వాత శక్తి గురించి ఆలోచిస్తూ ఉండే విధంగా ఉండకూడదు. ఒకవేళ సమయాను సారంగా, ఆజ్ఞానుసారంగా శక్తి ప్రత్యక్షం కావటం లేదు అంటే ఒక శక్తిని అయినా ఆజ్ఞానుసారం నడిపించలేకపోతే నిర్విఘ్నరాజ్యాధికారిగా ఏవిధంగా అవుతారు? శక్తుల ఖజానా ఎంత జమ అయ్యింది? ఎవరైతే సమయాను సారంగా కార్యంలో ఉపయోగిస్తారో వారికి జమ అవుతుంది. పరిశీలించు కుంటూ వెళ్తున్నారా నా ఖాతా ఏవిధంగా ఉంది? అని. ఎందుకంటే బాప్‌దాదాకి పిల్లలందరి పట్ల అతిప్రేమ ఉంది. అందువలన పిల్లలందరి యొక్క జమాఖాతా నిండుగా ఉండాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. అదేవిధంగా ధారణకి గుర్తు ఏమిటంటే ప్రతి కర్మ గుణసంపన్నంగా ఉంటుంది. ఏ సమయంలో ఏ గుణం అవసరం ఉంటుందో ఆ గుణం నడవడిక మరియు ముఖంలో ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఒకవేళ ఒక గుణం అయినా లోటుగా ఉంటే అంటే కర్మ చేసే సమయంలో సరళత, మధురత అవసరం అయితే మాట మరియు కర్మలో సరళత మరియు మధురతకి బదులు కొంచెం ఆవేశము లేదా అలసట కారణంగా మాటలో మధురత, ముఖంలో మధురత లేకుండా సీరియస్‌గా ఉంటే గుణసంపన్నము అని అనరు కదా! ఎటువంటి పరిస్థితి అయినా కానీ మన గుణాలు ఏవైతే ఉన్నాయో ఆ గుణాలు ప్రత్యక్షం అవ్వాలి. ఇప్పుడు క్లుప్తంగా వినిపిస్తున్నాను. అదేవిధంగా సేవ - సేవలో సేవాధారి యొక్క అన్నింటికంటే మంచి గుర్తు ఏమిటంటే - స్వయం కూడా సదా తేలికగా, ప్రకాశంగా మరియు సంతోషంగా కనిపించాలి. సేవకి ఫలం - సంతోషం. ఒకవేళ

Created by Universal Document Converter

సేవ చేస్తూ సంతోషం మాయం అయిపోతుంది అంటే సేవాఖాతా జమ అవ్వదు. సేవ చేసారు, సమయం ఉపయోగించారు, శ్రమ చేసారు కనుక కొంచెం శాతం జమ అవుతుంది. వ్యర్థమైతే అవ్వదు కానీ ఎంత శాతంలో జమ అవ్వాలో అంత శాతంలో జమ అవ్వదు. అదేవిధంగా సంబంధ, సంపర్కాలకు గుర్తు - ఆశీర్వాదాల యొక్క ప్రాప్తి లభించాలి. ఎవరి యొక్క సంబంధ, సంపర్కాలలోకి వచ్చినా కానీ వారి మనస్సు నుండి మీకు ఆశీర్వాదాలు లభించాలి - చాలా మంచివారు అని. పైపైకి కాదు. మనస్సుతో ఆశీర్వాదాలు రావాలి. ఆశీర్వాదాలు సహజ పురుషార్థానికి సాధనం. 4. ఉపన్యాసం చెప్పలేరు, మనసాసేవ కూడా శక్తివంతంగా చేయలేరు, క్రొత్త క్రొత్త ప్లాన్స్ కూడా వేయలేరు అయినా ఫర్వాలేదు. అన్నింటికంటే సహజపురుషార్థం యొక్క సాధనం - ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి. కొంతమంది పిల్లల యొక్క సంకల్పాలు బాప్‌దాదా గ్రహిస్తున్నారు - కొంతమంది పిల్లలు సమయాను సారంగా, పరిస్థితులు అనుసరించి అంటున్నారు - ఒకవేళ ఎవరైనా చెడుపనులు చేస్తే వారికి ఆశీర్వాదాలు ఎలా ఇస్తాము? వారిపై కోపం వస్తుంది కదా ఆశీర్వాదాలు ఎలా ఇస్తాం అని అనుకుంటున్నారు. క్రోధం యొక్క పిల్లలు చాలా మంది ఉన్నారు. వారు చెడుపని చేసారు, వారు చెడ్డవారు, అది చెడు అని మీరు సరిగ్గానే అర్థం చేసుకున్నారు, మంచిదే, మంచి నిర్ణయం చేసారు, బాగా అర్థం చేసుకున్నారు కానీ అర్థం చేసుకోవటం ఒక విషయం, ఆ చెడుపనిని, ఆ విషయాలను మీ మనస్సులో నింపుకోవటం మరొక విషయం. అర్థం చేసుకోవటం మరియు నింపుకోవటం రెండింటిలో తేడా ఉంది. ఒకవేళ మీరు తెలివైనవారైతే ఆ చెడు విషయాలను మీ దగ్గర ఉంచు కుంటారా? వారు చెడ్డవారు, వాటిని మీ మనస్సులో నింపుకున్నారు అంటే మీరు చెడువస్తువుని మీ దగ్గర పెట్టుకున్నట్లు. అర్థంచేసుకోవటం వేరే విషయం, స్వయంలో నింపుకోవటం వేరే విషయం. తెలివైన వారిగా అవ్వటం మంచిదే అవ్వండి, కానీ మీలో నింపుకోకండి. వీరు ఇలాంటివారు అనుకున్నారు అంటే నింపుకున్నట్లే. అలా భావించి వ్యవహారంలోకి రావటం తెలివి కాదు. కనుక బాప్‌దాదా పరిశీలించారు.

ఇప్పుడు సమయం సమీపంగా రావటం కాదు, మీరు తీసుకురావాలి. కొంతమంది అడుగుతున్నారు - కొంచెం సైగ ఇవ్వండి 10 సంవత్సరాలు పడుతుందా? 20 సంవత్సరాలు పడుతుందా? ఎంత సమయం పడుతుంది అని. అయితే బాప్‌దాదా పిల్లలని ప్రశ్నిస్తున్నారు - బాబానైతే చాలా ప్రశ్నలు అడుగుతారు. ఈరోజు బాబా మిమ్మల్ని అడుగుతున్నారు. సమయాన్ని సమీపంగా తీసుకువచ్చేవారు ఎవరు? డ్రామాయే కానీ నిమిత్తులు ఎవరు? ఎవరి కొరకు ఆగి ఉంది ఉదయం ...... అనే పాట ఉంది కదా! ఉంది కదా పాట! ఉదయాన్ని తీసుకువచ్చేవారు ఎవరు? వినాశనకారులు వినాశనం చేయాలి, చేయాలి అని తపిస్తున్నారు కానీ నవనిర్మాణం చేసేవారు అంత రెడీగా ఉన్నారా? పాతది సమాప్తి అయిపోయిన తర్వాత నవనిర్మాణం జరగకపోతే ఏమౌతుంది? అందువలన బాప్‌దాదా ఇప్పుడు తండ్రి రూపానికి బదులు టీచర్ రూపాన్ని ధరించారు. హోమ్‌వర్క్ ఇచ్చారు కదా! హోమ్‌వర్క్ ఎవరిస్తారు? టీచర్ ఇస్తారు. ఇక చివరిది సద్గురువు పాత్ర. కనుక మిమ్మల్ని మీరు అడగండి - సంపన్న మరియు సంపూర్ణస్థితి ఎంతవరకు తయారయ్యింది? అని. ధ్వనికి అతీతం అవ్వటం మరియు ధ్వనిలోకి రావటం రెండు సమానంగా ఉన్నాయా? ధ్వనిలోకి ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎంత సహజంగా రాగలుగుతున్నారో అదేవిధంగా ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎలా కావాలంటే అలా ధ్వనికి అతీతం కాగలుగుతున్నారా? సెకనులో

Created by Universal Document Converter

ధ్వనిలోకి రావాలి, సెకనులో ధ్వనికి అతీతం అయిపోవాలి అంత అభ్యాసం ఉందా? శరీరం ద్వారా ఎప్పుడు కావాలంటే, ఎక్కడికి కావాలంటే అక్కడికి వచ్చి వెళ్ళగలుగుతున్నారు కదా? అదేవిధంగా మనస్సు, బుద్ధి ద్వారా ఎప్పుడు కావాలంటే, ఎక్కడికి కావాలంటే అక్కడికి వచ్చి వెళ్ళగలుగుతున్నారా? 5. ఎందుకంటే అంతిమంలో పాస్‌మార్కులు ఎవరికి లభిస్తాయి అంటే ఎవరైతే సెకనులో ఏవిధంగా కావాలంటే ఎలా కావాలంటే, ఏ ఆజ్ఞ ఇస్తే అలా సెకనులో స్థితులవ్వటంలో సఫలీకృతులు అవ్వాలి. సహజంగా ఉండాలి, సమయం తక్కువ పట్టాలి అని విజ్ఞానం వారు కూడా ప్రయత్నిస్తున్నారు అటువంటి స్థితి ఉందా? నిమిషాల వరకు వచ్చారా? సెకనుల వరకు వచ్చారా? ఎక్కడి వరకు వచ్చారు? లైట్‌హౌస్, మైట్‌హౌస్ స్విచ్ ఆన్ చేసిన సెకనులోనే ప్రకాశాన్ని వ్యాపిస్తుంది అదేవిధంగా మీరు కూడా సెకనులో లైట్‌హౌస్‌గా అయ్యి నలువైపుల ప్రకాశాన్ని వ్యాపింపచేయగలుగుతున్నారా? స్థూలమైన కన్ను ఒక స్థానంలో ఉంటూ దూరం వరకు చూడగలుగుతుంది కదా! తన దృష్టిని వ్యాపింపచేస్తుంది కదా? అదేవిధంగా మీరు మూడవనేత్రం ద్వారా ఒకేస్థానంలో కూర్చుని వరదాత, విధాత అయ్యి దృష్టి ద్వారా అద్భుతం చేయగలుగుతున్నారా? అన్ని విషయాలలో మిమ్మల్ని మీరు పరిశీలించు కోగలుగుతున్నారా? మూడవనేత్రం అంత శుభ్రంగా మరియు స్పష్టంగా ఉందా? అన్ని విషయాలకు కారణమనేది ఇంతకుముందు కూడా చెప్పాను. హద్దులోని నేను, నాది అనే తగుల్పాటు. నేను అనే విషయం గురించి స్పష్టంగా చేసాను కదా! హోమ్‌వర్క్ కూడా ఇచ్చాను. నేను అనే రెండు భావాలను సమాప్తి చేసి ఒక నేను అనే భావనను ఉంచుకోవాలి అని. అందరు ఈ హోమ్‌వర్క్ చేసారా? ఈ హోమ్‌వర్క్ చేయటంలో సఫలులు అయినవారు చేతులెత్తండి? సఫలులు అయ్యారు, బాప్‌దాదా అందరినీ చేసారు. ఇలా ధైర్యం పెట్టుకోండి, భయపడకండి. మంచిది. శుభాకాంక్షలు లభిస్తాయి. చాలా కొద్దిమంది ఉన్నారు. చేస్తే చేతులెత్తండి. టి.వీలో చేతులు చూపించండి. వెనుకకి కూడా చూపించండి. చాలా కొద్దిమంది చేతులు ఎత్తారు. ఇప్పుడేమి చేయాలి? అందరికీ తమ గురించి తమకే నవ్వు వస్తుంది.

మంచిది. రెండవ హోమ్‌వర్క్ ఏమిటంటే – క్రోధాన్ని వదలటం, ఇదైతే సహజమే కదా! క్రోధం ఎవరు వదిలారు? ఇన్ని రోజుల్లో క్రోధంలోకి రానివారు ఎవరు? (దీనిలో చాలా మంది చేతులెత్తారు) ఈ విషయంలో ఎక్కువమంది ఉన్నారు.

మీరందరు కోపంలోకి రాలేదా? మీ చుట్టుప్రక్కల ఉన్నవారిని అడుగుతాను. చాలా మంది ఉన్నారు. క్రోధంలోకి రాలేదా? సంకల్పంలో, మనస్సులో కూడా క్రోధం రాలేదా? అయినా కానీ శుభాకాంక్షలు. మనస్సులో వచ్చి, నోటి ద్వారా రాకపోయినా కానీ శుభాకాంక్షలు చాలా మంచిది. ఈ ఫలితం యొక్క లెక్కతో మీరే చూడండి, స్థాపనాకార్యం సంపన్నం అయ్యిందా? స్వయాన్ని సంపన్నంగా చేసుకోవాలి మరియు సర్వాత్మలకు ముక్తి యొక్క వారసత్వం ఇవ్వాలి. ఈ కార్యం సంపన్నం అయ్యిందా? స్వయాన్ని జీవన్ముక్తి స్వరూపులుగా తయారుచేసుకోవాలి మరియు సర్వాత్మలకు ముక్తి యొక్క వారసత్వాన్ని ఇవ్వాలి. స్థాపనాకారి ఆత్మల యొక్క శ్రేష్ఠకర్మ ఇదే. అందువలనే బాప్‌దాదా అడుగుతున్నారు – సర్వబంధనముక్తులుగా, జీవన్ముక్తిస్థితికి ఈ సంగమయుగంలోనే చేరుకోవాలా? లేక సత్యయుగంలో చేరుకోవాలా? సంగమయుగంలో సంపన్నం అవ్వాలా? లేక అక్కడ కూడా రాజయోగిగా చేసి నేర్చుకోవాలా? సంపన్నంగా అయితే

Created by Universal Document Converter

ఇక్కడే తయారవ్వాలి కదా? సంపూర్ణంగా కూడా ఇక్కడే తయారవ్వాలి. సంగమయుగం యొక్క సమయం కూడా అన్నింటికంటే పెద్ద ఖజానా. ఎవరి కొరకు ఉదయం ఆగి ఉంది, చెప్పండి.

బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? ఎందుకంటే పిల్లలే బాబా యొక్క ఆశాదీపాలు. మీ ఖాతాను బాగా పరిశీలించుకోండి. కొంతమంది పిల్లలు మజారామ్‌గా ఉండటం బాప్‌దాదా చూసారు. మజాలో నడుస్తున్నారు. ఏది జరిగితే అది మంచిది అనుకుంటున్నారు. ఇప్పుడు మజాగా ఉండండి, సత్యయుగంలో ఎవరు చూస్తారు, ఎవరికి తెలుసు అనుకుంటున్నారు. జమాఖాతాలో కూడా మజాలాల్‌గా, మజారామ్‌గా ఉంటున్నారు. ఇటువంటి పిల్లలను కూడా చూసారు. మజాగా ఉండండి అని ఇతరులకు కూడా చెప్తారు. తినండి, త్రాగండి, మజాగా ఉండండి అని అంటారు. కొంచెంలోనే రాజీ అయిపోయేవారైతే అలాగే రాజీ అయిపోండి అని బాబా కూడా అంటారు. వినాశీసాధనాల యొక్క మజా అల్పకాలికంగా ఉంటుంది. సదాకాలిక మజాను వదిలి అల్పకాలిక మజాలో ఉండాలనుకుంటుంటే బాప్‌దాదా ఏమంటారు? సైగ చేస్తారు, ఇంకా ఏమి చేస్తారు? వజ్రాల గని దగ్గరికి వెళ్ళి రెండు వజ్రాలు తీసుకుని సంతోషం అయిపోతే వారిని ఏమంటారు? కనుక ఆవిధంగా అవ్వకండి. అతీంద్రియసుఖం యొక్క మజా ఊయలలో ఊగండి. డ్రామాలో చూడండి! మాయ యొక్క పాత్ర కూడా విచిత్రమైనది. ఈ సమయంలోనే ఎటువంటి సాధనాలు వచ్చేసాయి అంటే అని ఆదిలో లేనేలేవు. సాధనాలు లేకుండా ఎవరైతే సేవ చేసారో వారు కూడా ఉదాహరణగా ఎదురుగా ఉన్నారు. అప్పుడు ఈ సాధనాలు ఉన్నాయా? కానీ సేవ ఎంతగా జరిగింది? క్వాలిటీ ఆత్మలు వచ్చారు కదా! ఆదిరత్నాలు తయారైపోయారు కదా? సాధనాలను ఉపయోగించుకోవటం తప్పు అనటంలేదు కానీ సాధనని మర్చిపోయి సాధనాలలో నిమగ్నం అయిపోవటం తప్పు అని బాప్‌దాదా అంటారు. సాధనాలు జీవితం యొక్క వృద్ధికళకు సాధనం కాదు. ఆధారం కాదు. ఆధారం సాధన. సాధనకు బదులు సాధనాలను ఆధారం చేసుకుంటే ఫలితం ఎలా ఉంటుంది? సాధనాలు వినాశి. వాటి ద్వారా ఫలితం ఎలా ఉంటుంది? సాధన అవినాశి దాని ద్వారా ఫలితం ఎలా ఉంటుంది? 6. బాప్‌దాదా పిల్లలను ప్రశ్నిస్తున్నారు – ఎప్పటికి ప్రతి ఒక్కరు స్వయాన్ని సంపన్నంగా, సంపూర్ణంగా తయారు చేసుకుంటారు? ఇతరులను చూడకండి. ఇతరులను చూస్తే సోమరితనం వచ్చేస్తుంది. ఇతరులు కూడా చేస్తున్నారు, నేను చేస్తే ఏంటి? అనుకుంటారు. ఇది సోమరితనం. స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకోవాలి. దీని కొరకు ఇప్పుడు ఎంత సమయం కావాలి? దీనికి కూడా లెక్క పెట్టుకుంటారా లేదా? సంఘటన కదా! ఆ సంఘటనలో కొన్ని విషయాలు వినవలసి ఉంటుంది, కొన్ని చూడవలసి ఉంటుంది ఇది బాబాకి కూడా తెలుసు, నడవడంలో కూడా కొన్ని విషయాలు ఎదురుగా వస్తాయి, ఈ విషయాలైతే వస్తాయి, విషయాలు సమాప్తి అయితే సంపన్నంగా అవుతాం అనుకుంటారు కానీ అలా జరగదు. ఎంత ముందుకి వెళ్తూ ఉంటారో అంత విషయాలు వస్తాయి కానీ రూపం మారుతుంది. అంతిమ పేపర్‌లో కూడా చూడండి చాలా విషయాలు వస్తాయి. ఆ విషయాలు కనిపించకూడదు, బాబా కనిపించాలి. బాబా ఏమి చెప్పారు అనేది చూస్కోవాలి కానీ విషయాలు ఏమి చెప్తున్నాయి, ఏమి చేస్తున్నాయి అని చూడకూడదు. బాబా ఏమి చెప్పారు? అని బాబాని అనుసరించాలి. విషయాలను అనుసరించాలా లేక తండ్రిని అనుసరించాలా? బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే వతనంలో స్విచ్ ఆన్ చేస్తే దేశంలో ఉన్న వారైనా, విదేశంలో ఉన్నవారైనా, గ్రామంలో ఉన్న వారైనా, మధ్య

Created by Universal Document Converter

పట్టణాలలో ఉన్న వారైనా అందరూ సంపన్న రూపంలో రాజా పిల్లలుగా కనిపించాలి. ఇప్పుడు బాబాకి ప్రతి ఒక్క బిడ్డపై ఇదే శ్రేష్ఠ ఆశ ఉంది. మీరందరు బాబా యొక్క ఆశాదీపాలుగా అవుతారా? అవుతారా? చేతులెత్తండి. అలాగే అన్నారు అని ఫైల్‌లో కాగితం పెట్టే విధంగా కాదు, ఫైనల్‌గా చెప్పాలి. అందరూ ఆశను పూర్తి చేస్తారా? మంచిది, శుభాకాంక్షలు. ఎవరైతే చేతులు ఎత్తలేదో వారు చేతులెత్తండి. ఎవరైనా ఉన్నారా? మంచిది, వీరికి సమయం కావాలా? ఒక సంవత్సరం కావాలా? తీవ్ర పురుషార్థం చేయండి. చేయవలసిందే, తయారవ్వలసిందే. చాలా మంది చేతులెత్తారు. బాబాకి అయితే సంతోషంగా ఉంది మరియు మనస్పూర్వక ఆశీర్వాదాలు ఇస్తున్నారు. ఇప్పుడు ప్రత్యక్షంగా చేసి చూపించాలి. తర్వాత బాప్‌దాదా వస్తారు. ఇప్పుడు టీచర్ అయ్యారు, తర్వాత ఇలా రారు. మధ్యలో కొంచెం సమయం ఉంది, మరలా బాబా మొదటిసారిగా వచ్చేటప్పటికి, మొదట విదేశీయులు కలుసుకుంటారు కనుక విదేశీయులు తయారైపోవాలి. తయారేనా? విదేశీయులు తయారైపోతారా? ఒకవేళ విదేశీయులు తయారవ్వకపోతే మొదటిసారి భారతవాసీయులు కలుసుకుంటారు. మొదట మధువనంవారు తయారవ్వాలి. ఎందుకంటే బాప్‌దాదా మధువనంలోనే రావాలి కదా! మరెక్కడికీ వెళ్ళరు. బాబాకి అయితే విదేశీయులపై నమ్మకం ఉంది, అలాగని భారతీయులపై లేదని కాదు కానీ మొదటి అవకాశం విదేశీయులది కనుక విదేశీయులు తయారయ్యి చూపిస్తారు. సరేనా? (జానకీ దాదీతో) ఇప్పుడు చెప్పండి, సాకారంలో మీరు నిమిత్తంగా కావాల్సి ఉంటుంది. ఇప్పుడు ఇంకా 5,6 నెలల సమయం ఉంది. సత్యమైన మనస్సుతో మేము తయారయ్యాం అని ఎవరైతే వ్రాస్తారో వారినే బాబా కలుసుకుంటారు. బాప్‌దాదా చూస్తారు, బాప్‌దాదాకి కూడా కనిపిస్తుంది, కొంచెం కల్తీ చేస్తారా? కనుక ఎవరైతే ఎవర్‌రెడీ అని వ్రాస్తారో వారినే కలుసుకుంటారు, ఇతరులను కలుసుకోరు. మధువనంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా కానీ. సరేనా? మధువనం వారు సరేనా? డబల్ విదేశీయులు ఎవరెడీ అవుతారు కదా! బాప్‌దాదా అందరి సంపన్న స్వరూపం చూస్తారు. ఎవరెడీ అవుతారా? సరేనా? చాలామంది చేతులెత్తారు. శుభాకాంక్షలు. అందరికీ ముందుగానే శుభాకాంక్షలు ఇస్తున్నారు. తర్వాత అందరికీ పరస్పరం శుభాకాంక్షలు ఇచ్చుకుంటారు – ఓహో సంపూర్ణులు ఓహో! ఓహో సంపన్నులు ఓహో!! ఎందుకంటే దు:ఖం బాగా పెరిగిపోతుంది, మీరు ఆ ధ్వని వినటం లేదు కదా! కానీ బాప్‌దాదా వింటున్నారు. బాగా ధైర్యహీనులుగా, బలహీనులుగా అయిపోయారు.

7. ఎలా అయితే విజ్ఞానం వారు తమ స్థానంలో ఉంటూ ఎక్కడికి తమ యంత్రాన్ని పంపాలంటే అక్కడికి పంపగలుగుతున్నారు. అలాగే మీరు కూడా మనసా సేవను పెంచుకోండి. వాచా సేవ అయితే చేయాలి కానీ మొత్తం విశ్వాత్మలకు వారసత్వం ఇవ్వాలి, దు:ఖాల నుండి విడిపించాలి. దీని కొరకు మీరు సంపన్నంగా అవ్వాలి. మరియు నలువైపుల మనసాసేవను వ్యాపింపచేయండి అప్పుడు విశ్వ కళ్యాణం జరుగుతుంది. మనసా సేవ చేస్తారా? ఎవరైతే మనసా సేవ చేస్తున్నాము, కొంచెం అయినా, చాలా అయినా చేస్తున్నాము మరియు చేయగలం అనేవారు చేతులెత్తండి. దీనిలో అయితే అందరూ ప్లాస్ అయిపోయారు. ఇంతమంది ఆత్మలు మనసాసేవ ద్వారా వాయుమండలాన్ని వ్యాపింపచేయగలిగితే గొప్ప విషయం ఏదీ కాదు. ఎంతగా మనసాసేవలో బిజీగా ఉంటారో అంతగా సమస్యల నుండి ముక్తులవుతారు. ఎందుకంటే మీ మనస్సు, బుద్ధి బిజీగా ఉంటాయి. ఫ్రీగా లేకపోతే మాయ ఎలా వస్తుంది? తిరిగి వెళ్ళిపోతుంది. సమస్యకి వచ్చే

Created by Universal Document Converter

ధైర్యం ఉండదు. కనుక మనసా సేవను పెంచండి. అర్థమైందా! మంచిది, ఇప్పుడు ఒక్క నిమిషం అందరూ లైట్, మైట్‌హౌస్ అయ్యి విశ్వంలో మీ యొక్క లైట్, మైట్‌ను వ్యాపింపచేయండి. మంచిది, ఇలాంటి అభ్యాసం సమయానుసారంగా కార్యం చేస్తూ కూడా చేయండి.

బాబా విన్నారు - లండన్‌లోని కార్యక్రమం గురించి టాఫిక్ మంచిగా పెట్టుకున్నారు. అందరికీ చెప్పండి (ఒక్క నిమిషం - ఒక్క నిమిషంలో శాంతి యొక్క అనుభవం, స్వ పరివర్తన యొక్క అనుభవం మరియు విశ్వం కొరకు) మంచి టాపిక్ పెట్టుకున్నారు మరియు ఈవిధమైన అభ్యాసం ఆ సమయంలో విదేశంలో ఉండే బ్రాహ్మణాత్మలు, భారతదేశంలో బ్రాహ్మణులు కూడా చేస్తారు కదా! (అన్ని చోట్ల విశ్వవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరగాలని ఆలోచన) మంచిది, ఈ అభ్యాసం తప్పనిసరి. ఒక నిమిషం అయినా కానీ నలువైపుల ఈ వాయుమండలం తయారైతే అందరికీ తెలుస్తుంది - బ్రహ్మాకుమారీలు ఏమి కోరుకుంటున్నారు, ఏమి చేస్తున్నారో! ఇది కూడా మంచిగా వ్యాపిస్తుంది. నలువైపుల వెనువెంట జరిగితే ఇది మంచి సేవాసాధనం. మంచిది. ఈరోజు సేవా అవకాశం ఎవరిది?

మహారాష్ట్ర, బొంబాయి మరియు ఆంధ్రప్రదేశ్ వారి అవకాశం - సేవా అవకాశం ఎవరిదో వారి కోసమే సగం క్లాస్ ఉంటుంది. మంచిది, మహారాష్ట్ర వారు సదా మహాన్‌స్థితిలో ఉండేవారు మరియు విశ్వంలో జీవితం యొక్క మహానతను ప్రత్యక్షం చేసేవారు. మంచిది. సంఖ్య కూడా ఎక్కువే కానీ ఇంత వరకు కూడా 9 లక్షల మంది పూర్తి అవ్వలేదు కదా! 9 లక్షలు పూర్తి అయ్యారా? అవ్వలేదా? మహారాష్ట్ర నుండి ఎంతమంది వచ్చారు? (5500 మంది వచ్చారు) మహారాష్ట్ర వారు ఎదురుగా కూర్చున్నారు కనుక కార్యం కూడా చేస్తారు కదా! ఇప్పుడు ఎంతమంది వచ్చారో అంతమంది మరలా సీజన్‌కి ఒక్కొక్కరు ఒక్కొక్కరిని తయారుచేసి తీసుకురావాలి. మంచిగా తయారుచేయాలి. ఎందుకంటే 6 నెలలు సమయం ఉంది. మీ నియమం ఒక సంవత్సరం ఉండాలి. కనుక ఒక సంవత్సరం సమానంగా 6 నెలలలో తయారుచేయాలి. 9 లక్షలు పూర్తి చేయాలి కదా! ప్రస్తుతం మొత్తం సంఖ్య ఎంతమంది? (8 లక్షల 12 వేలమంది) ఇక కొంతమందే కావాలి కనుక ఇలా చేయండి. ఇప్పుడు మీటింగ్ ఉంది కదా! ప్రతి జోన్ తమ, తమ జోన్ యొక్క లెక్కతో సంఖ్యను పంచుకోవాలి. మరలా బాప్‌దాదా వచ్చే సమయానికి బాప్‌దాదా సమక్షంలోకి రాకపోయినా కానీ తయారుచేసి జాబితా తీసుకు రావాలి. ఇది హోమ్‌వర్క్ సరేనా? జోన్‌వారు చెప్పండి. చేస్తారా? మంచిది, 9 లక్షలేనా పూర్తి చేయండి. కష్టవిషయమేమి కాదు. డబల్ విదేశీయులు లేదా భారతవాసీయులు 9 లక్షలు ఈసారికి పూర్తి చేసేయాలి. పూర్తి అయిపోవాలా? లేక తర్వాత అవ్వాలా? మధువనం వారు కూడా చేస్తారు. ఇరుగు పొరుగున సేవ చేస్తున్నారు కదా! అన్ని జోన్‌ల వారు తయారుచేయాలి. అందరు ఇక్కడ లేకపోయినా వింటారు కదా! మీటింగ్‌లో ఫైనల్ చేసుకోవాలి. బాప్‌దాదాకి ఇంతమంది సంఖ్యను చూసి సంతోషంగా ఉంది. (9 లక్షల మంది బ్రాహ్మణులు అవుతారు, కోట్లమందికి సందేశం ఇవ్వాలి కదా) ఆ కార్యక్రమం అయితే చేస్తున్నారు కదా! అది కూడా చేయాల్సిందే. ముందు స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకోవాలి వెనువెంట ఈ సేవ చేయాలి. చేతులెత్తారు కదా! తయారుచేస్తారు కదా? నెమ్మది నెమ్మదిగా నడిచే సమయం సమాప్తి అయిపోయింది. ఇప్పుడు ఎగరండి. ఎప్పుడు కావాలంటే, ఎక్కడ కావాలంటే అక్కడ సేవకి హాజరైపోండి. మంచిది. ఇప్పుడందరు తయారుచేసి వస్తారు కదా! ఎక్కువ మందిని కాదు,

Created by Universal Document Converter

ఒక్కొక్కరిని తయారు చేయండి, ఎక్కువ మందిని తయారుచేసినా శుభాకాంక్షలు. మంచిది. మహారాష్ట్ర వారు స్వయాన్ని సంపూర్ణంగా తయారుచేసుకునే స్వర్ణిమ అవకాశం తీసుకున్నారు ఎందుకంటే ఇక్కడ వాయుమండలం సహజంగానే అశరీరీగా అవ్వటంలో సహాయం చేస్తుంది. ఏ జోన్ అవకాశం తీసుకుంటే వారికి స్వర్ణిమప్రాప్తి లభిస్తుంది. కర్మణా యొక్క ఫలం మరియు వాయుమండలంలో స్థితి యొక్క ఫలం మంచిగా లభిస్తుంది. డబల్‌ఫలం యొక్కప్రాప్తి లభిస్తుంది. మంచిది. బాప్‌దాదాకి ప్రతి పిల్లవాడు ఒకరికంటే ఒకరు ప్రియమనిపిస్తారు. ఎటువంటి పిల్లలైనా కానీ పరమాత్మ ప్రేమకు పాత్రులౌతారు. ఈ పరమాత్మ యొక్క ప్రేమ కేవలం ఇప్పుడే లభిస్తుంది. అందరికీ బాప్‌దాదాపై 100 శాతం ప్రేమ ఉందా లేక తక్కువ ఉందా? 100 శాతం ప్రేమ ఉన్నవారు చేతులెత్తండి? 100 శాతం ప్రేమ ఉందా? ప్రేమలో బలిహారం అవ్వటం సహజం. శుభాకాంక్షలు. ప్రేమకు ఋజువు బలిహారం అవ్వటం. సుపుత్రులు కదా! ప్రత్యక్ష ఋజువు చూపించినవారే సుపుత్రులు. బాప్‌దాదాకి పిల్లల యొక్క ప్రేమ అయితే చేరుకుంటుంది కానీ శక్తిశాలిస్థితి తక్కువ చేరుకుంటుంది. ప్రేమలో బాప్‌దాదా కూడా మంచి శాతం చూసారు కానీ ఇప్పుడు శక్తిస్వరూపం, సంపన్న స్వరూపంలో అన్నింటికంటే ఎక్కువ మార్కులు తీసుకోవాలి. మహారాష్ట్ర నెంబర్‌వన్ అవుతుందా? అవుతుందా? మంచిది. చేసేవారే అర్జునులు అంటే నెంబర్‌వన్.

**నలువైపుల ఉన్న పిల్లల యొక్క పురుషార్థం మరియు ప్రేమ యొక్క సమాచారఉత్తరాలు బాప్‌దాదాకి అందాయి. బాప్‌దాదా పిల్లల యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు చూసి ఇది చేస్తాము, అది చేస్తాము అనే సమాచారం విని సంతోషిస్తున్నారు. ఇప్పుడు ఏదైతే ధైర్యం ఉత్సాహ, ఉల్లాసాలు పెట్టుకున్నారో వాటిపై మాటిమాటికి ధ్యాస పెట్టి ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. పిల్లలందరి పట్ల ఇవే బాప్‌దాదా మనస్సు యొక్క ఆశీర్వాదాలు. మరియు నలువైపుల ఉన్న సంకల్పం, మాట మరియు కర్మలో, సంబంధ, సంపర్కంలో సంపన్నంగా అయ్యే శ్రేష్ఠ ఆత్మలకు, సదా స్వదర్శనం చేసే స్వదర్శనచక్రధారి పిల్లలకు, సదా దృఢ సంకల్పం ద్వారా మాయాజీత్‌గా అయ్యి బాబా ముందు స్వయాన్ని ప్రత్యక్షం చేసుకునేవారికి మరియు విశ్వం ముందు బాబాని ప్రత్యక్షం చేసే పిల్లలకు, సర్వీస్‌బుల్, నాలెడ్జ్‌బుల్, సక్సెస్‌ఫుల్ అయిన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు మనస్పూర్వక కోటానుకోట్ల ఆశీర్వాదాలు నమస్తే, నమస్తే.**

దాదీలతో - మీ అందరి లక్ష్యం ఇదే కదా - త్వరత్వరగా ప్రత్యక్షత జరగాలి అని. అందువలన బాప్‌దాదా హోమ్‌వర్క్ ఇస్తున్నారు. సద్గురువు యొక్క పాత్ర నడిస్తే సమాప్తి అయిపోతుంది. దీని కొరకు అందరినీ తయారు చేస్తున్నారు. (మా ఎదురుగా ముగ్గురు ఉన్నారు) బాప్‌దాదా ఆఫీషియల స్వరూపాన్ని ధరించవలసి ఉంటుంది. ఉండటం అయితే సదా మూడు రూపాలలో ఉంటారు. ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారంటే ప్రతి ఒక్కరు విజయీ అయ్యాం అని చెప్పాలి. అవ్వాలి, అవుతున్నాము అనకూడదు. అందరి మస్తకంలో మెరిసే సితార స్పష్టంగా అనుభవం అవ్వాలి. ఈ అనుభవం యొక్క నేత్రం ఇతరులకి కూడా అనుభవం చేయిస్తుంది. ఇప్పుడు అందరి అనుభవం కోరుకుంటున్నారు. స్వయం ప్రతి శక్తి మరియు గుణం యొక్క అనుభవీగా అయినప్పుడు అనుభవం చేయించగలరు. మీ అనుభవాన్ని పెంచుకుంటే ఇతరులకి అనుభవం అయిపోతుంది. మంచిది. మీ అందరి మనోకామనలు పూర్తి అవుతున్నాయి. సరేనా!

Created by Universal Document Converter

ఎంత మంచిగా ఉన్నారు. మీరు బ్రాహ్మణ కులానికి శోభ. అందరికీ దాదీలను చూసి సంతోషం అనిపిస్తుంది కదా! వీరి యొక్క అద్భుతం ఏమిటంటే సాధనాలు లేకుండా సఫతలను పొందారు. (చాలా దూరం నడిచే వెళ్ళేవారు, ఏ వాహనాలూ లేవు) తపస్సే ఇంత విస్తారం చేసింది. ఇప్పుడు కొద్దిగా సాధనాలు లభించాయి కదా కనుక కొంచెం ఆకర్షణ ఉంటుంది. మంచిది.

### ప్రశ్నలు

1. సేవలో 100% జమ అయిన దానికి గుర్తు ఏమిటి?
2. సేవలో 100% జమ చేసుకునే విధి ఏమిటి?
3. నాలుగు సబ్జెక్టులలో జమ ఖాతాన్ని ఏవిధంగా పరిశీలించుకోవాలి?
4. చెడుగా ప్రవర్తించే వారిపై కూడా శుభ భావన ఏవిధంగా ఉంచుకోవాలి?
5. అంతిమంలో పాస్ మార్కులు ఎటువంటి ఆత్మలకు లభిస్తుంది?
6. సోమరితనం ఏ రూపంలో వస్తుంది?
7. మనసా సేవ యొక్క గొప్పతనం ఏమిటి?

## సదా స్నేహితోపాటు అఖండ మహాదాని అవ్వటం ద్వారా విఘ్న వినాశకులుగా సమాధాన స్వరూపంగా అవుతారు ....... 31-10-2006

ఈరోజు ప్రేమ సాగరుడు తన యొక్క పరమాత్మ ప్రేమకు పాత్రు లయిన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మీరందరు కూడా స్నేహమనే అలౌకిక విమానంలో ఇక్కడకు చేరుకున్నారు కదా! లేక మామూలు విమానంలో వచ్చారా? స్నేహమనే విమానంలో ఎగురుతూ వచ్చారా! అందరి మనస్సులో స్నేహం యొక్క అలలు వస్తూ ఉన్నాయి, స్నేహమే బ్రాహ్మణ జీవితం యొక్క పునాది. మీరందరు మొదట బాబా దగ్గరకు వచ్చినప్పుడు స్నేహమే మిమ్మల్ని ఆకర్షించింది కదా! జ్ఞానమైతే తరువాత విన్నారు కానీ స్నేహమే పరమాత్మకు స్నేహీగా చేసింది. 1. మేము పరమాత్మ స్నేహానికి పాత్రులుగా అవుతాము అని కలలో కూడా అనుకోలేదు కానీ ఇప్పుడు ఏమంటున్నారు? అయి పోయాము అంటున్నారు. స్నేహం కూడా సాధారణ స్నేహం కాదు, మనస్సు యొక్క స్నేహం, ఆత్మిక స్నేహం, సత్యమైన స్నేహం, నిస్వార్థ స్నేహం. ఈ పరమాత్మ స్నేహం చాలా సహజంగా స్మృతి యొక్క అనుభవం చేయిస్తుంది. స్నేహిని మర్చిపోవడం కష్టం అనిపిస్తుంది. స్మృతి చేయడం కష్టం అనిపించదు. స్నేహం ఒక అలౌకిక అయస్కాంతం, స్నేహం సహయోగిగా చేస్తుంది, శ్రమ నుండి విడిపిస్తుంది, స్నేహం ఉంటే స్మృతి చేయడంలో శ్రమ అనిపించదు, ప్రేమ ఫలాన్ని తింటారు. నలువైపుల చాలామంది పిల్లలు ఉన్నారు కానీ డబల్ విదేశీయులు చాలా స్నేహంతో పరుగు పెట్టుకుంటూ చేరుకున్నారు. చూడండి! 90 దేశాల నుండి పరుగు పెట్టుకుంటూ వచ్చారు. భారతవాసీ పిల్లలు ప్రభు ప్రేమకు పాత్రులే కానీ ఈరోజు విశేషంగా డబల్ విదేశీయులకు స్వర్ణిమ అవకాశం. మీ అందరికీ కూడా విశేష ప్రేమ ఉంది కదా! స్నేహం ఉంది కదా! ఎంత స్నేహం ఉంది? ఎంత? స్నేహాన్ని దేనితోనైనా పోల్చగలరా? దేనితోనూ

Created by Universal Document Converter

ఎంత మంచిగా ఉన్నారు. మీరు బ్రాహ్మణ కులానికి శోభ. అందరికీ దాదీలను చూసి సంతోషం అనిపిస్తుంది కదా! వీరి యొక్క అద్భుతం ఏమిటంటే సాధనాలు లేకుండా సఫతలను పొందారు. (చాలా దూరం నడిచే వెళ్ళేవారు, ఏ వాహనాలూ లేవు) తపస్సే ఇంత విస్తారం చేసింది. ఇప్పుడు కొద్దిగా సాధనాలు లభించాయి కదా కనుక కొంచెం ఆకర్షణ ఉంటుంది. మంచిది.

## ప్రశ్నలు

**1.** సేవలో **100%** జమ అయిన దానికి గుర్తు ఏమిటి?
**2.** సేవలో **100%** జమ చేసుకునే విధి ఏమిటి?
**3.** నాలుగు సబ్జక్టులలో జమ ఖాతాన్ని ఏవిధంగా పరిశీలించుకోవాలి?
**4.** చెడుగా ప్రవర్తించే వారిపై కూడా శుభ భావన ఏవిధంగా ఉంచుకోవాలి?
**5.** అంతిమంలో పాస్ మార్కులు ఎటువంటి ఆత్మలకు లభిస్తుంది?
**6.** సోమరితనం ఏ రూపంలో వస్తుంది?
**7.** మనసా సేవ యొక్క గొప్పతనం ఏమిటి?

## సదా స్నేహితోపాటు అఖండ మహాదాని అవ్వటం ద్వారా విఘ్న వినాశకులుగా సమాధాన స్వరూపంగా అవుతారు ....... 31-10-2006

ఈరోజు ప్రేమ సాగరుడు తన యొక్క పరమాత్మ ప్రేమకు పాత్రు లయిన పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మీరందరు కూడా స్నేహమనే అలౌకిక విమానంలో ఇక్కడకు చేరుకున్నారు కదా! లేక మామూలు విమానంలో వచ్చారా? స్నేహమనే విమానంలో ఎగురుతూ వచ్చారా! అందరి మనస్సులో స్నేహం యొక్క అలలు వస్తూ ఉన్నాయి, స్నేహమే బ్రాహ్మణ జీవితం యొక్క పునాది. మీరందరు మొదట బాబా దగ్గరకు వచ్చినప్పుడు స్నేహమే మిమ్మల్ని ఆకర్షించింది కదా! జ్ఞానమైతే తరువాత విన్నారు కానీ స్నేహమే పరమాత్మకు స్నేహీగా చేసింది. 1. మేము పరమాత్మ స్నేహానికి పాత్రులుగా అవుతాము అని కలలో కూడా అనుకోలేదు కానీ ఇప్పుడు ఏమంటున్నారు? అయి పోయాము అంటున్నారు. స్నేహం కూడా సాధారణ స్నేహం కాదు, మనస్సు యొక్క స్నేహం, ఆత్మిక స్నేహం, సత్యమైన స్నేహం, నిస్వార్థ స్నేహం. ఈ పరమాత్మ స్నేహం చాలా సహజంగా స్మృతి యొక్క అనుభవం చేయిస్తుంది. స్నేహిని మర్చిపోవడం కష్టం అనిపిస్తుంది. స్మృతి చేయడం కష్టం అనిపించదు. స్నేహం ఒక అలౌకిక అయస్కాంతం, స్నేహం సహయోగిగా చేస్తుంది, శ్రమ నుండి విడిపిస్తుంది, స్నేహం ఉంటే స్మృతి చేయడంలో శ్రమ అనిపించదు, ప్రేమ ఫలాన్ని తింటారు. నలువైపుల చాలామంది పిల్లలు ఉన్నారు కానీ డబల్ విదేశీయులు చాలా స్నేహంతో పరుగు పెట్టుకుంటూ చేరుకున్నారు. చూడండి! 90 దేశాల నుండి పరుగు పెట్టుకుంటూ వచ్చారు. భారతవాసీ పిల్లలు ప్రభు ప్రేమకు పాత్రులే కానీ ఈరోజు విశేషంగా డబల్ విదేశీయులకు స్వర్ణిమ అవకాశం. మీ అందరికీ కూడా విశేష ప్రేమ ఉంది కదా! స్నేహం ఉంది కదా! ఎంత స్నేహం ఉంది? ఎంత? స్నేహాన్ని దేనితోనైనా పోల్చగలరా? దేనితోనూ

Created by Universal Document Converter

పోల్చలేరు. మీ పాట ఒకటి ఉంది కదా - మా స్నేహం ఎంత అంటే పోల్చడానికి ఆకాశంలో నక్షత్రాలు చాలవు, సాగరంలో నీరు చాలదు. అంటే బేహద్ ప్రేమ, బేహద్ స్నేహం.

బాప్‌దాదా కూడా స్నేహీ పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. మీరందరు స్నేహంతో బాబాని జ్ఞాపకం చేసారు. మీ ప్రేమ కారణంగా బాప్‌దాదా వచ్చారు. ఈ సమయంలో ప్రతి ఒక్కరి ముఖంలో స్నేహం యొక్క రేఖ మెరుస్తూ కనిపిస్తుంది. ఇప్పుడు ఇంకా ఏమి కలపాలి? స్నేహం అయితే ఉంది, పక్కాయే? స్నేహానికి బాప్‌దాదా సర్టిఫికెట్ ఇస్తున్నారు. ఇప్పుడు ఏమి చెయ్యాలి? అర్థమయ్యే ఉంటుంది. సదా స్నేహీగా ఉండాలి. సదా అనే దానిని అండర్‌లైన్ చేసుకోండి. సదా స్నేహీగా ఉండాలి. అప్పుడప్పుడు కాదు, స్నేహం అయితే తెగిపోనిదే కానీ శాతంలో తేడా వస్తుంది. ఆ తేడాని తొలగించుకునే మంత్రం ఏమిటి? ప్రతి సమయం మహాదాని, అఖండదాని అవ్వండి. దాత యొక్క పిల్లలు సదా విశ్వసేవాధారిగా ఉండాలి. ఏ సమయంలోను మాస్టర్ దాత స్థితి లేకుండా ఉండకూడదు. ఎందుకంటే విశ్వకళ్యాణం యొక్క కార్యంలో బాబాతోపాటు మీరందరు కూడా సహాయకారి అయ్యే సంకల్పం చేసారు. 2. మనస్సు ద్వారా శక్తుల యొక్క దానం లేదా సహయోగం ఇవ్వండి. నోటి ద్వారా జ్ఞానదానం ఇవ్వండి, సహయోగం ఇవ్వండి. కర్మ ద్వారా గుణాల దానం ఇవ్వండి మరియు స్నేహ సంపర్కం ద్వారా సంతోషం యొక్క దానం ఇవ్వండి. మీరు అఖండ ఖజానాలకు యజమానులు. మొత్తం ప్రపంచంలో ధనవంతులు. మీ దగ్గర లెక్కలేనంత మరియు అఖండ ఖజానా ఉంది. ఎంత ఇస్తూ ఉంటారో అంత పెరుగుతుంది, తక్కువ అవ్వదు పెరుగుతుంది. ఎందుకంటే వర్తమాన సమయంలో చాలా మంది మీ ఆత్మిక సోదరీసోదరులు ఈ ఖజానాల కొరకు దాహంగా ఉన్నారు. మీ ఆత్మిక సోదరీ సోదరులపై దయ రావటం లేదా? దాహంతో ఉన్న ఆత్మల యొక్క దాహం తీర్చరా? ఓ మా దేవీదేవతలూ! మాకు శక్తినివ్వండి సత్యమైన ప్రేమనివ్వండి అని వారి పిలిచే పిలుపు మీ చెవులకు వినిపడటంలేదా?

మీ భక్తులు మరియు దు:ఖీలు ఇద్దరూ దయ చూపించండి, కృప చూపించండి, ఓ కృపా దేవీదేవతలు .... అని అరుస్తున్నారు. సమయం యొక్క పిలుపు వినిపిస్తుంది కదా! ఇప్పుడు ఇచ్చేటటువంటి సమయం, ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఇస్తారు? లెక్కలేనంత అఖండ ఖజానా మీ దగ్గర జమ అయి ఉంటే అది ఎప్పుడు ఇస్తారు? అంతిమ సమయంలో ఇస్తారా? ఆ సమయంలో కేవలం దోసిలి ఇవ్వగలరు. మీరు జమ చేసుకున్న ఖజానా ఎప్పుడు కార్యంలో ఉపయోగిస్తారు? ప్రతి సమయం ఏదొక ఖజానా సఫలం చేసుకుంటున్నానా అని పరిశీలించుకోవాలి. దీనిలో డబల్ లాభం ఉంది. 3. ఖజానాను సఫలం చేసుకోవటం ద్వారా ఆత్మల యొక్క కళ్యాణం కూడా జరుగుతుంది మరియు మీరందరు మహాదాని అయిన కారణంగా విఘ్నవినాశకులుగా, సమస్యాస్వరూపంగా కాక సహజంగా సమాధాన స్వరూపంగా అవుతారు. ఈరోజు ఇది వచ్చింది, రేపు అది వచ్చింది, ఈరోజు ఇది జరిగింది, రేపు అది జరిగింది అని అనరు. సదాకాలికంగా విఘ్న ముక్తులుగా, సమస్యముక్తులుగా అయిపోతారు. సమస్య కోసం సమయం ఉపయోగిస్తున్నారు, శ్రమిస్తున్నారు. అందువలన అప్పుడప్పుడు ఉదాశీనంగా, అప్పుడప్పుడు ఉల్లాసంగా ఉంటున్నారు, దాని నుండి కూడా రక్షించబడతారు. ఎందుకంటే బాప్‌దాదాకి కూడా పిల్లల శ్రమ ఇష్టమనిపించటం లేదు. పిల్లల శ్రమ బాబా చూడలేకపోతున్నారు. కనుక శ్రమ ముక్తులుగా అవ్వండి. పురుషార్థం చేయాలి కానీ ఏ పురుషార్థం చేయాలి. ఇప్పటివరకు మీ యొక్క చిన్న చిన్న సమస్యలలో పురుషార్థం

Created by Universal Document Converter

చేస్తూ ఉంటారా! ఇప్పుడు ఈ పురుషార్థం చేయండి. అఖండ మహాదాని, అఖండ సహయోగి అవ్వండి. బ్రాహ్మణాత్మలకి సహయోగిగా అవ్వండి మరియు దు:ఖంతో, దాహంతో ఉన్న ఆత్మలకి మహాదాని అవ్వండి. ఇప్పుడు ఈ పురుషార్థం అవసరం. ఇష్టమే కదా! వెనుక ఉన్నవారికి ఇష్టమేనా? ఇప్పుడు కొంచెం మార్పు చేసుకోవాలి కదా! స్వయం పట్ల చాలా పురుషార్థం చేసారు. పాండవులు ఎలా ఉన్నారు? ఇష్టమేనా? రేపటి నుండి ఏం చేస్తారు? రేపటి నుండి ప్రారంభిస్తారా లేక ఇప్పుడే చేస్తారా? ఇప్పటి నుండే సంకల్పం చేయండి - నా యొక్క సమయం, సంకల్పం విశ్వంపట్ల విశ్వసేవపట్ల ఉపయోగిస్తాను అని. దీనిలో స్వయం యొక్క కళ్యాణం స్వతహాగానే జరుగుతుంది. ఆగిపోదు పెరుగుతుంది. ఎందుకు? మీరు ఎవరి ఆశలైనా పూర్తి చేస్తే, దు:ఖీలకు సుఖం ఇస్తే, నిర్భల ఆత్మలకు శక్తి ఇస్తే వారు మీకు ఎన్నో ఆశీర్వాదాలు ఇస్తారు. కనుక 4. సహజంగా ముందుకు వెళ్ళటానికి సహజసాధనం - ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు అందరి నుండి ఆశీర్వాదాలు తీస్కోవాలి. ఉపన్యాసం చెప్పలేకపోయినా, ఎక్కువ ప్రోగ్రామ్స్ చేయలేకపోయినా పర్వాలేదు, చేయగలిగితే చేయండి, ఒకవేళ చేయలేకపోయినా పర్వాలేదు కానీ ఖజానాలను సఫలం చేస్కోండి. చెప్పాను కదా - మనస్సు ద్వారా శక్తుల దానం, వాణీ ద్వారా జ్ఞానఖజానా, కర్మ ద్వారా గుణాల ఖజానా మరియు బుద్ధి ద్వారా సమయం యొక్క ఖజానా, సంబంధ సంపర్కాల ద్వారా సంతోష ఖజానా ఇవ్వండి, సఫలం చేస్కోండి. సఫలం చేస్కోవటం ద్వారా సహజంగా సఫలతామూర్తిగా అవుతారు, ఎగురుతూ ఉంటారు. ఎందుకంటే ఆశీర్వాదాలు లిఫ్ట్ వలె పనిచేస్తాయి. మెట్లు ఎక్కనక్కర్లేదు. సమస్య వచ్చింది దానిని తొలగించుకోవటంలో అప్పుడప్పుడు రెండు రోజులు పట్టటం లేదా రెండు గంటలు పట్టటం అంటే మెట్లు ఎక్కటం, సఫలం చేస్కోండి - సఫలతామూర్తి అవ్వండి. అప్పుడు లిఫ్ట్‌లో సెకనులో ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకోగలరు. సెకనులో సూక్ష్మవతనంలోకి వెళ్ళగలరు, సెకనులో మీ రాజ్యంలోకి వెళ్ళగలరు. సెకనులో పరంధామం వెళ్ళగలరు. లండన్‌లో 'ఒక్క నిమిషం' అనే ప్రోగ్రామ్ చేసారు కదా! బాప్‌దాదా అంటున్నారు ఒక్క సెకను అని. ఒక సెకనులో ఆశీర్వాదాల యొక్క లిఫ్ట్‌లో ఎక్కండి. స్మృతి అనే స్విచ్ వేయండి. శ్రమ ముక్తులుగా అయిపోతారు. ఈరోజు విదేశీయుల రోజు కదా! కనుక బాప్‌దాదా డబల్ విదేశీయులని ఏ స్వరూపంలో చూడాలనుకుంటున్నారు - శ్రమ ముక్తులుగా, సఫలతామూర్తులుగా ఆశీర్వాదాల పాత్రులుగా చూడాలను కుంటున్నారు. అవుతారు కదా! ఎందుకంటే డబల్ విదేశీయులకి బాబాపై చాలా ప్రేమ ఉంది. శక్తి ఉండాలి కానీ ప్రేమ చాలా ఉంది. అద్భుతం చేసారు కదా! 90 దేశాల నుండి వచ్చారు. వేర్వేరు దేశాలు, వేర్వేరు ఆచార వ్యవహారాల నుండి వచ్చినా కానీ అయిదుఖండాల వారు ఒక చందన వృక్షంగా అయ్యారు. ఒకే వృక్షంలోకి వచ్చారు కదా! ఒకే బ్రాహ్మణ సంస్కృతి కదా! మాది విదేశీ సంస్కృతి అన్నది లేదు కదా! బ్రాహ్మణులు అయ్యారు కదా! ఇప్పుడు మాది బ్రాహ్మణ సంస్కృతి అనేవారు చేతులెత్తండి. బ్రాహ్మణ సంస్కృతి తప్ప మరేది లేదు. ఒకే సంస్కృతి వారిగా అయిపోయారు కదా! అందరు ఒకే వృక్షం వారిగా అయిపోయారు దీనికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎంత బావుంది. అమెరికా వారిని, యూరప్ వారిని ఎవరినైనా మీరు ఎవరు అంటే ఏమంటారు? బ్రాహ్మణాత్మలు. యూరప్, అమెరికా, ఆఫ్రికావారు కాదు. అందరు బ్రాహ్మణాత్మలుగా అయిపోయారు. ఒకే మతం వారిగా అయ్యారు. ఒకే మతం అంటే శ్రీమతం ఒకే బ్రాహ్మణ స్వరూపం వారిగా అయిపోయారు. దీనిలో మజా

Created by Universal Document Converter

వస్తుంది కదా! మజాగా ఉందా! కష్టం అనిపిస్తుందా! కష్టం లేదు కదా! చేతులు ఊపుతున్నారు. బాప్‌దాదా సేవలో ఏమి నవీనత కోరుకుంటున్నారు? ఏ సేవలు అయితే చేస్తున్నారో చాలా – చాలా – చాలా మంచిగా చేస్తున్నారు, శుభాకాంక్షలు. కానీ ఇక ముందు ఏమి కలపాలి? మీ అందరి మనస్సులో కూడా ఏదోక నవీనత చూపించాలి అని ఉంది కదా! బాప్‌దాదా చూసారు – ఏదైతే ప్రోగ్రామ్ చేసారో, సమయం కూడా ఉపయో గించారు మరియు ప్రేమతోనే చేసారు. శ్రమ కూడా ప్రేమతోనే చేసారు. మరియు ఏదైతే స్థూలధనం కూడా బాబా సేవలో ఉపయోగించారో అది కోటానుకోట్లరెట్లు అయ్యి పరమాత్మ బ్యాంక్‌లో జమ అయిపోయింది. ఉపయోగించారు, జమ చేసుకున్నారు. ఫలితంలో సందేశం ఇచ్చేకార్యం చాలా మంచిగా చేసారు. ఎక్కడ చేసినా, ఇప్పుడు ఢిల్లీలో జరుగుతుంది, లండనలో అయితే అయిపోయింది మరియు బాప్‌దాదాకి డబల్ విదేశీయులు యొక్క సమయం యొక్క పిలుపు, పీస్ ఆఫ్ మైండ్ ఈ ప్రోగ్రామ్స్ మంచిగా అనిపిస్తున్నాయి. ఏ పని చేస్తున్నా చేస్తూ ఉండండి కానీ సందేశం కూడా లభిస్తుంది, స్నేహిగా కూడా అవుతున్నారు, సహయోగిగా కూడా అవుతున్నారు, కొంతమంది సంబంధంలోకి కూడా వస్తున్నారు కానీ ఇప్పుడు ఇవి కలపాలి– ఎప్పుడైనా ఏదైనా ప్రోగ్రామ్ చేస్తున్నప్పుడు దానిలో సందేశం అయితే మంచిగా లభిస్తుంది, కానీ వారు ఏదోకటి అనుభవం చేసుకుని వెళ్ళాలి, అనుభవం చాలా తొందరగా ముందుకి తీసుకువెళ్తుంది. సమయం యొక్క పిలుపు. పీస్ ఆఫ్ మైండ్ ప్రోగ్రామ్‌లో కొద్ది అనుభవం ఎక్కువ మంది చేసుకుంటున్నారు. కానీ పెద్ద ప్రోగ్రామ్స్‌లో సందేశం అయితే మంచిగా లభిస్తుంది కానీ వచ్చిన వారందరు ఏదోక అనుభవం చేసుకుని వెళ్ళాలి ఎందుకంటే అనుభవం ఎప్పుడు మర్చిపోరు మరియు అనుభవం ఎలాంటిదంటే అనుకోనప్పటికీ ఆకర్షిస్తూ ఉంటుంది. బాప్‌దాదా చెప్తున్నారు – బ్రాహ్మణులందరూ జ్ఞానం యొక్క పాయింట్స్ యొక్క అనుభవీగా అయ్యారా? ప్రతి శక్తి, ప్రతి గుణం యొక్క అనుభవం చేసుకున్నారా? ఆత్మికస్థితి యొక్క అనుభవం చేసుకు న్నారా? పరమాత్మ ప్రేమ యొక్క అనుభవం చేసుకున్నారా? జ్ఞానం అర్థం చేసుకోవటంలో పాస్ అయిపోయారు, జ్ఞానసాగరులుగా అయిపోయారు దీనిలో బాప్‌దాదా కూడా మార్కులు ఇస్తున్నారు మంచిదే. ఆత్మ అంటే ఏమిటి, పరమాత్మ అంటే ఎవరు, డ్రామా అంటే ఏమిటి అనే జ్ఞానం అయితే అర్థం చేసుకున్నారు కానీ ఎప్పుడు కావాలంటే, ఎంత సమయం కావాలంటే ఏ పరిస్థితిలో అయినా ఆ పరిస్థితిలో ఆత్మికబలం యొక్క అనుభవీగా, పరమాత్మ యొక్క అనుభవం అవుతుందా? ఏ సమయంలో ఎంత సమయం ఎలాంటి అనుభవం కావాలంటే ఆ అనుభవం అవుతుందా? అప్పుడప్పుడు ఒక విధంగా, అప్పుడప్పుడు ఒకవిధంగా ఉన్నారా? నేను ఆత్మను అని ఆలోచిస్తూ మరలా మాటిమాటికి దేహాభిమానంలోకి వస్తే అక్కడ అనుభవం ఉపయోగి పడిందా? అనుభవీమూర్తి అంటే ప్రతి సబ్జెక్టు యొక్క అనుభవీమూర్తిగా, ప్రతి శక్తి యొక్క అనుభవీమూర్తిగా ఉండాలి. స్వయం యొక్క అనుభవాన్ని కూడా ఇంకా పెంచండి. అనుభవం లేదు అనటం లేదు కానీ అప్పుడప్పుడు, కొంచెం సమయం ఉంటుంది. బాప్‌దాదా కొంచెం సమయం కోరుకోవటం లేదు. ఏదొక కారణంగా కొంచెం సమయం మాత్రమే ఉంటుంది. మీ అందరు ఏవిధంగా అవుతారు అంటే మీ లక్ష్యం ఏమిటి? బాబా సమానంగా అవుతాము అంటారు కదా! అందరు ఒకే జవాబు చెప్తున్నారు. బాబా సమానంగా అంటే బాబా కొంచెం సమయం ఒకవిధంగా, కొంచెం సమయం మరొకవిధంగా ఉండరు కదా! 5. బ్రహ్మాబాబా సదా

Created by Universal Document Converter

రాజయుక్తగా, యోగయుక్తగా, ప్రతి శక్తి యొక్క అనుభవంలో సదా ఉండేవారు, అప్పుడప్పుడు కాదు. అనుభవం సదాకాలికంగా ఉంటుంది. కొంచెం సమయం ఉండదు. స్వయం అనుభవీమూర్తి అయ్యి ప్రతి విషయంలో, ప్రతి సబ్జక్టులో అనుభవీ అవ్వాలి. జ్ఞానస్వరూపంలో అనుభవీగా, యోగయుక్తంలో అనుభవీగా, ధారణాస్వరూపంలో అనుభవీగా అవ్వాలి. ఆల్‌రౌండ్ సేవ మనసా, వాచా, కర్మణా, సంబంధ, సంపర్కం అన్నింటిలో అనుభవీగా అవ్వాలి అప్పుడే పాస్‌విత్‌ఆనర్ అంటారు.

ఏవిధంగా అవ్వాలనుకుంటున్నారు? పాస్ అవ్వాలనుకుంటున్నారా లేక పాస్‌విత్‌ఆనర్ అవ్వాలనుకుంటున్నారా? పాస్ అయ్యేవారైతే చివరిలో కూడా వస్తారు, మీరు చాలా ఆలస్యం అవ్వకముందే వచ్చారు, క్రొత్తవారు కూడా వచ్చారు కానీ చాలా ఆలస్యం అనే బోర్డ్ ఇంకా పెట్టలేదు. ఆలస్యం అయ్యింది కానీ చాలా ఆలస్యం అవ్వలేదు. అందువలన క్రొత్తవారైనా కానీ ఇప్పుడు పురుషార్థం కాదు, తీవ్రపురుషార్థం చేసి ముందుకి వెళ్ళండి. ఎందుకంటే ఇప్పుడింకా నెంబర్ నిర్ణయం కాలేదు. బాబా మరియు మమ్మా వీరిద్దరి నెంబర్స్ తెలిసాయి. మూడవనెంబరు ఏ అక్కయ్య, అన్నయ్య అనేది తెలియలేదు. దాదీలంటే ఇష్టం అని మీరు అంటారు, బాబాకి కూడా దాదీలపై ప్రేమ ఉంది కానీ నెంబర్ ప్రకటించబడలేదు. అందువలన మీరు చాలా - చాలా ప్రియమైన, గారాభమైన భాగ్యవంత పిల్లలు, ఎంత ఎగరాలనుకుంటే అంత ఎగరండి ఎందుకంటే చిన్న పిల్లలుగా ఉన్నప్పుడు బాబా తన వ్రేలు ఇచ్చి నడిపిస్తారు, ఎగ్స్ట్రా ప్రేమ ఇస్తారు. పెద్దవారిని వ్రేలుతో నడిపించరు, వారు కాళ్ళతో నడవవలసి ఉంటుంది. క్రొత్తవారు కూడా మేకప్ చేసుకోవచ్చు. స్వర్ణిమ అవకాశం ఉంది. త్వరలో బాగా ఆలస్యం అనే బోర్డ్ పెట్టబడుతుంది. అందువలన ముందుగా చేసుకోండి. మొదటిసారి వచ్చినవారు చేతులెత్తండి! మంచిది, శుభాకాంక్షలు. మొదటిసారి మీ ఇంటికి, మధువనానికి చేరుకున్నారు. అందువలన బాప్‌దాదా మరియు మొత్తం పరివారం భారతవాసీ పిల్లలు, విదేశీపిల్లలు అందరి తరుపున కోటానుకోట్ల శుభాకాంక్షలు.

ఇప్పుడు విన్నారు కదా - యోగ్య ఆత్మలను చూసి అనుభవీమూర్తిగా తయారుచేయండి. ఇక మీరు వస్తూ ఉండండి అని మీరు చెప్పవలసిన అవసరం ఉండదు. మీరు రాకండి అని చెప్పినా వారు వస్తారు. స్వయాన్ని కూడా అనుభవీగా చేసుకోండి. ఎంతెంత అనుభవంలో మరియు మహాదాని అయ్యే సేవలో బిజీగా ఉంటారో అప్పుడు సమస్యలలో ఏదైతే సమయం వ్యర్థం అవుతుందో దాని నుండి రక్షించబడతారు. మీ సమస్యలకు దాదీలు కూడా ఏదైతే సమయం ఉపయోగిస్తున్నారో అది కూడా రక్షించబడుతుంది. ఎందుకంటే సమయం యొక్క గొప్పతనం కూడా తెలుసు, అకస్మాత్తుగా జరుగుతుంది. కొంతమంది అన్నయ్యలు, అక్కయ్యలు 10 సంవత్సరాలు ఉందా, 20 సంవత్సరాలు ఉందా అని కొద్దిగా సైగ చేస్తే చాలు అనుకుంటున్నారు కానీ బాబా అకస్మాత్తుగా జరుగుతుంది అని చెప్పేశారు కనుక ఎవరెడీగా ఉండాలి. ఇప్పుడు స్వయం మరియు ఇతరులను యోగ్యంగా చేయాలి. విదేశీసేవ మంచి వృద్ధిని పొందుతుంది. 90 దేశాల వరకు చేరుకున్నారు, ఇంకా ఎన్ని మిగిలాయి? పదింటిని పెంచితే వంద అవుతాయి. బాప్‌దాదా ఆఫ్రికా సమాచారం కూడా విన్నారు వారు కూడా కొద్ది సమయంలో బాగా వృద్ధి చేశారు. దయాహృదయులు, బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చూడండి - ఎక్కడెక్కడి నుండో వేర్వేరు ధర్మాలలోకి వెళ్ళిపోయినా కానీ చివరికి బాబా దగ్గరకి చేరుకున్నారు. మీ పరివారాన్ని

Created by Universal Document Converter

అయితే వెతికి తీయాలి కదా! అందరు మంచిగా చేస్తున్నారు. ఇప్పుడు ఢిల్లీలో కూడా పెద్ద ప్రోగ్రామ్,మేళా చేస్తున్నారు ఇదైతే సాధారణమే కానీ క్రొత్తరూపంలో చేయటం ద్వారా ప్రజలకి ఆశక్తిగా ఉంటుంది. లండన్ ప్రోగ్రామ్ కూడా బాగా చేసారు, చాలామందికి పరిచయం కూడా లభించింది. ఇప్పుడు వారి చిరునామాలు సేకరించండి. ఎవరు ఎక్కడి నుండి వచ్చినా ఏ ప్రోగ్రామ్‌కి ఎవరు వచ్చినా వారి చిరునామా మరియు ఫోన్ నెంబరు తప్పక వ్రాసుకోండి. ఏదైనా మరలా ప్రోగ్రామ్ జరిగినప్పుడు వారిని పిలిచి సమయం ఇచ్చి మరలా వారిని ముందుకి తీసుకువెళ్ళగలరు. ఇప్పుడు సమయం యొక్క ఈల మ్రోగనున్నది దాని కంటే ముందే మీ సోదరీసోదరులకు కళ్యాణం చేయాలి కదా! దయ వస్తుంది కదా! ఈగలు వస్తాయి దోమలు వస్తాయి వాటిని ఉంచుకోరు కదా! తరిమేస్తారు కదా! అదేవిధంగా సమస్య అనేది దోమ లేదా ఈగ. దానిని వెంటనే తరిమేయండి. రావటం వాటి పని, రావటం అనే పనిని మాయ వదలటం లేదు కానీ బ్రాహ్మణులు తరిమే పనిని అప్పుడప్పుడు ఆలస్యం చేస్తున్నారు. అన్ని దేశాలలో ఎంతో కొంత మార్పు చేశారు. 5,6 ఖండాల వారిని చూశారు. పరివర్తన చేశారు, వ్రాశారు శుభాకాంక్షలు కానీ ఆ పరివర్తన అవినాశిగా ఉండాలి. అంతే కానీ చిన్న విషయం ఎదురుగా రాగానే పరివర్తన మారిపోకూడదు. అమరభవ! అనే వరదానం తీస్కోండి. కొంతమంది బాగా పరివర్తన అయ్యారు కానీ సదా అనే మాటని ఎప్పుడూ మర్చిపోకండి, ఎందుకంటే మాయ కూడా మీ ప్రతిజ్ఞను వింటుంది. మాయ కూడా తన పెత్తనం చెలాయిస్తుంది కదా! కానీ మీరు మాయాజీత్‌లు కదా! మాయాజీత్‌గా అయినప్పుడే జగత్‌జీత్‌గా అవుతారు. మాయ రావటం చూసి తరమటం నా పని అని జ్ఞాపకం ఉంచు కోండి. నేను రావటం మానను, మీరు విజయం పొందండి అని మాయ కూడా మీకు నేర్పిస్తుంది. ఇప్పుడు చిన్న చిన్న ఈగ, దోమలను రానివ్వకండి. సంపూర్ణ స్థితి ముందు ఈ చిన్న చిన్న విషయాలు చాలా చిన్నవి.

ఇప్పుడు బాప్‌దాదా సెకనులో ఏ స్థితిలో స్థితులు అవ్వమని ఆజ్ఞాపిస్తే ఆ స్థితికి చేరగలరా? పురుషార్థంలో సమయం గడిచిపోతుందా? ఇప్పుడు సెకను యొక్క అభ్యాసం కావాలి. ఎందుకంటే అంతిమ సమయంలో పాస్‌విత్‌ఆనర్ అనే సర్టిఫికెట్ దీని ద్వారానే లభిస్తుంది. ఆ అభ్యాసం ఇప్పటి నుండే చేయాలి. సెకనులో ఎక్కడ కావాలంటే అక్కడ, ఏ స్థితిలో కావాలంటే ఆ స్థితిలో స్థితులవ్వండి. అయితే ఎవరెడీ అవ్వండి. రెడీ అయిపోయారు. 6.ఇప్పుడు మొదట ఒక్క సెకనులో నేను పురుషోత్తమ సంగమయుగి శ్రేష్ట బ్రాహ్మణ ఆత్మను ఈ స్థితిలో స్థితులవ్వండి ..... ఇప్పుడు నేను ఫరిస్తా రూపాన్ని ..... డబల్ లైట్‌ని ...... విశ్వకళ్యాణకారినై మనస్సు ద్వారా నలువైపుల శక్తి శాంతి కిరణాలను వ్యాపింపచేస్తున్నాను అని అనుభవం చేస్కోండి. ఇలా రోజంతటిలో సెకనులో స్థితులు అవ్వగలుగుతున్నారా? ఈ అనుభవం చేస్కోండి. ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా జరుగుతుంది, ఎక్కువ సమయం లభించదు. అలజడిలో సెకనులో అచంచలంగా అవ్వాలి. కనుక స్వయమే సమయాన్ని తీసి మధ్యమధ్యలో ఈ అభ్యాసం చేస్తూ ఉండండి. దీని ద్వారా మనస్సు సహజంగా అదుపులోకి వస్తుంది. కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ పెరుగుతుంది. నలువైపుల పిల్లల నుండి ఉత్తరాలు చాలా వచ్చాయి, అనుభవాలు కూడా చాలా వచ్చాయి, వాటికి సమాధానంగా బాబా చాలా చాలా మనస్సు యొక్క ఆశీర్వాదాలు మరియు కోటానుకోట్ల మనస్సు యొక్క ప్రియస్మృతులు ఇస్తున్నారు. నలువైపుల ఉన్న పిల్లలు మురళీ వింటున్నారు, బాబాని చూస్తున్నారు, చూడని వారు కూడా బాబాని స్మృతి చేస్తున్నారు. అందరికి బుద్ధి ఈ సమయంలో

Created by Universal Document Converter

మధువనంలోనే ఉంది. నలువైపుల ఉన్న పిల్లలందరూ పేరు పేరున ప్రియస్మృతులు స్వీకరించండి.

సదా ఉత్సాహ ఉల్లాసాలనే రెక్కల ద్వారా ఉన్నత స్థితిలో ఎగురుతూ ఉండే శ్రేష్ట ఆత్మలకు, సదా స్నేహంలో లవలీనమై ఉండే పిల్లలకు, సదా శ్రమ ముక్తులుగా, సమస్యాముక్తులుగా, విఘ్న ముక్తులుగా, యోగయుక్తులుగా, రహస్యయుక్తులుగా ఉండే పిల్లలకు, సదా ప్రతి పరిస్థితిలో సెకనులో పాస్ అయ్యేవారికి, ప్రతి సమయం సర్వశక్తి స్వరూపంగా ఉండే మాస్టర్ సర్వ శక్తివాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

ఈసారి జనవరి నెలలో విఘ్నముక్తులు అనే సర్టిఫికెట్ తీస్కోవాలి. ఈ విధంగా జరుపుకోండి. అందరికీ సర్టిఫికెట్ లభించాలి. నవీనత తీసుకురండి. నవీనత ఉంటే ఎగిరిపోతారు. ఇప్పుడు ఎగిరేటటువంటి సమయం ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా జరుగుతుంది. అలజడి యొక్క సమయం. దీనిలో మీరు అచంచలంగా ఉండాలి. మేము అలజడిలో ఉన్నాము, మీరు అచంచలంగా ఉన్నారు అని అందరికీ ఇవే తరంగాలు వ్యాపించాలి. అవ్వవలసిందే. మంచిది. చాలా చాలా శుభాకాంక్షలు.

## ప్రశ్నలు

1. పరమాత్ముని స్నేహం యొక్క విశేషత ఏమిటి?
2. మనసా, వాచా, కర్మణాల ద్వారా దానం ఏవిధంగా చేయాలి?
3. ఖజానాలను దానం చేసి సఫలం చేసుకోవటం ద్వారా కలిగే డబల్ లాభం ఏమిటి?
4. పురుషార్థంలో సహజంగా ముందుకి వెళ్ళే సాధనం ఏమిటి?
5. పాస్‌విత్‌ఆనర్ అని ఎవరిని అంటారు?
6. ప్రస్తుత సమయానుసారంగా ఏ అభ్యాసం చాలా అవసరం?

## స్వమానం అనే ఆసనంపై ఆసీనులవ్వండి మరియు సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని ఎవర్‌రెడీ అవ్వండి .... 16-11-2006

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పరమాత్మ ప్రేమకి పాత్రులు, స్వమానం అనే ఆసనంపై ఆసీనులు అయిన తన పిల్లలను చూస్తున్నారు. స్వమానం అనే ఆసనంపై అయితే అందరూ ఆసీనులు అయి ఉన్నారు కానీ కొంతమంది పిల్లలు ఏకాగ్రంగా స్థితి అయి ఉన్నారు మరి కొంతమంది పిల్లలు సంకల్పంలో కొద్దికొద్దిగా అలజడి అవుతున్నారు. బాప్‌దాదా వర్తమాన సమయానుసారంగా ప్రతీ ఒక్క బిడ్డను ఏకాగ్ర రూపంలో స్వమానధారి స్వరూపంలో చూడాలనుకుంటున్నారు. పిల్లలందరూ ఏకాగ్ర స్థితిలో స్థితులవ్వాలనుకుంటున్నారు. తమ యొక్క భిన్న - భిన్న స్వమానాలు ఏమిటో తెలుసు మరియు అనుకుంటున్నారు కూడా కానీ ఏకాగ్రత చలిస్తుంది. సదా ఏకీరస స్థితి తక్కువగా ఉంటుంది. పిల్లలకి అనుభవం అవుతుంది మరియు ఈ స్థితిని కావాలనుకుంటున్నారు కూడా కానీ ఆ స్థితి అప్పుడప్పుడు మాత్రమే ఎందుకు ఉంటుంది?

Created by Universal Document Converter

మధువనంలోనే ఉంది. నలువైపుల ఉన్న పిల్లలందరూ పేరు పేరున ప్రియస్మృతులు స్వీకరించండి.

సదా ఉత్సాహ ఉల్లాసాలనే రెక్కల ద్వారా ఉన్నత స్థితిలో ఎగురుతూ ఉండే శ్రేష్ఠ ఆత్మలకు, సదా స్నేహంలో లవలీనమై ఉండే పిల్లలకు, సదా శ్రమ ముక్తులుగా, సమస్యాముక్తులుగా, విఘ్న ముక్తులుగా, యోగయుక్తులుగా, రహస్యయుక్తులుగా ఉండే పిల్లలకు, సదా ప్రతి పరిస్థితిలో సెకనులో పాస్ అయ్యేవారికి, ప్రతి సమయం సర్వశక్తి స్వరూపంగా ఉండే మాస్టర్ సర్వ శక్తివాన్ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

ఈసారి జనవరి నెలలో విఘ్నముక్తులు అనే సర్టిఫికెట్ తీస్కోవాలి. ఈ విధంగా జరుపుకోండి. అందరికీ సర్టిఫికెట్ లభించాలి. నవీనత తీసుకురండి. నవీనత ఉంటే ఎగిరిపోతారు. ఇప్పుడు ఎగిరేటటువంటి సమయం ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా జరుగుతుంది. అలజడి యొక్క సమయం. దీనిలో మీరు అచంచలంగా ఉండాలి. మేము అలజడిలో ఉన్నాము, మీరు అచంచలంగా ఉన్నారు అని అందరికీ ఇవే తరంగాలు వ్యాపించాలి. అవ్వవలసిందే. మంచిది. చాలా చాలా శుభాకాంక్షలు.

## ప్రశ్నలు

1. పరమాత్మని స్నేహం యొక్క విశేషత ఏమిటి?
2. మనసా, వాచా, కర్మణాల ద్వారా దానం ఏవిధంగా చేయాలి?
3. ఖజానాలను దానం చేసి సఫలం చేసుకోవటం ద్వారా కలిగే డబల్ లాభం ఏమిటి?
4. పురుషార్థంలో సహజంగా ముందుకి వెళ్ళే సాధనం ఏమిటి?
5. పాస్‌విత్‌ఆనర్ అని ఎవరిని అంటారు?
6. ప్రస్తుత సమయానుసారంగా ఏ అభ్యాసం చాలా అవసరం?

## స్వమానం అనే ఆసనంపై ఆసీనులవ్వండి మరియు సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని ఎవర్‌రెడీ అవ్వండి .... 16-11-2006

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పరమాత్మ ప్రేమకి పాత్రులు, స్వమానం అనే ఆసనంపై ఆసీనులు అయిన తన పిల్లలను చూస్తున్నారు. స్వమానం అనే ఆసనంపై అయితే అందరూ ఆసీనులు అయి ఉన్నారు కానీ కొంతమంది పిల్లలు ఏకాగ్రంగా స్థితి అయి ఉన్నారు మరి కొంతమంది పిల్లలు సంకల్పంలో కొద్దికొద్దిగా అలజడి అవుతున్నారు. బాప్‌దాదా వర్తమాన సమయానుసారంగా ప్రతీ ఒక్క బిడ్డను ఏకాగ్ర రూపంలో స్వమానధారి స్వరూపంలో చూడాలనుకుంటున్నారు. పిల్లలందరూ ఏకాగ్ర స్థితిలో స్థితులవ్వాలనుకుంటున్నారు. తమ యొక్క భిన్న - భిన్న స్వమానాలు ఏమిటో తెలుసు మరియు అనుకుంటున్నారు కూడా కానీ ఏకాగ్రత చలిస్తుంది. సదా ఏకీరస స్థితి తక్కువగా ఉంటుంది. పిల్లలకి అనుభవం అవుతుంది మరియు ఈ స్థితిని కావాలనుకుంటున్నారు కూడా కానీ ఆ స్థితి అప్పుడప్పుడు మాత్రమే ఎందుకు ఉంటుంది?

Created by Universal Document Converter

కారణం ఏమిటి? సదా ధ్యాస అనేది లోపంగా ఉంది. స్వమానాల జాబితా తీస్తే ఎంత పెద్దది ఉంటుంది? అన్నింటికంటే మొదటి స్వమానం - ఏ తండ్రిని అయితే స్మరిస్తూ ఉండేవారో ఆ తండ్రికి స్వయంగా పిల్లలు అయ్యారు. నెంబర్‌వన్ సంతానం. బాప్‌దాదా కోట్లలో కొద్దిమంది అయిన మిమ్మల్ని ఎక్కడెక్కడి నుండో ఎన్నుకుని తన వారిగా చేసుకున్నారు. అయిదు ఖండాల నుండి స్వయం బాబా తన పిల్లలను తన వారిగా చేసుకున్నారు. ఇది ఎంత గొప్ప స్వమానం! సృష్టి రచయిత యొక్క రచన మీరు. ఈ స్వమానం తెలుసు కదా! బాప్‌దాదా తనతో పాటుగా పిల్లలైన మిమ్మల్ని మొత్తం విశ్వంలోని ఆత్మలకే పూర్వీకులుగా చేశారు. విశ్వం యొక్క పూర్వీకులు మరియు పూజ్యులు మీరు. బాప్‌దాదా ప్రతి బిడ్డను విశ్వానికి ఆధారమూర్తులుగా, ఉదాహరణ మూర్తులుగా చేశారు. నషా ఉందా? అప్పుడప్పుడు కొంచెం కొంచెం నషా తగ్గుతుందా? కల్పమంతటిలో ఎవరికీ లభించనటువంటి అమూల్య సింహాసనం, పరమాత్ముని సింహాసనం మీకు లభించింది. ప్రకాశ కిరీటం, స్మృతి తిలకం లభించాయి. నేనెవరు మరియు నా స్వమానం ఏమిటి అనేది స్మృతి వస్తుంది కదా! నషా వస్తూ ఉంది కదా! కల్పమంతటిలో సత్యయుగీ సింహాసనం కంటే అమూల్య పరమాత్మ హృదయ సింహాసనం పిల్లలైన మీకే లభిస్తుంది. బాప్‌దాదా సదా ఆఖరి నెంబరు బిడ్డను కూడా ఫరిస్తా నుండి దేవత అనే స్వరూపంలో చూస్తారు. ఇప్పుడు బ్రాహ్మణులు, బ్రాహ్మణుల నుండి ఫరిస్తాలు, ఫరిస్తా నుండి దేవతగా కావలసిందే. మీ స్వమానం గురించి తెలుసా? ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు - స్వమానాన్ని మర్చిపోయిన కారణంగానే దేహభ్రాంతి లేదా దేహాభిమానం వస్తుంది. అలజడి కూడా అవుతున్నారు. దేహభ్రాంతి లేదా దేహాభిమానం వచ్చినప్పుడు ఎంత అలజడి అవుతున్నారో బాప్‌దాదా చూస్తున్నారు. అందరూ అనుభవీలే కదా! స్వమానం యొక్క గౌరవంలో ఉండండి. స్వమానం ఉండటం మరియు అలజడి అవ్వటం రెండూ తెలుసు కదా! బాప్‌దాదా చూస్తున్నారు మెజారిటీ పిల్లలు మంచి జ్ఞాన సాగరులుగా అయ్యారు, కానీ పూర్తి శక్తిశాలిగా లేరు. శాతంలో ఉన్నారు.

బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను తన బిడ్డ నుండి సర్వ ఖజానాలకు యజమానిగా చేశారు, అందరికీ అన్ని ఖజానాలను ఇచ్చారు. తక్కువ, ఎక్కువ ఇవ్వలేదు. ఎందుకంటే లెక్కపెట్టలేనంత ఖజానా, బేహద్ ఖజానా. అందువలన ప్రతి ఒక్కరినీ పిల్లల నుండి బేహద్ యజమానిగా చేశారు. తండ్రి బేహద్, హద్దులోని తండ్రి కాదు, బేహద్ తండ్రి మరియు బేహద్ ఖజానా మరి మీ దగ్గర కూడా ఖజానా బేహద్‌గా ఉందా! మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఖజానా సదా ఉంటుందా లేక అప్పుడప్పుడు దొంగతనం జరుగుతుందా? మాయం అయిపోతుందా? బాబా ధ్యాస ఎందుకు ఇప్పిస్తున్నారు? అలజడి కాకండి, స్వమానంలో స్థితులై ఉండండి. 63 జన్మల నుండి అలజడి యొక్క అనుభవీలే. ఇప్పుడు ఇంకా కావాలా? అలసిపోలేదా? ఇప్పుడు స్వమానంలో ఉండాలి అంటే మీ యొక్క ఉన్నతోన్నత గౌరవంలో ఉండాలి. ఎందువలన? ఎంత సమయం గడిచిపోయింది? 70 వ సం॥రం జరుపుకుంటున్నారు. స్వయం యొక్క గ్రహింపు అనగా స్వమానాన్ని గ్రహించి స్వమానంలో ఉండాలి. సమయానుసారంగా సదా అనే మాటని ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. మాటని అండర్‌లైన్ చేసుకోవటం కాదు, ప్రత్యక్ష జీవితంలో సదా అనే విషయంపై ధ్యాస పెట్టాలి. ఉండాలి.... ఉంటాము.... చేస్తూ ఉన్నాము.... చేసేస్తాం.... ఇవి బేహద్ పిల్లల నుండి యజమాని అయిన వారి మాటలు కావు. పొందవలసినదేదో పొందాము అనే బేహద్ మాట అందరి నోటి

Created by Universal Document Converter

నుండి రావాలి. పొందుతూ ఉన్నాము.... అనే మాట బేహద్ తండ్రి యొక్క బేహద్ పిల్లలు అనకూడదు. పొందాము అనాలి. బాప్‌దాదాని పొందారు, నా బాబా అన్నారు, అంగీకరించారు. తెలుసుకున్నారు మరియు అంగీకరించారు కూడా కనుక పొందాము అనే బేహద్ మాట అనాలి. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు పిల్లలు స్వమానంలో అప్పుడప్పుడు ఉంటున్న కారణంగా సమయం యొక్క గొప్పతనాన్ని కూడా తక్కువగా స్మృతిలో ఉంచుకుంటున్నారు. 1. స్వమానం 2. సమయం యొక్క గొప్పతనం. మీరు సాధారణమైన వారు కాదు, పూర్వీకులు. మీ ఒక్కరిపై విశ్వంలోని ఆత్మలందరూ ఆధారపడి ఉన్నారు. మరి మీరు అలజడిలోకి వస్తే విశ్వంలోని ఆత్మల పరిస్థితి ఎలా ఉంటుంది? మహారథిగా పిలవబడే వారిపైనే విశ్వం అంతా ఆధారపడి ఉంటుంది అని అనుకోకండి. ఈరోజు క్రొత్త వారు చాలా మంది వచ్చారు. కొత్తవారైనా కానీ నా బాబా అని అంగీకరించారు కదా! అంగీకరించారా? వచ్చిన కొత్తవారు అంగీ కరించారా? తెలుసుకోవటం కాదు, అంగీకరించాలి. అంగీకరించేవారు చేతులెత్తండి. బాగా పైకి ఎత్తండి. కొత్త కొత్త వారు చేతులెత్తుతున్నారు. పాత వారు అయితే ఫక్కాయే కదా! కనుక ఎవరైతే నా బాబా అని అంగీకరించారో మరియు బాబా ఎవరినైతే నా పిల్లలు అని అంగీకరించారో వారందరు విశ్వానికి బాధ్యులే. ఎందుకు? నేను బ్రహ్మాకుమార్ లేదా బ్రహ్మాకుమారిని అని భావిస్తున్నారు కదా! బ్రహ్మాకుమారి, కుమారులా లేక శివకుమారి, కుమారులా? లేక ఇద్దరూనా? అయితే బందింపబడిపోయారు అంటే బాధ్యతా కిరీటం వచ్చేసింది. వచ్చేసిందా? బాధ్యతా కిరీటం ఉందా పాండవులు చెప్పండి. కిరీటం బరువుగా అనిపించటం లేదు కదా! తేలికే కదా! కిరీటమే ప్రకాశవంతమైనది. ప్రకాశం ఎంత తేలికైనది! సమయం యొక్క గొప్పతనం కూడా ధ్యాసలో ఉంచుకోండి. సమయం అనేది అడిగి రాదు. సమయం గురించి కొంచెం సుమారుగా తెలిస్తే బావుంటుంది అని ఇప్పటికీ కొంతమంది పిల్లలు అంటున్నారు లేదా ఆలోచిస్తున్నారు. 20 సం॥లు ఉందా, 10 సం॥లు ఉందా అనేది తెలియాలనుకుంటున్నారు. కానీ బాప్‌దాదా అంటున్నారు – సమయం యొక్క అంతిమ వినాశనం గురించి వదిలేయండి. మీ శరీరం యొక్క వినాశనం గురించి మీకు తెలుసా? నేను ఫలానా తారీఖున శరీరం వదిలేస్తాను అని తెలిసిన వారు ఎవరైనా ఉన్నారా? ఎవరికైనా తెలుసా? ఈరోజుల్లో బ్రాహ్మణులు మరజీవ భోగ్‌లు చాలా చేయించుకుంటున్నారు. నమ్మకం ఏదీ లేదు. కనుక 1. సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి. ఇది చిన్న యుగం. ఆయుష్షు చిన్నది కానీ చాలా ఉన్నతోన్నత ప్రాప్తి పొందే సమయం. ఎందుకంటే చాలా ఉన్నతోన్నత మైన తండ్రి ఈ చిన్న యుగంలోనే వస్తారు, ఇతర పెద్ద యుగాల్లో రారు. కల్పమంతటి ప్రాప్తి యొక్క బీజాన్ని వేసుకునే సమయం ఇదే. విశ్వరాజ్యం ప్రాప్తింపచేసుకోవాలన్నా, పూజ్యులుగా అవ్వాలన్నా ఇదే సమయం. కల్పమంతటి ప్రాప్తి యొక్క బీజాన్ని నాటే సమయం ఇదే. డబల్ ప్రాప్తిని పొందే సమయం ఇది. భక్తి యొక్క ఫలం కూడా ఇప్పుడే లభిస్తుంది మరియు ప్రత్యక్షఫలం కూడా ఇప్పుడే లభిస్తుంది. ఇప్పుడిప్పుడే చేస్తారు, ఇప్పుడిప్పుడే పొందుతారు. ప్రత్యక్షఫలం లభిస్తుంది మరియు భవిష్యత్తు కూడా తయారవుతుంది. కల్పమంతా చూడండి, ఇటువంటి యుగం ఏదైనా ఉందా? ఎందుకంటే ఈ సమయంలోనే బాప్‌దాదా ప్రతి బిడ్డ యొక్క అరచేతిలో చాలా పెద్ద బహుమతిని ఉంటారు. మీ కానుక మీకు జ్ఞాపకం ఉందా? స్వర్గ రాజ్య భాగ్యం. కొత్త ప్రపంచం యొక్క స్వర్గ బహుమతి ప్రతి ఒక్కరి చేతికి ఇచ్చారు. ఇంత గొప్ప బహుమతి ఇచ్చారు, ఎప్పుడూ

Created by Universal Document Converter

ఇవ్వరు మరియు ఇవ్వలేరు. ఇప్పుడే లభిస్తుంది. ఇప్పుడే మీరు మాస్టర్ సర్వశక్తివంతులు అవుతారు, ఇతర యుగాలలో మాస్టర్ సర్వశక్తివాన్ పదవి లభించదు. 2. స్వయంయొక్క స్వమానంలో కూడా ఏకాగ్రంగా ఉండండి మరియు సమయం యొక్క గొప్పతనాన్ని కూడా తెలుసుకోండి. స్వయం మరియు సమయం. స్వయం యొక్క స్వమానం మరియు సమయం యొక్క మహత్యం. సోమరిగా కాకండి. 70 సం॥లు గడిచిపోయినవి. ఇప్పుడు కూడా సోమరిగా అయితే మిగిలి ఉన్న ప్రాప్తిని కూడా తక్కువ చేసుకుంటారు. ఎంత ముందుకి వెళ్తూ ఉంటారో అంతగా సోమరితనం వస్తూ ఉంటుంది. చాలా మంచిగా ఉన్నాము, చాలా మంచిగా వెళ్ళిపోతాం, చేరిపోతాం, వెనుక ఉండిపోము చూడండి, అయిపోతుంది .... ఇదే సోమరితనం మరియు సూక్ష్మ నిర్లక్ష్యం. ఎప్పుడో అంటే అది సోమరితనం, ఇప్పుడే అంటే అది తక్షణదానం మహాపుణ్యం. ఈరోజు ఇప్పుడు మొదటి అవకాశం కదా! కనుక బాప్‌దాదా ధ్యాస ఇప్పిస్తున్నారు. ఈ సీజన్ అంతటిలో స్వమానం నుండి దిగిపోకూడదు, సమయం యొక్క గొప్పతనాన్ని మరువకూడదు. సంసిద్ధంగా, తెలివిగా, జాగ్రత్తగా ఉండండి. ప్రియమైనవారు కదా! ఎవరితో ప్రేమ ఉంటుందో వారి బలహీనత లేదా చిన్న లోపాన్ని కూడా చూడలేరు. చెప్పాను కదా! ఆఖరి నెంబరు బిడ్డపై కూడా బాబాకి అతి ప్రేమ ఉంటుంది. ఆఖరి నెంబరు అయినా బిడ్డే కదా! సీజన్ భారతీయులది అయినా కానీ డబల్ విదేశీయులు తక్కువ కాదు. డబల్ విదేశీయులు లేకుండా ఏ మిలనం ఉండదు. అది వారి అద్భుతం. డబల్ విదేశీయులు చేతులెత్తండి. చూడండి, ఎంతమంది ఉన్నారో! స్పెషల్ సీజన్ అయిపోయింది, అయినా కానీ ఎంతమంది వచ్చారో చూడండి. శుభాకాంక్షలు. మంచిది, రండి, చాలా చాలా శుభాకాంక్షలు.

విన్నారా! ఇప్పుడు ఏమి చేయాలి? ఈ సీజన్‌లో ఏమేమి చేయాలో హోమ్‌వర్క్ ఇచ్చేశాను. స్వయం గురించి తెలుసుకోండి, ఇతరుల గురించి కాదు. స్వయాన్ని గ్రహించండి, సత్యమైన బంగారం అవ్వండి. ఎవరైతే నా బాబా అన్నారో వారందరు బాబా వెంట రావాలి అని బాప్‌దాదా అనుకుంటు న్నారు. గుంపులో వెళ్ళటం కాదు. బాప్‌దాదా వెంట శ్రీమతం అనే చేయి పట్టుకుని వెళ్ళాలి ఆ తర్వాత బ్రహ్మాబాబాతో పాటు మొదటి రాజ్యంలోకి రావాలి. క్రొత్త ఇంటిలోనే మజాగా ఉంటుంది కదా! ఒక నెల గడిచినా కానీ పాతదే కదా! కొత్త ఇల్లు, కొత్త ప్రపంచం, కొత్త పద్ధతి, కొత్త ఆచార వ్యవహారాలు. ఇలా బ్రహ్మాబాబాతో పాటు వెంట రాజ్యంలోకి రావాలి. 3. బ్రహ్మాబాబా అంటే మాకు చాలా ప్రేమ అని అందరూ అంటారు కదా! ప్రేమకి గుర్తు ఏమిటి? వెంట ఉండటం, వెంట నడవటం, వెంట రావటం. ఇదే ప్రేమకి రుజువు. ఇష్టమేనా? వెంటే ఉండాలి, వెంటే నడవాలి, వెంటే రావాలి ఇష్టమేనా? ఇష్టమేనా? ఇష్టమైన వస్తువుని ఎవరైనా వదిలేస్తారా? బాబాకి ప్రతి బిడ్డపై ఉండే ప్రేమ ఎలాంటిదంటే వెంటే రావాలి అని ఉంటుంది, వెనుక వెనుక రాకూడదు. ఖాతా ఏదైనా మిగిలిపోతే ధర్మరాజు శిక్షల కొరకు ఆగవలసి ఉంటుంది. చేతిలో చేయి వేసి రారు, వెనుక వస్తారు. మజా దేనిలో ఉంటుంది? వెంట వెళ్ళటంలోనే మజా ఉంటుంది కదా! అయితే ఫక్కా ప్రతిజ్ఞయే కదా! వెంటే వెళ్ళాలి అని ఫక్కా ప్రతిజ్ఞయేనా? లేక వెనుక వస్తారా? చేతులు అయితే బాగా ఎత్తుతారు. ఆ చేతులని చూసి బాప్‌దాదా సంతోషపడతారు. కానీ శ్రీమతం అనే చేయి ఎత్తాలి. శివబాబాకి అయితే చేయి ఉండనే ఉండదు, బ్రహ్మాబాబాకి మరియు ఆత్మకి కూడా చేతులు ఉండవు. అంటే శ్రీమతం అనే చేయి పట్టుకుని వెళ్ళాలి. వస్తారు కదా! చేతులు ఊపండి.

Created by Universal Document Converter

ఒక్కరు కూడా వెనుక ఉండకూడదు, అందరు వెనువెంట వెళ్ళాలి అని బాప్‌దాదా అనుకుంటారు. కనుక సదా తయారుగా ఉండాలి. మంచిది. ఇప్పుడు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరి రిజిష్టర్ చూస్తూ ఉంటారు. ప్రతిజ్ఞ చేశారు మరియు నిలుపుకున్నారు అంటే లాభం పొందారు. కనుక కేవలం ప్రతిజ్ఞ చేయటం కాదు, లాభం పొందాలి. మంచిది. ఇప్పుడు అందరు ధృడ సంకల్పం చేయండి. ధృడ సంకల్పం యొక్క స్థితిలో స్థితులై కూర్చోండి. చేయాల్సిందే మరియు నడవలసిందే. వెంట నడవాలి. ఇప్పుడు ఈ ధృడ సంకల్పం స్వయంతో చేయండి. ఈ స్థితిలో స్థితులైపోండి. చేస్తాం, చేస్తాం అనకూడదు, చేయాల్సిందే. మంచిది.

నలువైపుల ఉన్న డబల్ సేవాధారి పిల్లలకు, నలువైపుల ఉన్న సదా ఏకాగ్రంగా స్వమానం అనే సీట్‌పై సెట్ అయి ఉండే బాప్‌దాదా యొక్క మస్తక మణులకు, నలువైపుల ఉన్నటువంటి సమయం యొక్క మహత్యాన్ని తెలుసుకుని తీవ్ర పురుషార్థం యొక్క ఉదాహరణ ఇచ్చే సుపుత్రులకి, నలువైపుల ఉన్న ఉత్సాహ ఉల్లాసాలనే రెక్కలతో సదా ఎగురుతూ మరియు ఎగిరింప చేసే డబల్ లైట్ ఫరిస్తా పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. సమయం యొక్క గొప్పతనం ఏమిటి?
2. ఇప్పుడు ఏ రెండు విషయాలను జ్ఞాపకం ఉంచుకోవాలి?
3. ప్రేమకి గుర్తు ఏమిటి?

## జ్వాలాముఖి తపస్సు ద్వారా " నేను " అనే తోకను కాల్చి బాప్‌దాదా సమానంగా అవ్వండి అప్పుడు సమాప్తి సమీపంగా వస్తుంది ...... 30-11-2006

ఈరోజు తరగని అవినాశి ఖజానాలకు యజమాని అయిన బాప్‌దాదా తన నలువైపుల ఉన్న సంపన్న పిల్లల యొక్క జమ ఖాతాను చూస్తున్నారు. మూడు రకాల ఖాతాలను చూస్తున్నారు. 1.స్వ పురుషార్థం ద్వారా శ్రేష్ఠ ప్రాలబ్ధం యొక్క జమ ఖాతా 2. సదా సంతుష్టంగా ఉంటూ, సంతుష్టం చేయటం ద్వారా ఆశీర్వాదాల ఖాతా 3. మనసా, వాచా, కర్మణా, సంబంధ సంపర్కాల ద్వారా బేహద్ నిస్వార్థ సేవ ద్వారా పుణ్య ఖాతా. మీరందరు కూడా మీ యొక్క ఈ మూడు ఖాతాలను పరిశీలించుకుంటూ ఉంటూనే ఉంటారు. ఈ మూడు ఖాతాలు ఎంతగా జమ అయినవి? జమ అయినదా, లేదా అనే దానికి గుర్తు - సదా సర్వుల పట్ల, స్వయం పట్ల సంతుష్టతా స్వరూపంగా, సర్వుల పట్ల శుభ భావన, శుభ కామన మరియు సదా స్వయాన్ని సంతోషవంత, అదృష్టవంత స్థితిలో అనుభవం చేసుకోవటం. రెండు ఖాతాల యొక్క గుర్తు స్వయంలో అనుభవం అవుతుందా అని పరిశీలించుకోండి. 2. ఈ సర్వ ఖజానాలను జమ చేసుకునే తాళంచెవి - నిమిత్త భావం, నిర్మాణ భావం, నిస్వార్థ భావం. పరిశీలించుకుంటూ వెళ్ళండి. తాళంచెవి నెంబరు ఏమిటో తెలుసా? నెంబరు - మూడు బిందువులు.

Created by Universal Document Converter

ఒక్కరు కూడా వెనుక ఉండకూడదు, అందరు వెనువెంట వెళ్ళాలి అని బాప్‌దాదా అనుకుంటారు. కనుక సదా తయారుగా ఉండాలి. మంచిది. ఇప్పుడు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరి రిజిష్టర్ చూస్తూ ఉంటారు. ప్రతిజ్ఞ చేశారు మరియు నిలుపుకున్నారు అంటే లాభం పొందారు. కనుక కేవలం ప్రతిజ్ఞ చేయటం కాదు, లాభం పొందాలి. మంచిది. ఇప్పుడు అందరు ధృడ సంకల్పం చేయండి. ధృడ సంకల్పం యొక్క స్థితిలో స్థితులై కూర్చోండి. చేయాల్సిందే మరియు నడవలసిందే. వెంట నడవాలి. ఇప్పుడు ఈ ధృడ సంకల్పం స్వయంతో చేయండి. ఈ స్థితిలో స్థితులైపోండి. చేస్తాం, చేస్తాం అనకూడదు, చేయాల్సిందే. మంచిది.

నలువైపుల ఉన్న డబల్ సేవాధారి పిల్లలకు, నలువైపుల ఉన్న సదా ఏకాగ్రంగా స్వమానం అనే సీట్‌పై సెట్ అయి ఉండే బాప్‌దాదా యొక్క మస్తక మణులకు, నలువైపుల ఉన్నటువంటి సమయం యొక్క మహత్యాన్ని తెలుసుకుని తీవ్ర పురుషార్థం యొక్క ఉదాహరణ ఇచ్చే సుపుత్రులకి, నలువైపుల ఉన్న ఉత్సాహ ఉల్లాసాలనే రెక్కలతో సదా ఎగురుతూ మరియు ఎగిరింప చేసే డబల్ లైట్ ఫరిస్తా పిల్లలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. సమయం యొక్క గొప్పతనం ఏమిటి?
2. ఇప్పుడు ఏ రెండు విషయాలను జ్ఞాపకం ఉంచుకోవాలి?
3. ప్రేమకి గుర్తు ఏమిటి?

## జ్వాలాముఖి తపస్సు ద్వారా " నేను " అనే తోకను కాల్చి బాప్‌దాదా సమానంగా అవ్వండి అప్పుడు సమాప్తి సమీపంగా వస్తుంది ...... 30-11-2006

ఈరోజు తరగని అవినాశి ఖజానాలకు యజమాని అయిన బాప్‌దాదా తన నలువైపుల ఉన్న సంపన్న పిల్లల యొక్క జమ ఖాతాను చూస్తున్నారు. మూడు రకాల ఖాతాలను చూస్తున్నారు. 1.స్వ పురుషార్థం ద్వారా శ్రేష్ట ప్రాలబ్దం యొక్క జమ ఖాతా 2. సదా సంతుష్టంగా ఉంటూ, సంతుష్టం చేయటం ద్వారా ఆశీర్వాదాల ఖాతా 3. మనసా, వాచా, కర్మణా, సంబంధ సంపర్కాల ద్వారా బేహద్ నిస్వార్థ సేవ ద్వారా పుణ్య ఖాతా. మీరందరు కూడా మీ యొక్క ఈ మూడు ఖాతాలను పరిశీలించుకుంటూ ఉంటూనే ఉంటారు. ఈ మూడు ఖాతాలు ఎంతగా జమ అయినవి? జమ అయినదా, లేదా అనే దానికి గుర్తు - సదా సర్వుల పట్ల, స్వయం పట్ల సంతుష్టతా స్వరూపంగా, సర్వుల పట్ల శుభ భావన, శుభ కామన మరియు సదా స్వయాన్ని సంతోషవంత, అదృష్టవంత స్థితిలో అనుభవం చేసుకోవటం. రెండు ఖాతాల యొక్క గుర్తు స్వయంలో అనుభవం అవుతుందా అని పరిశీలించుకోండి. 2. ఈ సర్వ ఖజానాలను జమ చేసుకునే తాళంచెవి - నిమిత్త భావం, నిర్మాణ భావం, నిస్వార్థ భావం. పరిశీలించుకుంటూ వెళ్ళండి. తాళంచెవి నెంబరు ఏమిటో తెలుసా? నెంబరు - మూడు బిందువులు.

Created by Universal Document Converter

1. ఆత్మ బిందువు 2. బాబా బిందువు 3. డ్రామా బిందువు. మీ అందరి వద్ద తాళంచెవి ఉంది కదా! తెరిచి ఖజానాలను చూసుకుంటూ ఉంటున్నారు కదా! ఈ అన్ని ఖజానాల వృద్ధి యొక్క విధి - ధృడత. ధృడత ఉన్నట్లయితే ఇది అవుతుందా, అవ్వదా అనే సంకల్పం ఏ కార్యంలోనూ ఉత్పన్నం అవ్వదు. జరిగే ఉంది, తయారయ్యే ఉంది ఇదే ధృడ స్థితి. జరుగుతుందా, జమ అవుతుందా, అవ్వదా, చేయటం అయితే చేస్తున్నాం, అవ్వాలి ఇలా అనరు. ధృడత గల వారు నిశ్చయబుద్ధిగా, నిశ్చింతగా మరియు నిశ్చిత అనుభవం చేసుకుంటారు.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - సర్వ ఖజానాలను ఎక్కువలో ఎక్కువగా జమ చేసుకోవాలంటే మన్మనాభవ మంత్రాన్ని యంత్రంగా చేస్కోండి. దీని ద్వారా స్వతహాగా బాబా తోడుగా మరియు సమీపంగా ఉన్నట్లు అనుభవం అవుతుంది. దీనిలో మూడు రూపాలు 1.బాబాకి సమీపంగా (పాస్) ఉండాలి. 2. జరిగిపోయినదానిని జరిగిపోయినదిగా (పాస్) భావించాలి. 3. పాస్ విత్ ఆనర్ అవ్వాలి. ఇలా మూడు రకాలుగా పాస్ అయితే రాజ్యాధికారి అయ్యేటందుకు పూర్తి పాస్ (హక్కు) లభిస్తుంది. పూర్తి హక్కు తీసుకున్నారా, లేదా? పూర్తి హక్కు పొందిన వారు చేతులెత్తండి. తీసుకోలేదా, తీసుకున్నారా? మొదటి వరుసలోని వారు చేతులు ఎత్తటం లేదు, తీసుకోవాలా మీరు? ఇప్పుడు ఇంకా సంపూర్ణం కాలేదు అందువలన అని అనుకుంటున్నారా! కానీ నిశ్చయబుద్ధి తప్పక విజయీ అవుతారు. లేక అవ్వాలా? ఇప్పుడు సమయం మరియు భక్తుల పిలుపు, మీ మనస్సు యొక్క ధ్వని ఏమిటి? ఇప్పుడిప్పుడే సంపన్నంగా మరియు సమానంగా అవ్వవలసిందే. అవుతాం, ఆలోచిస్తాం, చేస్తాం.... అంటారా? ఇప్పుడు సమయానుసారంగా ప్రతి సమయం ఎవర్‌రెడీగా ఉండే పాఠం పక్కాగా ఉండాల్సిందే. నా బాబా అంటున్నారు, మధురమైన బాబా ప్రియమైన బాబా అని అంగీకరిస్తున్నారు. మరి ప్రియమైనవారి సమానంగా అవ్వటం శ్రమ అనిపించదు కదా!

బాప్‌దాదా చూశారు, 3.సమయానుసారంగా సమానంగా అవ్వటంలో విఘ్నం వేసేది చాలా ప్రసిద్ధమైన మాట, అది అందరికీ తెలుసు మరియు అనుభవీలు. ఆ మాట-నేను. నేను అనే భావం. కనుకనే బాప్‌దాదా గతంలో కూడా చెప్పారు-ఎప్పుడైతే నేను అనే మాట మాట్లాడతారో అప్పుడు కేవలం నేను అనకండి, నేను ఆత్మ అని కలిపి మాట్లాడండి. నేను అనే మాట అప్పుడప్పుడు అభిమానాన్ని తీసుకువస్తుంది. దేహాభిమానం యొక్క నేను అనే మాట వలన, ఆత్మాభిమాని నేను వలన కాదు. దేహాభిమానంతో కూడిన నేను అనే మాట అభిమానాన్ని తీసుకువస్తుంది మరియు అవమానాన్ని కూడా తీసుకువస్తుంది. అప్పుడప్పుడు బలహీనంగా కూడా చేస్తుంది. అందువలన ఈ దేహాభిమానపు నేను అనే భావాన్ని కలలో కూడా రానివ్వకండి.

బాప్‌దాదా చూశారు, స్నేహంలో మెజారిటీ పాస్ అయిపోయారు. మీ అందరినీ ఇక్కడికి తీసుకువచ్చింది ఏది? విమానంలో వచ్చినా, రైలులో వచ్చినా, బస్సులో వచ్చినా కానీ వాస్తవానికి బాప్‌దాదాపై స్నేహం అనే విమానంలో ఇక్కడకు చేరుకున్నారు. ఎలా అయితే స్నేహంలో పాస్ అయ్యారో అలాగే సమానంగా అవ్వటంలో కూడా పాస్‌విత్‌ఆనర్ అయి చూపించే అద్భుతం చేయండి. ఇష్టమేనా? సమానంగా అవ్వటం ఇష్టమేనా? ఇష్టమే కానీ తయారవ్వటంలో కొంచెం శ్రమ. సమానంగా అయిపోతే సమాప్తి ఎదురుగా వస్తుంది. తయారు కావలసిందే అని మనస్సులో ప్రతిజ్ఞ చేస్తున్నారు కానీ అప్పుడప్పుడు ప్రతిజ్ఞ బలహీనం అయిపోతుంది, పరీక్ష గట్టిగా

Created by Universal Document Converter

అయిపోతుంది. అందరు కావాలనుకుంటున్నారు కానీ కావాలనుకున్నది ఒకటి, జరుగుతున్నది మరొకటి. ఎందుకంటే ప్రతిజ్ఞ చేస్తున్నారు కానీ ధృడత లోపంగా ఉంటుంది. సమానత దూరం అయిపోతుంది, సమస్య ప్రబలం అయిపోతుంది. అయితే ఇప్పుడు ఏమి చేస్తారు? బాప్‌దాదాకి ఒక విషయం గురించి నవ్వు వస్తుంది, ఆ విషయం ఏమిటి? 4. అవ్వటానికి అయితే మహావీరులు కానీ శాస్త్రాలలో హనుమంతుడిని మహావీర్ అన్నారు మరియు తోక కూడా చూపించారు. ఈ తోక అంటే నేను అనే భావానికి గుర్తుగా చూపించారు. ఎప్పటి వరకు మహావీరులు ఈ తోకకి నిప్పు అంటించరో అప్పటి వరకు లంక అనగా పాత ప్రపంచం సమాప్తి అవ్వదు. ఇప్పుడు ఈ నేను, నేను అనే తోకను కాల్చండి అప్పుడు సమాప్తి సమీపంగా వస్తుంది. ఈ తోకను కాల్చేటందుకు జ్వాలాముఖి తపస్సు కావాలి. సాధారణ స్మృతి కాదు. జ్వాలాముఖి స్మృతి అవసరం. అందువలనే జ్వాలాదేవి యొక్క స్మృతిచిహ్నం ఉంది.

మరి, విన్నారా ఏమి చేయాలో? సమానంగా అవ్వవలసిందే మరియు సమాప్తిని సమీపంగా తీసుకురావలసిందే అనే ధ్వని మనస్సులో మారుమ్రోగుతూ ఉండాలి. సంగమయుగం చాలా బావుంది కదా, ఇక సమాప్తి ఎందుకు అని మీరు అంటారు. కానీ మీరు బాబా సమానంగా దయాళువు, కృపాళువు, దయాహృదయ ఆత్మలు. కనుక ఈనాటి దు:ఖీ, భక్తాత్మలపై దయ చూపించండి. దయాహృదయులు అవ్వండి. దు:ఖం పెరిగిపోతూ ఉంది. దు:ఖీలపై దయ చూపించి వారిని ముక్తిధామానికి పంపండి. కేవలం వాచా సేవ కాదు, మనసా మరియు వాచా రెండూ వెనువెంట ఉండటం ఇప్పుడు అవసరం. 5. ఒకే సమయంలో రెండు సేవలు వెనువెంట ఉండాలి. సేవకి అవకాశం లభించాలి అని ఆలోచించకండి, నడుస్తూ, తిరుగుతూ మీ ముఖం ద్వారా, నడవడిక ద్వారా బాబా యొక్క పరిచయం ఇస్తూ వెళ్ళండి. మీ ముఖం బాబా పరిచయాన్ని ఇవ్వాలి. మీ నడవడిక బాబాను ప్రత్యక్షం చేస్తూ ఉండాలి. ఇలా సదా సేవాధారి భవ!

బాప్‌దాదా ఎదురుగా స్థూలంగా అయితే మీరందరు ఎదురుగా ఉన్నారు కానీ సూక్ష్మ స్వరూపంలో నలువైపుల ఉన్న పిల్లలు మనస్సులో ఉన్నారు. కొందరు వింటున్నారు, కొందరు చూస్తున్నారు. దేశవిదేశాలలోని పిల్లలు ఈ - మెయిల్స్ ద్వారా, ఉత్తరాల ద్వారా, సందేశాల ద్వారా ప్రియస్మృతులు పంపారు. అందరి పేరు మీదుగా బాప్‌దాదాకి స్మృతి లభించింది. అయితే బాప్‌దాదా మనస్సులోనే పిల్లలందరినీ ఎదురుగా చూస్తూ పాట పాడుతూ ఉన్నారు - ఓహో పిల్లలూ! ఓహో!! ప్రతి ఒక్కరికీ ఈ సమయంలో స్మృతి ప్రత్యక్ష రూపంలో ఉంటుంది. ఫలానా వారి స్మృతి తెల్పండి, ఫలానా వారి స్మృతి తెల్పండి అని వేర్వేరుగా పంపిస్తారు. కానీ బాబా అంటారు, మీ సందేశం సాధనాల ద్వారా తర్వాత అందుతుంది కానీ మీ స్నేహ సంకల్పం సాధనాల కంటే ముందే చేరుతుంది. సరేనా! మంచిది.

మంచిది, ఇప్పుడు ఏ ధృడ సంకల్పం చేస్తున్నారు. సఫలత నా జన్మసిద్ధఅధికారం, విజయం మా కంఠహారం అనే సంకల్పంలో, నిశ్చయం మరియు ఆత్మిక నషాలో అనుభవీ స్వరూపంగా అయ్యి కూర్చోండి.

**మంచిది, నలువైపుల ఉన్న నిశ్చింతా చక్రవర్తులకి, నిశ్చింత స్థితిలో స్థితులయ్యే పిల్లలకు, సర్వ ఖజానాలతో సంపన్నమై ప్రపంచంలోకెల్లా ధనవంతులైన పిల్లలందరికీ, సదా ఉత్సాహ ఉల్లాసాల యొక్క రెక్కలతో ఎగిరేకళలో ఉండే పిల్లలకు, సదా సమాప్తిని సమీపంగా తీసుకువచ్చే బాప్‌దాదా**

Created by Universal Document Converter

సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్ఫూర్వక ఆశీర్వాదాలు, వరదాత యొక్క వరదానం మరియు నమస్తే.

ప్రశ్నలు

1. పురుషార్థంలో ఏ మూడు ఖాతాలను జమ చేసుకోవాలి మరియు జమ అయిన దానికి గుర్తు ఏమిటి?
2. సర్వ ఖజానాలను జమ చేసుకునే తాళంచెవి ఏమిటి? విధి ఏమిటి?
3. బాబా సమానంగా అవ్వటంలో విఘ్నం వేసే ప్రసిద్ధ మాట ఏది?
4. నేను అనే తోకను ఏవిధంగా కాల్చాలి?
5. ఏ రెండు రకాల సేవలు చేయాలి?

## స్మృతి స్వరూపంగా, అనుభవీ స్వరూపంగా అయ్యి తీవ్రవేగంతో సెకనులో పరివర్తన చేసుకుని పాస్ విత్ ఆనర్‌గా అవ్వండి ......15-12-2006

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి పిల్లల మస్తకంలో మెరుస్తున్న మూడు విశేష భాగ్యరేఖలను చూస్తున్నారు. అందరి మస్తకం భాగ్యరేఖలతో మెరుస్తూ ఉంది. 1. పరమాత్మ పాలన యొక్క భాగ్యరేఖ.
2. శ్రేష్టశిక్షకుని ద్వారా శిక్షణ యొక్క భాగ్యరేఖ. 3. సద్గురువు ద్వారా శ్రీమతం యొక్క భాగ్యరేఖ. వాస్తవానికి మీ భాగ్యం అపారమైనది కానీ ఈరోజు విశేషంగా మూడు రేఖలు చూస్తున్నారు. మీరు కూడా మీ మస్తకంలో మెరుస్తున్న రేఖలను అనుభవం చేసుకుంటున్నారు కదా! అన్నింటికంటే శ్రేష్టమైనది - పరమాత్మ ప్రేమ యొక్క పాలనా రేఖ. ఎలా అయితే బాబా ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా పరమాత్మ పాలన కూడా ఉన్నతోన్నతమైనది. ఈ పాలన కొద్దిమందికే ప్రాపిస్తుంది కానీ మీరందరు ఈ పాలనకు పాత్రులు అయ్యారు. ఈ పాలన మొత్తం కల్పంలో పిల్లలైన మీకు ఒకేసారి లభిస్తుంది. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లభించదు. ఈ పరమాత్మ పాలన, పరమాత్మ ప్రేమ, పరమాత్మ ప్రాప్తులు కోట్లలో కొద్దిమంది ఆత్మలకే అనుభవం అవుతాయి. మీరందరు అనుభవీలే కదా! అనుభవం ఉందా? పాలన యొక్క అనుభవం కూడా ఉంది, చదువు మరియు శ్రీమతం యొక్క అనుభవం కూడా ఉంది. అనుభవీమూర్తులు. సదా మీ మస్తకంలో ఈ భాగ్యసితార మెరుస్తూ కనిపిస్తుందా? సదా కనిపిస్తుందా? అప్పుడప్పుడు డీలా అయిపోతుందా? డీలా అవ్వకూడదు. సితార యొక్క మెరుపు డీలా అవుతుంది అంటే దానికి కారణం ఏమిటో తెలుసా?

బాప్‌దాదా కారణం ఏమి చూసారంటే స్మృతి స్వరూపంగా అవ్వలేదు. నేను ఆత్మను అని ఆలోచిస్తున్నారు, ఆలోచనా స్వరూపంగా అవుతున్నారు కానీ స్మృతిస్వరూపంగా తక్కువగా అవుతున్నారు. ఎంత వరకు సదా స్మృతిస్వరూపంగా అవ్వరో అంతవరకు సమర్థస్వరూపంగా కాలేరు స్మృతియే సమర్థతను ఇస్తుంది. స్మృతిస్వరూపులే సమర్థస్వరూపులు. అందువలనే భాగ్యసితార

Created by Universal Document Converter

సమాన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్ఫూర్వక ఆశీర్వాదాలు, వరదాత యొక్క వరదానం మరియు నమస్తే.

ప్రశ్నలు

1. పురుషార్థంలో ఏ మూడు ఖాతాలను జమ చేసుకోవాలి మరియు జమ అయిన దానికి గుర్తు ఏమిటి?
2. సర్వ ఖజానాలను జమ చేసుకునే తాళంచెవి ఏమిటి? విధి ఏమిటి?
3. బాబా సమానంగా అవ్వటంలో విఘ్నం వేసే ప్రసిద్ధ మాట ఏది?
4. నేను అనే తోకను ఏవిధంగా కాల్చాలి?
5. ఏ రెండు రకాల సేవలు చేయాలి?

## స్మృతి స్వరూపంగా, అనుభవీ స్వరూపంగా అయ్యి తీవ్రవేగంతో సెకనులో పరివర్తన చేసుకుని పాస్ విత్ ఆనర్‌గా అవ్వండి ......15-12-2006

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్నటువంటి పిల్లల మస్తకంలో మెరుస్తున్న మూడు విశేష భాగ్యరేఖలను చూస్తున్నారు. అందరి మస్తకం భాగ్యరేఖలతో మెరుస్తూ ఉంది. 1. పరమాత్మ పాలన యొక్క భాగ్యరేఖ.
2. శ్రేష్ఠశిక్షకుని ద్వారా శిక్షణ యొక్క భాగ్యరేఖ. 3. సద్గురువు ద్వారా శ్రీమతం యొక్క భాగ్యరేఖ. వాస్తవానికి మీ భాగ్యం అపారమైనది కానీ ఈరోజు విశేషంగా మూడు రేఖలు చూస్తున్నారు. మీరు కూడా మీ మస్తకంలో మెరుస్తున్న రేఖలను అనుభవం చేసుకుంటున్నారు కదా! అన్నింటికంటే శ్రేష్ఠమైనది - పరమాత్మ ప్రేమ యొక్క పాలనా రేఖ. ఎలా అయితే బాబా ఉన్నతోన్నతమైనవారో అదేవిధంగా పరమాత్మ పాలన కూడా ఉన్నతోన్నతమైనది. ఈ పాలన కొద్దిమందికే ప్రాపిస్తుంది కానీ మీరందరు ఈ పాలనకు పాత్రులు అయ్యారు. ఈ పాలన మొత్తం కల్పంలో పిల్లలైన మీకు ఒకేసారి లభిస్తుంది. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లభించదు. ఈ పరమాత్మ పాలన, పరమాత్మ ప్రేమ, పరమాత్మ ప్రాప్తులు కోట్లలో కొద్దిమంది ఆత్మలకే అనుభవం అవుతాయి. మీరందరు అనుభవీలే కదా! అనుభవం ఉందా? పాలన యొక్క అనుభవం కూడా ఉంది, చదువు మరియు శ్రీమతం యొక్క అనుభవం కూడా ఉంది. అనుభవీమూర్తులు. సదా మీ మస్తకంలో ఈ భాగ్యసితార మెరుస్తూ కనిపిస్తుందా? సదా కనిపిస్తుందా? అప్పుడప్పుడు డీలా అయిపోతుందా? డీలా అవ్వకూడదు. సితార యొక్క మెరుపు డీలా అవుతుంది అంటే దానికి కారణం ఏమిటో తెలుసా?

బాప్‌దాదా కారణం ఏమి చూసారంటే స్మృతి స్వరూపంగా అవ్వలేదు. నేను ఆత్మను అని ఆలోచిస్తున్నారు, ఆలోచనా స్వరూపంగా అవుతున్నారు కానీ స్మృతిస్వరూపంగా తక్కువగా అవుతున్నారు. ఎంత వరకు సదా స్మృతిస్వరూపంగా అవ్వరో అంతవరకు సమర్థస్వరూపంగా కాలేరు స్మృతియే సమర్థతను ఇస్తుంది. స్మృతిస్వరూపులే సమర్థస్వరూపులు. అందువలనే భాగ్యసితార

Created by Universal Document Converter

తక్కువగా మెరుస్తుంది. మిమ్మల్ని మీరు అడగండి - ఎక్కువ సమయం ఆలోచనా స్వరూపంగా అవుతున్నానా లేక స్మృతిస్వరూపంగా అవుతున్నానా అని. ఆలోచనా స్వరూపంగా అవ్వటం ద్వారా నేను ఇది, నేను అది ..... అని చాలా ఆలోచిస్తున్నారు కానీ స్మృతిస్వరూపంగా అవ్వని కారణంగా వ్యర్థ, సాధారణ సంకల్పాలు కూడా కలిసిపోతున్నాయి. వాస్తవానికి మీ అనాదిస్వరూపం - స్మృతిస్వరూపం నుండి సమర్థస్వరూపం. ఆలోచించేవారిగా కాదు, స్వరూపులు. మరియు ఆదిలో కూడా ఈ సమయంయొక్క స్మృతిస్వరూపానికి ప్రాలబ్దం ప్రాపిస్తుంది. అనాది, ఆది స్వరూపం కూడా స్మృతిస్వరూపమే మరియు ఈ అంతిమ సమయంలో కూడా స్మృతిస్వరూపంగా అవుతున్నారు. ఆది, అనాది మరియు అంత్యం మూడు కాలాలలో స్మృతిస్వరూపులు. ఆలోచనా స్వరూపులు కాదు. అందువలనే బాప్‌దాదా గతంలో కూడా చెప్పారు -1.వర్తమాన సమయంలో అనుభవీమూర్తిగా అవ్వటమే శ్రేష్టస్థితి. నేను ఆత్మను, పరమాత్మ లభించారు అని ఆలోచిస్తున్నారు కానీ అర్థం చేసుకోవటం మరియు అనుభవం చేసుకోవటంలో చాలా తేడా ఉంది. అనుభవీమూర్తులు ఎప్పుడు మాయతో మోసపోరు, దు:ఖం, అనుభవించరు. మధ్యమధ్యలో మాయ యొక్క ఆటలు చూస్తున్నారు లేదా ఆడుతున్నారు కూడా అంటే అనుభవీమూర్తులుగా అవ్వటంలో లోపమే. అనుభవం అనేది సర్వ శ్రేష్ట అధికారం. బాప్‌దాదా చూసారు - చాలా మంది పిల్లలు ఆలోచిస్తున్నారు కానీ స్వరూపం యొక్క అనుభూతి తక్కువగా ఉంది.

ఈరోజుల్లో ప్రపంచంలో ఆత్మలు చూడటం మరియు వినటం ద్వారా అలసిపోయారు కానీ అనుభవం ద్వారా ప్రాప్తి కోరుకుంటున్నారు. 2. అనుభవీలే అనుభవం చేయించగలరు. మరియు అనుభవీ ఆత్మ సదా ముందుకు వెళ్తూ ఉంటుంది మరియు ఎగురుతూ ఉంటుంది. ఎందుకంటే అనుభవీ ఆత్మలో ఉత్సాహ, ఉల్లాసాలు ప్రత్యక్షరూపంలో ఉంటాయి. కనుక పరిశీలన చేసుకోండి - ప్రతి పాయింట్ యొక్క అనుభవీమూర్తిగా అయ్యానా? అని. అనుభవం యొక్క అధికారం మీ యొక్క ప్రతి కర్మలో కనిపిస్తుందా? ప్రతి మాట మరియు ప్రతి సంకల్పం అనుభవం యొక్కఅధికారంతో ఉన్నాయా లేక కేవలం అర్థంచేసుకునే ఆధారంగానే ఉన్నాయా? అని పరిశీలన చేసుకోండి. 1. అర్థం చేసుకోవటం మరియు 2. అనుభవం చేసుకోవటం. ప్రతి సబ్జక్టులో, జ్ఞానం యొక్క పాయింట్స్ వర్ణన చేయటంలో బయట ఉపన్యాసకులు కూడా చాలా మంచిగా ఉపన్యాసం చెప్తారు కానీ ప్రతి వాక్యం యొక్క అనుభవీస్వరూపంగా అవ్వటమే జ్ఞానీ ఆత్మగా అవ్వటం. 3. యోగం జోడించేవారు, యోగంలో కూర్చునేవారు కూడా చాలామంది కానీ యోగం యొక్క అనుభవం అంటే శక్తిస్వరూపంగా అవ్వటం. శక్తిస్వరూపానికి పరిశీలన - ఏ సమయంలో ఏ శక్తి అవసరమో ఆ సమయంలో ఆ శక్తిని ఆహ్వానం చేసి నిర్విఘ్నస్వరూపంగా అవ్వాలి. ఒకవేళ ఒక శక్తి అయినా తక్కువగా ఉంటే, వర్ణన చేస్తున్నారు కానీ స్వరూపంగా కాకపోతే సమయానికి మోసపోతారు. మీకు సహనశక్తి కావాలి మీరు ఆ సమయంలో ఇముడ్చుకునేశక్తిని ఉపయోగిస్తే మిమ్మల్ని యోగయుక్త అనుభవీస్వరూపులు అనరు. నాలుగు సబ్జక్టులలో స్మృతిస్వరూపులు, అనుభవీస్వరూపులు అయిన వారి గుర్తు ఏమి ఉంటుంది? 4. స్థితిలో నిమిత్తభావం, వృత్తిలో సదా శుభ భావం, ఆత్మికభావం, నిస్వార్థభావం. వాయుమండలంలో లేక సంబంధ, సంపర్కంలో సదా నిర్మాణభావం, వాణీ సదా నిర్మలంగా ఉంటుంది. ఈ విశేషతలు అనుభవీమూర్తికి ప్రతి సమయం స్వతహాసంస్కారంగా ఉంటాయి. సంస్కారం స్వతహాగా

Created by Universal Document Converter

పనిచేస్తుంది, ఆలోచించవలసిన అవసరం లేదు. కనుక మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకోండి - నా యొక్క స్వతహా సంస్కారం ఏమిటి? అని. 5. ఒకవేళ ఏదైనా పాత సంస్కారం అంశమాత్రంగా అయినా ఉండిపోతే అది ప్రతి సమయం కార్యంలోకి వస్తూ, వస్తూ పక్కా సంస్కారంగా అయిపోతుంది. ఆ పాత సంస్కారాన్ని, పాత స్వభావాన్ని సమాప్తి చేసుకోవాలను కుంటున్నారు కానీ చేసుకోలేకపోతున్నారు, కారణం ఏమిటి? అన్నింటిలో జ్ఞానస్వరూపంగా అయితే అయ్యారు కానీ ఏది జరగకూడదు అనుకుంటున్నారో అది జరుగుతుంది దానికి కారణం ఏమిటి? పరివర్తన చేసుకునేశక్తి తక్కువగా ఉంది. పరివర్తనాశక్తి గురించి అర్థంచేసుకుంటున్నారు, వర్ణన కూడా చేస్తున్నారు, పరివర్తనాశక్తి యొక్క టాపిక్ గురించి వ్రాయండి లేక ఉపన్యాసం చెప్పండి అంటే దీనిలో అందరు తెలివైనవారే చాలా మంచిగా వ్రాయగలరు మరియు చెప్పగలరు మరియు ఇతరులు ఎవరైనా వస్తే వారికి కూడా ఏమీ పర్వాలేదు, పరివర్తన అవ్వండి అని చాలా మంచిగా చెప్తున్నారు. కానీ వర్తమాన సమయంయొక్క గొప్పతనం అనుసరించి ఇప్పుడు స్వయాన్ని పరివర్తన చేసుకోవటంలో సమయం పట్టకూడదు. సెకనులో పరివర్తన చేసుకునే శక్తి ఉండాలి. ఇది జరగకూడదు అని అర్థం చేసుకుంటున్నారు కానీ పరివర్తన చేసుకోలేకపోతున్నారు అంటే దానికి కారణం - ఆలోచిస్తున్నారు కానీ స్వరూపంగా అవ్వటంలేదు. మొత్తం రోజంతటిలో ఆలోచనా స్వరూపంగా ఎక్కువగా అవుతున్నారు స్మృతిస్వరూపం నుండి సమర్థస్వరూపంగా చాలా మంది తక్కువగా అవుతున్నారు. ఇప్పుడు సమయం తీవ్రవేగంతో వెళ్తుంది, తీవ్రపురుషార్థం చేసే సమయం, సాధారణ పురుషార్థం చేసే సమయం కాదు. 6. సెకనులో పరివర్తన అంటే అర్థం - స్మృతిస్వరూపం ద్వారా ఒక సెకనులో నిర్వికల్పంగా, వ్యర్థసంకల్పాల నుండి నివృత్తి అయిపోవాలి, ఎందుకు? మీరు సమయం యొక్క సమాప్తిని సమీపంగా తీసుకువచ్చే నిమిత్తులు. ఇప్పటి సమయం యొక్క మహత్వం ఆధారంగా అడుగులో కోట్ల సంపాదన ఉంది అని తెలుసుకున్నారు, పెంచుకోవటాన్ని ఎలా అయితే బుద్ధిలో ఉంచుకుంటు న్నారో అదేవిధంగా పోగొట్టుకోవటం కూడా బుద్ధిలో ఉంచుకోండి. అడుగులో కోట్లు సంపాదించుకోగలం అయితే అడుగులో కోట్లు పోగొట్టుకుంటున్నాం కదా! అవునా, కాదా? ఒక్క నిమిషం అనే రోజులు కూడా గడిచిపోయినవి, ఇతరులకు ఒక నిమిషం శాంతిగా ఉండండి అని చెప్తారు కానీ మీకు ఒక సెకను యొక్క విషయం అవ్వాలి. అవునా, కాదా అని ఆలోచించడానికి ఎంత సమయం పడుతుంది? సెకను పడుతుంది. అలాగే పరివర్తనాశక్తి కూడా ఇంత వేగంగా ఉండాలి. ఇది మంచిది, ఇది మంచిది కాదు అని తెలుసుకున్నారు, మంచిది కాదు అన్నదానికి బిందువు పెట్టాలి మరియు మంచిది అనేదానిని ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. ఇప్పుడు బిందువు యొక్క గొప్పతనాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురండి. మూడు బిందువులు గురించి తెలుసు కదా! ఎలా అయితే వైజ్ఞానికులు అన్ని విషయాలలో తీవ్రవేగంతో ఉన్నారు మరియు పరివర్తనాశక్తిని కూడా కార్యంలో ఉపయోగిస్తున్నారో అదేవిధంగా శాంతిశక్తి కలిగిన మీరు అన్ని విషయాలలో ఇప్పుడు లక్ష్యం పెట్టుకోండి - ఇప్పుడు జ్ఞానస్వరూపంతో పాటు శక్తిస్వరూపంగా అవ్వండి సెకనులో అవ్వాలి. చేస్తున్నాము, అయిపోతుంది ....చేస్తాము.... అని కాదు. ఇలా అవుతారా లేక కష్టమా? ఎందుకంటే అంతిమ సమయంలో సెకను యొక్క పరీక్ష ఉంటుంది కానీ నిమిషం యొక్కపరీక్ష కాదు. సెకను యొక్క అభ్యాసం చాలా సమయం నుండి ఉన్నప్పుడే అంతిమ సమయంలో సెకనులో పాస్ విత్ ఆనర్ అవుతారు కదా! ఈశ్వరీయ విద్యార్థులు, పరమాత్మ

Created by Universal Document Converter

చదువు చదువు కుంటున్నారు అంటే పాస్‌విత్ ఆనర్ అవ్వాలి కదా! పాస్ మార్కులు తీసుకోవటం కూడా కాదు, పాస్‌విత్‌ఆనర్ అవ్వాలి. ఏమి లక్ష్యం పెట్టుకున్నారు? ఎవరైతే పాస్‌విత్‌ఆనర్‌గా అవుతాము అనే లక్ష్యం పెట్టుకున్నారో వారు చేతులెత్తండి! పాస్ విత్ ఆనర్ అవ్వాలి, ఆనర్ అనే మాట అండర్‌లైన్ చేసుకోవాలి. మంచిది, ఇప్పుడేమి చేయాలి? నిమిషం యొక్క విషయం సాధారణమే కానీ ఇప్పుడు సెకను యొక్క పని చేయాలి.

పంజాబ్ వారు చెప్పండి, ఇప్పుడు సెకను యొక్క పని. దీనిలో ఎవరు మొదటినెంబర్ అవుతారు? పంజాబ్. పెద్దవిషయమా అంటున్నారు. ఎంతో నిశ్చయంతో చెప్తున్నారు, చాలా మంచిగా చెప్తున్నారు, ఇది విని బాప్‌దాదా చాలా సంతోషిస్తున్నారు, బాప్‌దాదా తోడు ఉండగా పెద్ద విషయమేమిటి అంటున్నారు. తోడు అయితే సర్వశక్తివంతుడు ఉన్నారు, కానీ ఇప్పుడు ఏమి చేయాలి? తీవ్రం అవ్వవలసి ఉంది. సేవ అయితే చేస్తున్నారు, సేవ చేయకుండా ఇంకేమి చేస్తారు? ఖాళీగా కూర్చుంటారా? సేవ అనేది బ్రాహ్మణాత్మల ధర్మం మరియు కర్మ. కానీ ఇప్పుడు సేవతో పాటూ సమర్థ స్వరూపులు అవ్వండి. సేవ అంటే చాలా ఉత్సాహ ఉల్లాసాలు కనబరుస్తున్నారు దానికి బాప్‌దాదా సంతోషిస్తున్నారు మరియు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. కానీ సేవా కిరీటం ఎలా అయితే లభించిందో కిరీట ధారులుగా ఉన్నారు చూడండి ఎంత మంచిగా అనిపిస్తుందో! ఇప్పుడు స్మృతి స్వరూపులుగా అయ్యే కిరీటాన్ని ధరించి చూపించండి. యువకుల గ్రూప్ కదా! మరి అయితే ఏమి అద్భుతం చేస్తారు? సేవలో కూడా మొదటి నెంబర్ మరియు సమర్థ స్వరూపంలో కూడా మొదటి నెంబర్. బాబా సందేశం ఇవ్వటం కూడా బ్రాహ్మణ జీవితం యొక్క ధర్మం మరియు కర్మ కానీ ఇప్పుడు బాప్‌దాదా సైగ చేస్తున్నారు - పరివర్తనా యంత్రాన్ని వేగం చేయండి. లేకపోతే పాస్ విత్ ఆనర్ అవ్వటం కష్టమైపోతుంది. 7. చాలా కాలం యొక్క అభ్యాసం కావాలి. ఆలోచించారు మరియు చేశారు. కేవలం ఆలోచనాస్వరూపులుగా అవ్వకండి, సమర్థ స్మృతి ద్వారా స్మృతి స్వరూపులు అవ్వండి. వ్యర్థాన్ని తీవ్ర వేగంతో సమాప్తి చేయండి. వ్యర్థ సంకల్పం, వ్యర్థ మాట, వ్యర్థ కర్మ, వ్యర్థ సమయం మరియు సంబంధ సంపర్కాలలో కూడా వ్యర్థ విధి, రీతి అన్నింటినీ సమాప్తి చేయండి. ఎప్పుడైతే బ్రాహ్మణాత్మలు తీవ్రవేగంతో స్వయంలో వ్యర్థాన్ని సమాప్తి చేస్తారో అప్పుడే ఆత్మల యొక్క ఆశీర్వాదాలు మరియు స్వయం యొక్క పుణ్య ఖాతా తీవ్రగతిలో జమ అవుతుంది.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - బాప్‌దాదా మూడు ఖాతాలను పరిశీలిస్తున్నారు. 1. పురుషార్థం యొక్క వేగం యొక్క ఖాతా 2. ఆశీర్వాదాల ఖాతా 3. పుణ్య ఖాతా. ఎక్కువ మంది యొక్క ఖాతా ఇప్పుడు తక్కువగా ఉంది. అందువలన బాప్‌దాదా ఈరోజు ఒక స్లోగన్ స్మృతి ఇప్పిస్తున్నారు - ఇప్పుడు తీవ్రంగా అవ్వండి, తీవ్ర పురుషార్థిగా అవ్వండి. తీవ్ర వేగంతో సమాప్తి చేసుకునే వారిగా అవ్వండి. తీవ్ర వేగంతో మనస్సు ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేసేవారిగా అవ్వండి. బాప్‌దాదా ఒక విషయంలో పిల్లలందరి పట్ల సంతోషంగా ఉన్నారు. ఏ విషయం గురించి? ప్రేమ అయితే అందరికీ బాబాపై ప్రాణపదంగా ఉంది. దానికి శుభాకాంక్షలు. కానీ ఏమి చేయాలో చెప్పనా? ఈ సీజన్ సమాప్తి వరకు, ఇప్పుడు ఇంకా సమయం ఉంది కనుక ఈ సీజన్ చివరికి తీవ్రవేగం యొక్క ఏదొక అద్భుతం చేసి చూపించండి. ఇష్టమేనా? సరేనా? లక్ష్యం మరియు లక్షణాలు రెండింటినీ స్మృతిలో ఉంచుకుంటాం అనేవారు చేతులెత్తండి.

Created by Universal Document Converter

డబల్ విదేశీయులు, టీచర్స్, యువకులు, మొదటి వరుసలోని వారు అందరూ పెట్టుకుంటారా, మంచిది. ముందుగానే పదమా, పదమా, పద శుభాకాంక్షలు మంచిది.

ఇప్పుడిప్పుడే అభ్యాసం చేయండి - ఒక్క సెకనులో నిర్వికల్పంగా, నిర్వర్థ సంకల్పంగా ఏకాగ్రంగా, ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే ఒకే సంకల్పంలో ఏకాగ్రమై కూర్చోగలరా! ఒకే సంకల్పం యొక్క ఏకాగ్రత శక్తి యొక్క అనుభవంలో కూర్చోండి. ఒక్క సెకనులో స్థితులైపోవాలి, సమయం పట్టకూడదు.

సదా స్మృతి స్వరూపులకి, సమర్థ స్వరూపులకి, అనుభవీ స్వరూప శ్రేష్ఠ పిల్లలకు, సదా శుభ ఆలోచనను వెనువెంటనే కర్మలోకి తీసుకువస్తే ఎలా అయితే గొప్పతనమో అలాగే వెనువెంటనే పరివర్తన అయిపోవటం కూడా గొప్పతనం. ఆవిధంగా వెనువెంటనే పరివర్తన చేసే విశ్వ పరివర్తక పిల్లలకు, సదా పరమాత్మ పాలన, ప్రేమ, చదువు మరియు శ్రీమతాన్ని ప్రతీ కర్మలోకి తీసుకువచ్చే మహావీర్ పిల్లలకు, సదా ధైర్యం, ఏకాగ్రత, ఏకత ద్వారా నెంబర్‌వన్ తీవ్ర పురుషార్థం చేసే పిల్లలకు బాప్‌దాదా యొక్క హృదయ పూర్వక ప్రియస్మృతులు, మనస్సు యొక్క ఆశీర్వాదాలు మరియు నమస్తే.

ప్రశ్నలు

1. అనుభవం ఎంత గొప్ప శక్తి?
2. ఇతరులకు అనుభవం ఎవరు చేయించగలరు?
3. యోగశక్తికి పరిశీలన ఏమిటి?
4. నాలుగు సబ్జక్టులలో అనుభవీ అయిన వారి గుర్తు ఏమిటి?
5. పాత స్వభావ సంస్కారాలను సమాప్తి చేసుకోవాలనుకున్నా కానీ ఎందుకు చేసుకోలేకపోతున్నారు?
6. సెకనులో పరివర్తన అవ్వటం అంటే ఏమిటి?
7. పుణ్యఖాతా తీవ్ర వేగంగా ఎప్పుడు జమ అవుతుంది?

## నూతన సంవత్సరం యొక్క నవీనత - ధృడత మరియు పరివర్తనా శక్తి ద్వారా కారణం లేదా సమస్య అనే మాటకు వీడ్కోలు ఇచ్చి నివారణ లేదా సమాధాన స్వరూపంగా అవ్వండి ...... 31-12-2006

ఈరోజు నవయుగ రచయిత బాప్‌దాదా నలువైపుల ఉన్న తన పిల్లలకి నవ సంవత్సరం మరియు నవ యుగం యొక్క శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారు. నలువైపుల ఉన్న పిల్లలందరు కూడా శుభాకాంక్షలు ఇచ్చేటందుకు చేరుకున్నారు. కేవలం నూతన సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇచ్చేటందుకే వచ్చారా లేక నవయుగం యొక్క శుభాకాంక్షలను కూడా ఇచ్చేటందుకు వచ్చారా? నూతన సంవత్సరం గురించి సంతోషంగా ఉంటారు. సంతోషాన్ని పంచుతారు. మరి బ్రాహ్మణాత్మలైన మీకు నవయుగం కూడా అంతగా జ్ఞాపకం ఉందా? నవయుగం కళ్ళ ఎదురుగా

Created by Universal Document Converter

డబల్ విదేశీయులు, టీచర్స్, యువకులు, మొదటి వరుసలోని వారు అందరూ పెట్టుకుంటారా, మంచిది. ముందుగానే పదమా, పదమా, పద శుభాకాంక్షలు మంచిది.

ఇప్పుడిప్పుడే అభ్యాసం చేయండి - ఒక్క సెకనులో నిర్వికల్పంగా, నిర్వర్థ సంకల్పంగా ఏకాగ్రంగా, ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు అనే ఒకే సంకల్పంలో ఏకాగ్రమై కూర్చోగలరా! ఒకే సంకల్పం యొక్క ఏకాగ్రత శక్తి యొక్క అనుభవంలో కూర్చోండి. ఒక్క సెకనులో స్థితులైపోవాలి, సమయం పట్టకూడదు.

సదా స్మృతి స్వరూపులకి, సమర్థ స్వరూపులకి, అనుభవీ స్వరూప శ్రేష్ఠ పిల్లలకు, సదా శుభ ఆలోచనను వెనువెంటనే కర్మలోకి తీసుకువస్తే ఎలా అయితే గొప్పతనమో అలాగే వెనువెంటనే పరివర్తన అయిపోవటం కూడా గొప్పతనం. అవిధంగా వెనువెంటనే పరివర్తన చేసే విశ్వ పరివర్తక పిల్లలకు, సదా పరమాత్మ పాలన, ప్రేమ, చదువు మరియు శ్రీమతాన్ని ప్రతీ కర్మలోకి తీసుకువచ్చే మహావీర్ పిల్లలకు, సదా ధైర్యం, ఏకాగ్రత, ఏకత ద్వారా నెంబర్‌వన్ తీవ్ర పురుషార్థం చేసే పిల్లలకు బాప్‌దాదా యొక్క హృదయ పూర్వక ప్రియస్మృతులు, మనస్సు యొక్క ఆశీర్వాదాలు మరియు నమస్తే.

## ప్రశ్నలు

1. అనుభవం ఎంత గొప్ప శక్తి?
2. ఇతరులకు అనుభవం ఎవరు చేయించగలరు?
3. యోగశక్తికి పరిశీలన ఏమిటి?
4. నాలుగు సబ్జక్టులలో అనుభవీ అయిన వారి గుర్తు ఏమిటి?
5. పాత స్వభావ సంస్కారాలను సమాప్తి చేసుకోవాలనుకున్నా కానీ ఎందుకు చేసుకోలేకపోతున్నారు?
6. సెకనులో పరివర్తన అవ్వటం అంటే ఏమిటి?
7. పుణ్యఖాతా తీవ్ర వేగంగా ఎప్పుడు జమ అవుతుంది?

## నూతన సంవత్సరం యొక్క నవీనత - దృఢత మరియు పరివర్తనా శక్తి ద్వారా కారణం లేదా సమస్య అనే మాటకు వీడ్కోలు ఇచ్చి నివారణ లేదా సమాధాన స్వరూపంగా అవ్వండి ...... 31-12-2006

ఈరోజు నవయుగ రచయిత బాప్‌దాదా నలువైపుల ఉన్న తన పిల్లలకి నవ సంవత్సరం మరియు నవ యుగం యొక్క శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారు. నలువైపుల ఉన్న పిల్లలందరు కూడా శుభాకాంక్షలు ఇచ్చేటందుకు చేరుకున్నారు. కేవలం నూతన సంవత్సరం యొక్క శుభాకాంక్షలు ఇచ్చేటందుకే వచ్చారా లేక నవయుగం యొక్క శుభాకాంక్షలను కూడా ఇచ్చేటందుకు వచ్చారా? నూతన సంవత్సరం గురించి సంతోషంగా ఉంటారు. సంతోషాన్ని పంచుతారు. మరి బ్రాహ్మణాత్మలైన మీకు నవయుగం కూడా అంతగా జ్ఞాపకం ఉందా? నవయుగం కళ్ళ ఎదురుగా

Created by Universal Document Converter

వచ్చిందా? నూతన సంవత్సరం రానే వచ్చింది అని మనస్సులోకి వస్తుంది కదా అదేవిధంగా నవయుగం కూడా రానేవచ్చింది అని అనుభవం చేసుకుంటున్నారా? నవయుగం నవయుగం యొక్క స్మృతి అంత సమీపంగా వచ్చిందా? అక్కడ మీ శరీర రూపి మెరిసే వస్త్రం ఎదురుగా కనిపిస్తుందా? బాప్‌దాదా డబల్ శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లల మనస్సులో, నయనాలలో నవయుగం యొక్క దృశ్యాలు ప్రత్యక్షంగా ఉన్నాయి. మీ నవయుగంలో తనువు - మనస్సు - ధనం - జనం ఎంత శ్రేష్టంగా ఉంటాయి? సర్వ ప్రాప్తుల భండారా నిండుగా ఉంటుంది. ఈరోజు పాత ప్రపంచంలో ఉన్నాము మరలా ఇప్పుడిప్పుడే మీ రాజ్యంలో ఉంటారు. ఈరోజు పాత సంవత్సరానికి వీడ్కోలు, క్రొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పే రెండు కార్యాల గురించి వచ్చారు. కేవలం పాత సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వడానికే వచ్చారా లేక పాత ప్రపంచం యొక్క పాత సంస్కార స్వభావాలు, పాత నడవడికకు కూడా వీడ్కోలు ఇచ్చేటందుకు వచ్చారా? పాత సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటం సహజం. అదేవిధంగా పాత సంస్కారాలకి వీడ్కోలు ఇవ్వటం కూడా అంత సహజంగానే అనిపిస్తుందా? ఏమని భావిస్తున్నారు? మాయకి కూడా వీడ్కోలు ఇచ్చేటందుకు వచ్చారా లేక సంవత్సరానికే ఇచ్చేటందుకే వచ్చారా? వీడ్కోలు ఇవ్వాలి కదా! లేక మాయ అంటే కొంచెం ప్రేమ ఉందా? కొంచెం కొంచెం ప్రేమ ఉంచు కోవాలని భావిస్తున్నారా?

బాప్‌దాదా ఈరోజు నలువైపుల ఉన్న పిల్లలందరి నుండి పాత స్వభావ సంస్కారాలకు వీడ్కోలు ఇప్పించాలని అనుకుంటున్నారు. ఇవ్వగలరా? ధైర్యం ఉందా లేక వీడ్కోలు ఇవ్వాలనుకుంటున్నాము కానీ మరలా మాయ వచ్చేస్తుంది అంటారా? ఈరోజు ధృఢ సంకల్ప శక్తితో పాత సంస్కారాలకి వీడ్కోలు ఇచ్చి నవయుగం యొక్క సంస్కారాలకి, జీవితానికి స్వాగతం చెప్పే ధైర్యం ఉందా? ఉందా ధైర్యం? ఇవ్వగలరా లేక ఇవ్వాల్సిందేనా? ధైర్యవంతులేనా? ధైర్యం ఉన్న వారు చేతులెత్తండి. ధైర్యం ఉందా? చేతులు ఎత్తని వారు ఆలోచిస్తున్నారా? డబల్ విదేశీయులు చేతులెత్తారు. ఎవరిలో ధైర్యం ఉందో వారు చేతులెత్తండి, అందరూ కాదు. మంచిది. డబల్ విదేశీయులు తెలివైనవారు. డబల్ నషా అందువలన. బాప్‌దాదా ప్రతీ నెల ఫలితం చూస్తారు. పిల్లలు ధైర్యవంతులు అని బాప్‌దాదాకి సంతోషంగా ఉంది. చతురతతో జవాబు ఇచ్చే పిల్లలు. ఎందువలన? ఎందుకంటే వారికి తెలుసు - ఒక అడుగు మనం ధైర్యంతో వేస్తే వేల అడుగులు బాబా యొక్క సహాయం లభించవలసిందే అని. అధికారులు. వేల అడుగుల సహాయానికి అధికారులు. కానీ మాయ ధైర్యాన్ని తక్కువ చేయడానికి ప్రయత్నిస్తుంది. బాప్‌దాదా చూస్తున్నారు - ధైర్యం బాగా పెట్టుకుంటున్నారు, దానికి మనస్సుతో శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు కానీ ధైర్యం పెట్టుకుంటూ మరలా స్వయంలో లోలోపల వ్యర్థ సంకల్పాలు ఉత్పన్నం చేస్తున్నారు. చేస్తూ ఉన్నాము... అవ్వాలి కానీ .... తప్పక చేస్తాం .... కానీ ఎందుకో తెలియదు... ఇలా సంకల్పాలతో ధైర్యాన్ని తక్కువ చేసేసుకుంటున్నారు. చేస్తున్నాము, చేయాలి, ఎగరాలి .... ఇలాంటి సంకల్పాలు ధైర్యాన్ని కదుపుతున్నాయి. చేయాలి కానీ అని అనకండి, చేయాల్సిందే అనుకోండి. బాబా తోడుగా ఉండగా ఎందుకు అవ్వలేరు? బాబా తోడుగా ఉంటే కానీ లేదా అయితే అనే మాటలు రావు.

ఈ నూతన సంవత్సరంలో ఏమి నవీనత చేస్తారు? ధైర్యం అనే పాదాన్ని గట్టిగా చేసుకోండి. మాయ కదిలిపోవాలి కానీ మీ పాదం కదలకూడదు అంత గట్టిగా చేసుకోవాలి. అయితే నూతన

Created by Universal Document Converter

సంవత్సరంలో నవీనత చేస్తారా? లేక ఒకసారి కదులుతూ, ఒకసారి గట్టిగా అలా ఉంటారా? మీ అందరి కర్తవ్యం ఏమిటి? మిమ్మల్ని మీరు ఏమని పిలిపించుకుంటున్నారు? జ్ఞాపకం చేస్కోండి. విశ్వకళ్యాణి, విశ్వ పరివర్తకులు, ఇదే మీ పని కదా! బాప్‌దాదాకి అప్పుడప్పుడు మధురాతి మధుర దరహాసం వస్తుంది. మీ బిరుదు విశ్వపరివ్తకులు. విశ్వపరివర్తకులేనా? లేక లండన్, ఇండియా పరివర్తకులా? అందరూ విశ్వపరివర్తకులే కదా! ఏదో గ్రామంలో లేదా లండన్‌లో, అమెరికాలో ఉంటున్నా కానీ విశ్వ కళ్యాణకారులే కదా! అవును అంటే చేతులూపండి. పక్కా కదా! లేక 75% విశ్వకళ్యాణకారులు మిగిలిన 25% పర్వాలేదా? మీ ప్రతిజ్ఞ ఏమిటి? ప్రకృతిని కూడా పరివర్తన చేస్తాం అని ప్రతిజ్ఞ చేసారు కదా! మరి మీ కర్తవ్యాన్ని గుర్తు పెట్టుకోండి. అప్పుడప్పుడు స్వయం గురించి అంటున్నారు – ఇలా చేయకూడదు కానీ అయిపోతుంది. విశ్వ పరివర్తకులు, ప్రకృతి పరివర్తకులు అయిన మీరు స్వ పరివర్తకులుగా కాలేరా? శక్తిసేన ఏమి ఆలోచిస్తున్నారు? ఈ సంవత్సరం మీ కర్తవ్యం విశ్వ పరివర్తన, స్వ మరియు బ్రాహ్మణ పరివారం పట్ల కూడా ఎందుకంటే మొదటి ఇంటి నుండే ఉద్దరణ ప్రారంభించాలి కదా! మీ కర్తవ్యం యొక్క ప్రత్యక్ష స్వరూపాన్ని ప్రత్యక్షం చేస్తారు కదా! స్వ పరివర్తన స్వయం కూడా కోరుకుంటున్నారు మరియు బాప్‌దాదా కూడా కోరుకుంటున్నారు. తెలుసు కదా! పిల్లలైన మీ అందరి లక్ష్యం ఏమిటి అని బాప్‌దాదా అడుగుతున్నారు. మెజారిటి అందరూ ఒకే సమాధానం చెప్తారు – బాబా సమానంగా అవ్వాలని. బాబా సమానంగా అవ్వవలసిందే కదా! లేక చూస్తాం ... ఆలోచిస్తాం .... అంటారా? ఈ సంవత్సరంతో 70 సం॥లు పూర్తయి 71వ సం॥రం వస్తుంది కనుక అద్భుతం చేసి చూపించాలి అని బాప్‌దాదా కోరుకుంటున్నారు. సేవా ఉల్లాసంలో భిన్న – భిన్న కార్యక్రమాలు తయారు చేస్తూ ఉన్నారు. సఫలులు కూడా అవుతూ ఉన్నారు. చేసే శ్రమకి సఫలత లభిస్తుంది అని బాప్‌దాదా సంతోషిస్తున్నారు. వ్యర్థం అవ్వటం లేదు కానీ సేవ ఎందుకు చేస్తున్నారు అంటే ఏమి జవాబు ఇస్తారు? బాబాని ప్రత్యక్షం చేసేటందుకు. అయితే బాబా ఈరోజు పిల్లలని ప్రశ్నిస్తున్నారు – బాబాని ప్రత్యక్షం చేయవలసిందే, చేస్తారు కూడా కానీ బాబాని ప్రత్యక్షం చేసే ముందు స్వయాన్ని ప్రత్యక్షం చేస్కోండి. ఈ సంవత్సరం స్వయాన్ని శివశక్తి రూపంగా ప్రత్యక్షం చేసుకుంటారా? చెప్పండి శివశక్తులూ! చేస్తారా? జానకీ (దాదీ) చెప్పండి. చేస్తారా? (చేయాల్సిందే) రెండవ వరుసలో టీచర్స్ ఉన్నారు. ఈ సంవత్సరంలో చేసి చూపిస్తాం అనే టీచర్స్ చేతులెత్తండి. టీచర్స్ అందరూ చేతులెత్తారా లేక ఎవరైనా ఎత్తలేదా? మంచిది. మరి మధువనం వారు? మధువనం వారు చేయాల్సిందే మరియు చేయవలసి ఉంది. ఎందుకంటే మధువనం వారు సమీపంగా ఉంటారు కదా! ఈరోజు తారీఖు వ్రాసుకోండి. 31 వ తారీఖు, సమయం కూడా వ్రాస్కోండి (9 గంటల 20 నిమిషాలు). పాండవసేన, పాండవులని ఏవిధంగా చూపించారు? విజయీ పాండవులుగా చూపించారు. అప్పుడప్పుడు విజయం పొందువారు కాదు, పేరే విజయీ పాండవులు. ఈ సంవత్సరంలో ఏమి చేసి చూపించాలో చెప్పమంటారా? మాయ వచ్చేసింది అంటారా, కావాలనుకోవటం లేదు కానీ వచ్చేసింది. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు – అంతిమ సమయం వరకు మాయ రాకుండా ఉండదు. మాయ పని రావటం, మరి మీ పని ఏమిటి? విజయీ అవ్వటం. కనుక కావాలనుకోవటం లేదు కానీ మాయ వచ్చేస్తుంది, అలా అయిపోతుంది అని అనుకోకండి. ఈరోజు పాత సంవత్సరంతో పాటూ ఈ మాటలకు కూడా వీడ్కోలు

Created by Universal Document Converter

ఇప్పించాలనుకుంటున్నారు. 12 గంటలకి ఈ సంవత్సరానికి వీడ్కోలు ఇచ్చేస్తారు కదా! గంటలు మ్రోగిస్తారు కదా! మీరు వేటికి గంటలు మ్రోగిస్తారు? రోజుకా, సంవత్సరానికా లేక మాయకి వీడ్కోలు ఇచ్చేటందుకా? 1. రెండు విషయాలు లోపంగా ఉన్నాయి. ఒకటి - పరివర్తనా శక్తి లోపంగా ఉంది. ఇలా చేస్తాం, అలా చేస్తాం అని ప్లాన్స్ చాలా బాగా తయారుచేస్తున్నారు. చాలా మంచి ప్లాన్ తయారు చేశారు అని బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు కానీ పరివర్తనా శక్తి లోపంగా ఉన్న కారణంగా కొంచెం పరివర్తన అవుతున్నారు, కొంచెం ఆగిపోతున్నారు. రెండవ లోపం - ధృడత. మంచి మంచి సంకల్పాలు చేస్తున్నారు, ఈరోజు కూడా చూడండి - ఎన్ని గ్రీటింగ్ కార్డులో, ఎన్ని ప్రతిజ్ఞలో! చాలా మంచి మంచి ఉత్తరాలు వచ్చాయి. (కార్డులు, ఉత్తరాలు అన్నీ స్టేజ్‌పై అలంకరించారు). చేస్తాం, చేసి చూపిస్తాం, తయారవ్వలసిందే, పదమా పద ప్రియస్మృతులు అన్నీ బాప్‌దాదా దగ్గరకి చేరుకున్నాయి. మీరు ఎదురుగా కూర్చున్నారు, వారి మనస్సు యొక్క ధ్వని కూడా బాబా దగ్గరకి చేరుకుంది. కానీ ఈరోజు బాప్‌దాదా ఈ రెండు శక్తులపై ధ్యాస ఇప్పిస్తున్నారు. 1.ధృడత లోపంగా ఉంది, లోపానికి కారణం - సోమరితనం. ఇతరులను చూసే బలహీనత. అయిపోతుందిలే, చేయటం అయితే చేస్తున్నాం కదా, చేస్తాం, తప్పక చేస్తాం అంటారు. 2. ఈ సంవత్సరం ఒక మాటకి సదాకాలికంగా వీడ్కోలు ఇవ్వాలి అని బాప్‌దాదా కోరుకుంటున్నారు. ఆ మాట ఏమిటో చెప్పమంటారా? వీడ్కోలు ఇచ్చేయవలసి ఉంటుంది. ఈ సంవత్సరం బాప్‌దాదా కారణం అనే మాటకి వీడ్కోలు ఇప్పించాలని అనుకుంటున్నారు. కారణం సమాప్తి అయిపోయి నివారణ అయిపోవాలి. సమస్య సమాప్తి అయిపోయి సమాధాన స్వరూపంగా అవ్వాలి. స్వయం యొక్క కారణం అయినా లేక సహయోగుల కారణం లేదా సంఘటనలో కారణం, ఏ పరిస్థితి యొక్క కారణం అయినా కానీ బ్రాహ్మణుల నిఘంటువులో కారణం, సమస్య అనే మాట పరివర్తన అయిపోవాలి. నివారణ మరియు సమాధానంలోకి మారిపోవాలి. ఎందుకంటే ఈరోజు అమృతవేళ కూడా చాలా మంది పిల్లలు క్రొత్త సంవత్సరంలో ఏదొక నవీనత చేసి చూపిస్తాం అని ఆత్మిక సంభాషణ చేశారు. కనుక బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు అంటే - ఈ నూతన సంవత్సరాన్ని ఎలా జరుపుకుంటారంటే ఈ రెండు మాటలు పూర్తిగా సమాప్తి అయిపోవాలి. పరోపకారి అవ్వాలి. స్వయం యొక్క కారణం అయినా లేక ఇతరులు ఎవరైనా కారణం అయినా కానీ పరోపకారి ఆత్మగా అయ్యి, శుభ భావన, శుభ కామన గల హృదయులై సహయోగం ఇవ్వండి మరియు స్నేహం తీస్కోండి.

అయితే, ఈ నూతన సంవత్సరానికి ఏ పేరు పెడ్తారు? మొదట్లో ప్రతి సంవత్సరానికి పేరు పెట్టేవారు కదా, గుర్తుంది కదా? 3. బాప్‌దాదా ఈ సంవత్సరం శ్రేష్ఠ, శుభ సంకల్ప, ధృడ సంకల్ప, స్నేహ సహయోగ సంకల్ప సంవత్సరం అని అంటున్నారు, ఇదిపేరు కాదు, ఆవిధంగా చూడాలను కుంటున్నారు అని అర్థం. ధృడతా శక్తిని, పరివర్తనా శక్తిని సదా వెంట ఉంచుకోండి. నెగిటివ్‌ని పాజిటివ్‌లోకి మార్చుకోండి అని మీరు ఇతరులకు కోర్స్ చెప్తారు అదేవిధంగా ఎవరు మీకు నెగిటివ్ (అశుభం) ఇచ్చినా కానీ మీరు అశుభాన్ని శుభంలోకి (పాజిటివ్) మార్చుకోలేరా? ఇతరులు పరవశం అవుతారు, అలా పరవశం అయిన వారిపై దయ చూపించాలి కదా! జడచిత్రాలు మీవే కదా! భారతదేశంలో డబల్ విదేశీయుల చిత్రాలు కూడా ఉన్నాయి కదా! దిల్‌వాడా మందిరంలో మీ చిత్రాన్ని చూసుకున్నారు కదా! చాలా మంచిది. మీ జడచిత్రాలే దయా హృదయులతో

Created by Universal Document Converter

ఉంటాయి. ఏ చిత్రం దగ్గరకి వెళ్ళినా ఏమి కోరకుంటారు? దయ చూపించండి, కృప చూపండి ....ఇలా దయనే కోరుకుంటారు. కనుక 4. సదా స్వయంపై దయ చూపండి, తర్వాత బ్రాహ్మణ పరివారంపై దయ చూపండి. అంటే ఒకవేళ ఎవరైనా పరవశం అయినా, సంస్కారానికి వశమైనా, బలహీనులు అయినా ఆ సమయంలో వారు తెలివి లేకుండా ఉంటారు. కనుక క్రోధం చూపకండి. క్రోధం యొక్క రిపోర్ట్ ఎక్కువగా వస్తుంది. ఒకవేళ క్రోధం లేకపోతే దాని పిల్లలతో చాలా ప్రేమ ఉంటుంది. క్రోధం యొక్క సంతానం – అహంకారం. కుటుంబంలో కూడా పిల్లల కంటే మనవలతో ఎక్కువ ప్రేమ ఉంటుంది కదా! అదేవిధంగా క్రోధం తండ్రి వంటిది, అహంకారం, వ్యతిరేక నషా (గర్వం) ఇవి పిల్లలు. గర్వంలో కూడా రకరకాలు. బుద్ధి యొక్క గర్వం, కర్తవ్యం యొక్క గర్వం, సేవలో ఏదొక విశేష కర్తవ్యం యొక్క గర్వం ఇలా రకరకాలుగా ఉంటుంది. దయాళువు, కృపాళువుగా అవ్వండి. క్రొత్త సంవత్సరంలో ఒకరికొకరు మిఠాయి పంచుకుంటూ నోటిని మధురం చేస్తారు. శుభాకాంక్షలు చెప్తారు మరియు నోటిని మధురం కూడా చేస్తారు కదా! అంటే సంవత్సరమంతా కఠినత్వం ఉండకూడదు. వారు కేవలం నోటిని మధురం చేస్తారు, కానీ మీరు కేవలం నోటిని మధురం చేయటమే కాదు మీ ముఖం కూడా మధురంగా ఉండాలి. సదా మీ ముఖం ఆత్మీయతతో, స్నేహ పూర్వకంగా మరియు నవ్వుతూ ఉండాలి. కఠినత్వం ఉండకూడదు. మెజారిటీ పిల్లలు బాబాతో ఆత్మిక సంభాషణలో తమ గురించి సత్యంగా చెప్తూ ఉంటారు. ఎక్కువ మంది విషయంలో ఇతర వికారాల కంటే ఎక్కువగా క్రోధం మరియు దాని సంతానం యొక్క రిపోర్ట్ ఎక్కువగా ఉంది.

కనుక బాప్‌దాదా ఈ నూతన సంవత్సరంలో ఈ కఠినత్వం తొలగిపోవాలి అని అనుకుంటున్నారు. కొందరు తమ ప్రతిజ్ఞను కూడా వ్రాశారు మరియు కావాలనుకోవటం లేదు కానీ వచ్చేస్తుంది అంటున్నారు. బాప్‌దాదా కారణం చెప్పారు కదా – ధృడత లోపంగా ఉంది. బాబా ఎదురుగా సంకల్పం ద్వారా ప్రతిజ్ఞ చేస్తున్నారు. కానీ 5. ధృడత ఎంత గొప్ప శక్తి అంటే ప్రపంచం వారు కూడా అంటారు ప్రాణం పోయినా కానీ మాటను నిలుపుకోవాలి అని. చనిపోవలసి వచ్చినా, వంగవలసి వచ్చినా, మారవలసి వచ్చినా, సహించవలసి వచ్చినా ప్రతిజ్ఞపై ధృడంగా ఉండేవారు ప్రతి అడుగులో సఫలతామూర్తులు. ఎందుకంటే ధృడత, సఫలతకి తాళంచెవి. తాళంచెవి అందరి దగ్గర ఉంది కానీ సమయానికి మాయం అయిపోతుంది. మీ ఆలోచన ఏమిటి?

క్రొత్త సంవత్సరంలో స్వయం యొక్క సహయోగుల యొక్క మరియు విశ్వ పరివర్తన యొక్క క్రొత్తదనం చేయవలసిందే. కనుక ఉన్న వారు వింటున్నారా? చేయాలి కదా! మొదట పెద్దవారు చేయాలి, మేము అయితే చిన్నవాళ్ళం అనుకోకండి. చిన్నవారు దేవునితో సమానం అంటారు కదా! ప్రతి ఒక్క పిల్లవానికి తండ్రిపై అధికారం ఉంటుంది. మొదటి సారిగా వచ్చిన వారు అయినా కానీ “ నా బాబా ” అన్నారు అంటే అధికారులే. శ్రీమతంపై నడవడానికి కూడా అధికారం ఉంది మరియు సర్వ ప్రాప్తులకు కూడా అధికారులు. టీచర్స్ అందరూ కలిసి పరస్పరం కార్యక్రమం తయారు చేసుకోవాలి. విదేశీయులు కూడా తయారు చేసుకోవాలి. భారతవాసీయులు కూడా తయారు చేసుకోవాలి. బాప్‌దాదా బహుమతి ఇస్తారు. విదేశీయులైనా, భారతవాసీయులైన ఎవరైనా కానీ ఏ జోన్ వారు మొదటి నెంబరు పొందుతారో వారికి గోల్డ్‌కప్ ఇస్తారు. కేవలం మిమ్మల్ని మీరు తయారు చేసుకోవటం కాదు, మీ తోటి వారిని కూడా తయారు చేయాలి,

Created by Universal Document Converter

ఎందుకంటే బాప్‌దాదా చూశారు - పిల్లలు పరివర్తన కానందుకే విశ్వ పరివర్తన కూడా ఆలస్యం అవుతుంది. ఆత్మలు క్రొత్త క్రొత్త రకాల దు:ఖాలకు పాత్రులు అవుతున్నారు. దు:ఖం, అశాంతి యొక్క క్రొత్త క్రొత్త కారణాలు తయారవుతూ ఉన్నాయి. కనుక బాబా, పిల్లల యొక్క దు:ఖపూరిత పిలుపు విని పరివర్తనని కోరుకుంటున్నారు. కనుక ఓ మాస్టర్ సుఖదాత పిల్లలూ! దు:ఖీ ఆత్మలపై దయ చూపండి. భక్తులు కూడా భక్తి చేసి చేసి అలసిపోయారు. భక్తులకి కూడా ముక్తి వారసత్వాన్ని ఇవ్వండి. దయ వస్తుందా, లేదా? లేక మీ సేవ లేదా మీ దినచర్యలోనే బిజీగా ఉన్నారా? మీరు నిమిత్తులు. పెద్దవారే నిమిత్తులు అనుకోకండి. నా బాబా అని ఎవరైతే అన్నారో, అంగీకరించారో వారందరూ నిమిత్తులే. క్రొత్త సంవత్సరంలో పరస్పరం బహుమతి కూడా ఇచ్చిపుచ్చుకుంటారు కదా! మీరు భక్తుల యొక్క ఆశను పూర్తి చేయండి, బహుమతి ఇవ్వండి. దు:ఖీలను దు:ఖం నుండి విముక్తులు చేయండి. ముక్తిధామంలో శాంతిని బహుమతిగా ఇవ్వండి. బ్రాహ్మణ పరివారంలో ప్రతీ ఆత్మకి మనస్ఫూర్వక స్నేహం మరియు సహయోగం యొక్క బహుమతి ఇవ్వండి. మీ దగ్గర బహుమతుల స్టాక్ ఉందా? స్నేహం ఉందా? సహయోగం ఉందా? ముక్తినివ్వగల శక్తి ఉందా? ఎవరి దగ్గర స్టాక్ ఎక్కువగా ఉందో వారు చేతులెత్తండి. ఉందా స్టాక్? తక్కువగా ఉందా? మొదటి వరుసలోని వారి దగ్గర స్టాక్ తక్కువగా ఉందా ఏమిటి? బ్రిజ్‌మోహన్ చేయి ఎత్తటం లేదు. స్టాక్ అయితే ఉంది కదా? ఉందా స్టాక్? అందరూ ఎత్తారా? స్టాక్ ఉందా? మరి స్టాక్ ఉంచుకుని ఏం చేస్తున్నారు? జమ చేసుకుని ఉంచారా? టీచర్స్ దగ్గర స్టాక్ ఉంది కదా! మరి అయితే ఇవ్వండి, విశాల హృదయులు అవ్వండి. మధువనం వారు ఏమి చేస్తారు? మధువనంలో స్టాక్ ఉందా? మధువనంలో అయితే నలువైపుల స్టాక్ నిండి ఉంది. కనుక ఇప్పుడు దాతగా అవ్వండి. కేవలం జమ చేసుకుని ఉంచుకోకండి. దాతగా అవ్వండి, ఇస్తూ వెళ్ళండి. సరే.

మంచిది, బాప్‌దాదా చూస్తారు. ప్రతీ వారం, ప్రతీ జోన్ వారు తమ ఫలితాన్ని ఓ.కె. అని లేదా మధ్యలో ఒక లైన్ పెట్టి పంపండి. ఓ.కె. కాకపోతే మరేదీ వ్రాయకండి, ఉత్తరాలు ఎవరూ చదవరు. చాలా పెద్ద ఉత్తరాలు పంపిస్తారు కానీ చదవడానికి ఖాళీ ఉండదు. అందువలన కేవలం ఓ.కె. అని వ్రాసి పంపండి. ఒకవేళ ఓ.కె. కాకపోతే మధ్యలో ఒక గీత పెట్టి పంపండి అంటే దాని ద్వారా చేశారో లేదో తెలిసిపోతుంది. ప్రతీ జోన్ కాదు, ప్రతీ సేవాకేంద్రం వారు వ్రాయాలి. అందరూ సేవలో అనగా భక్తుల యొక్క దు:ఖీల యొక్క పరస్పరం బ్రాహ్మణ ఆత్మల యొక్క ముగ్గురి సేవలో ఓ.కె. అయితే ఓ.కె. అని వ్రాయండి, లేకపోతే లైన్ పెట్టి వదిలేయండి. పరివర్తనా శక్తి మరియు ధృడతా శక్తిని బాగా ఉపయోగించాలి. మంచిది.

**నలువైపుల ఉన్న అతి సర్వ స్నేహి మరియు సర్వ సహయోగి శ్రేష్ట ఆత్మలకు, నలువైపుల ఉన్న విజయీ పిల్లలకు, నలువైపుల ఉన్న పరివర్తనా శక్తి గల పిల్లలకు, నలువైపుల ఉన్న స్వయాన్ని ప్రత్యక్షం చేసుకుని బాబాని ప్రత్యక్షం చేసుకునే పిల్లలకు, సదా సమాధాన స్వరూపులు, విశ్వ పరివర్తకులైన పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు, మనస్ఫూర్వక ఆశీర్వాదాలు స్వీకరించండి. మరియు బాబాకే శిరోకిరీటాలు అయిన పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క నమస్తే.**

Created by Universal Document Converter

## ప్రశ్నలు

1. పిల్లలలో ఏ రెండు విషయాలు లోపంగా ఉన్నాయి? ఆ లోపానికి కారణం ఏమిటి?
2. ఈ సంవత్సరం ఏ మాటికి వీడ్కోలు ఇవ్వాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు?
3. ఈ సంవత్సరానికి పేరు ఏమిటి?
4. క్రోధానికి పిల్లలు ఎవరు?
5. ధృడత ఎంత గొప్ప శక్తి?

Created by Universal Document Converter